ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ శుక్రవారం, 07 జూన్ 2024 సంపుటి: 17 సంచిక: 35 పేజీలు: 12 వెల: రూ.5 RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , వైశాఖ మాసము , సూర్యోదయం : 05:51 AM , సూర్యాస్తమయం : 06:45 PM. దిన ఆనందాది యోగము : ఉత్పాత యోగము , ఫలితము: కష్టములు కలుగును, ధననష్టము కలుగును

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

ఢిల్లీలో తీవ్రమైన నీటి సమస్య

యమునా మిగులు నీటి విడుదల చేయండి

హర్యానా, హిమాచల్ ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ,మే6: దేశ రాజధాని ఢిల్లీని తీవ్రమైన నీటి సంక్షోభం వెంటాడుతోంది. అక్కడి ప్రజలు నీటి చుక్క కోసం ఎన్నో అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ నీటి సంక్షోభాన్ని తీర్చడానికి యమునా మిగులు నీటిని విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం

మిగతా 2లో..

మేడిగడ్డలో కొనసాగుతున్న గ్రౌటింగ్ పనులు

జయశంకర్ భూపాలపల్లి,జూన్6: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ లక్ష్మి బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో 18, 19 పియర్ల వద్ద ఇటీవల చేపట్టిన గ్రౌటింగ్ పనులు కొనసాగుతున్నాయి. గ్రౌటింగ్ యంత్రాల సాయంతో బరాజ్‌లో మొత్తం

మిగతా 2లో..

తెలంగాణపై బిజెపి ప్రత్యేక ఫోకస్

కెసిఆర్ అవినీతి, అక్రమాలపైనా దృష్టి అధికారం లక్ష్యంగా బిజెపి ప్లాన్

బిజెపి తెలంగాణ రాజకీయాలపై గట్టిగానే ఫోకస్ పెట్టనుంది. బిఆర్ఎస్ కనుమరుగు కావడంతో ఆ పాత్రలో పరకాయ ప్రవేశం చేసేందుకు కసర్తుత చేసే అవకాశం ఉంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కొంత బలం చాటిని బిజెపి ఇప్పుడు ఎంపి ఎన్నికలతో మరింత బలోపేతంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఇక్కడ గెలిచిన 8మంది ఎంపిల్లో మరోమారు ఒకరిద్దరికి మంత్రి పదవులు దక్కే ఛాన్స్ ఉంది. కిషన్‌రెడ్డి గత మంత్రివర్గంలో ఉన్నారు. ఇప్పుడు ఆయనకు ఇస్తారా లేక మరెవరికైనా ఇస్తారా అన్నది చూడాలి. మరోవైపు కెసిఆర్ అవినీతిపై చర్యలు తీసుకోవాలన్న పట్టుదల కాంగ్రెస్ , బిజెపి నేతల్లో కనిపిస్తోంది.

హైదరాబాద్,జూన్6: ప్రభుత్వ ఏజెన్సీలు కూడా కేసీఆర్‌పై నిఘా పెట్టాయని బిజెపి పరోక్షంగా హెచ్చరికలు చేస్తోంది. ఎన్నికలకు ముందు కేసీఆర్ చుట్టూ కేంద్ర పెద్దలు ఉచ్చు బిగిస్తున్నట్లు ప్రచారం చేశారు. ఇంతకాలం ఎన్‌ఫోర్స్‌మెంట్

మిగతా 12లో..

రిజర్వేషన్ల రద్దు పేరుతో దుష్ప్రచారం

కాంగ్రెస్ తప్పుడు ప్రచారంతోనే దెబ్బతిన్నాం

తెలంగాణ ప్రజల గండెచప్పుడుగా ఉంటాం

భవిష్యత్‌లో తెలంగాణలో మరింత సత్తాచాటుతాం

ఎపిలో కూటమి గెలుపుతో మంచిరోజులు వచ్చాయి

బిజెపి అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ,జూన్6: భాజపా రిజర్వేషన్లు రద్దు చేస్తుందని.. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో 47 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అత్యధిక ఓట్లు వచ్చాయి. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ పోటీ చేయలేదు.. ఎంఐఎం పోటీ చేసింది. లోపాలు సరిదిద్దుకుని భవిష్యత్తులో రాష్ట్రంలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. 6 నెలల్లోనే కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత మొదలైందన్నారు. భాజపాకు తెలంగాణ ప్రజలు 35 శాతానికిపైగా ఓట్లు వేశారు. మాపై విశ్వాసం ఉంచి.. అధిక స్థానాల్లో గెలిపించారు. అసెంబ్లీ ఎన్నికలతో పోల్చితే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క శాతం ఓటింగ్ మాత్రమే పెరిగింది. తెలంగాణలో చాలా చోట్ల భారాసకు డిపాజిట్లు రాలేదు. రాష్ట్ర ప్రజలు కాషాయ పార్టీకి అండగా నిలబడ్డారు. గతంలో రేవంత్‌రెడ్డి గెలిచిన మల్కాజిగిరిలో కూడా మేం గెలిచాం. కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్, సిద్దిపేట ఉన్న మెదక్‌లో విజయం సాధించాం. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలు ఎలా అమలు చేస్తారో భాజపా ప్రశ్నిస్తుంది. అమిత్‌షాపై తప్పుడు కేసు పెట్టారు. హస్తం పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తాం. ఏపీలో అద్భుతమైన మెజార్టీతో ఎన్డీయే అధికారంలోకి వచ్చింది. అక్కడి ప్రజలకు కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా సమిష్టిగా పనిచేస్తామని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో

మిగతా 2లో..

దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ హడావిడి

ప్రభుత్వ ఏర్పాటులో బిజెపి, ఎన్‌డిఎ కసరత్తు

నేడు ఎన్‌డిఎ, బిజెపి ఎంపిల భేటీలో నేతగా మోడీ ఎంపిక

కీలక మంత్రి పదవులపై దృష్టిపెట్టిన టిడిపి, జెడియూ

న్యూఢిల్లీ,మే6: దేశరాజధాని హస్తినలో రాజకీయ వాతావరణం హడావిడి కనిపిస్తోంది. ఎన్‌డిఎ నేతల రాక, గెలిచిన ఎంపిలంతా ఢిల్లీకి చేరుకుంటున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుకు ముందు శుక్రవారం బిజెపి ఎంపిలతో మోడీ భేటీ కానున్నారు. అలాగే ఎన్‌డిఎ పక్ష ఎంపీలతోనూ వేరుగా భేటీ కానున్నారు. వీరంతా కలిసి మోడీని నేతగా ఎన్నుకున్న తరవాత, ఎన్‌డిఎ నేతలతో కలసి మోడీ రాష్ట్రపతి ద్రౌపది ముర్మను కలుసుకుంటారు. ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతి కోరుతూ లేఖను అందచేస్తారు. ఈ క్రమంలో 8న మోడీ ప్రమాణస్వీకారం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఎన్‌డిఎ కూటమి పార్టీలతో కలసి బిజెపి

మిగతా 2లో..

స్టాక్‌మార్కెట్‌లో భారిస్కామ్

జెపిసితో విచారణ జరిపించాలి

కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ డిమాండ్

న్యూఢిల్లీ,జూన్6: స్కాక్ మార్కెట్ల స్కాంపై జేపీసీతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. జూన్ 3న స్టాక్ మార్కెట్లు స్టాక్ మార్కెట్లు పెరుగుతాయని హోంమంత్రి చెప్పారని..

మిగతా 12లో..

కొనసాగుతున్న పట్టభద్ర ఎమ్మెల్సీ కౌంటంగ్

ఆధిక్యంలో కొనసాగుతున్న తీన్మార్ మల్లన్న

నల్గొండ,మే6: వరంగల్ -ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపు రెండో రౌండ్ పూర్తయింది. మొదటి రౌండ్‌లో 7,670 ఓట్ల ఆధిక్యంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న.. రెండో రౌండ్‌లోనూ లీడ్‌లో కొనసాగారు. రెండు రౌండ్లు పూర్తయ్యే సరికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న 14,672 ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. ఈ రౌండ్‌లో ఆయనకు 34,575 ఓట్లు వచ్చాయి. భారాస అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి 27,573 ఓట్లు , భాజపా అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి 12,841 ఓట్లు వచ్చాయి. స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కు రెండో రౌండ్‌లో

మిగతా 2లో..

లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా రాహుల్ ?

రాహుల్ ఎంపికకే మొగ్గు చూపుతున్న కాంగ్రెస్ ఎంపిలు

న్యూఢిల్లీ,మే6: ఊహించని రీతిలో ప్రతిపక్ష కూటమి పుంజుకోవడం వల్ల దేశ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మొగ్గు పూర్తిగా బీజేపీపై వైపే ఉంటుందని అనుకున్నా ప్రతిపక్షాలూ గట్టిగానే నిలబడ్డాయి. ఇండియా కూటమితో కాంగ్రెస్ అనూహ్యంగా బలపడింది. 99 స్థానాలు సాధించి అతిపెద్ద ప్రతిపక్ష పార్టీగా అవతరించింది. ఈ క్రమంలో లోక్‌సబలో ప్రతిపక్ష నేత ఎవర్ని చర్చ సాగుతోంది. ఈ మేరకు ఇండీ కూటమిలో సంప్రదింపులు, చర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఎవరుంటారన్న చర్చ ఇండీ కూటమిలో మొదలైంది. మొత్తం సేనను ముందుండి నడిపించిన

మిగతా 12లో..

ప్రక్షాళన దిశగా బిజెపి

పార్టీ అధ్యక్షుడు నడ్డాను తప్పించే యత్నం

కొత్త అధ్యక్షుడి రేసులో శివరాజ్‌సింగ్ చౌహాన్?

న్యూఢిల్లీ,మే6: లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి అనుకున్న మేర ఫలితాలు రాకపోవడంతో పార్టీని ప్రక్షాళన చేసే దిశగా ఆలోచన చేస్తోంది. ఇప్పటికే పార్టీ అధ్యక్షుడు నడ్డ పదవీకాలం ముగిసింది. ఎన్నికల ముందు అధ్యక్షుడి పదవీకాలాన్ని పొడిగించారు. ఈ క్రమంలో పార్టీ అధ్యక్షుడి

మిగతా 2లో..

ఇక సింగరేణిని పరుగులు పెట్టిద్దాం

ప్రైవేటుతో పోటీపడేలా చేద్దాం

అధికారులకు సిఎండి బలరామ్ సూచన

హైదరాబాద్,జూన్6: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో ఇకపై సింగరేణిలో పాలన పరుగులు పెట్టాలని సంస్థ సీఎండీ ఎన్ బలరాం సూచించారు. కోడ్ నేపథ్యంలో

మిగతా 12లో..

హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

ప్రధాన రహదారులపై నిలిచిన వాననీరు

పలుచోట్ల ట్రాఫిక్ జామ్‌తో ఇబ్బందులు

చురుకుగా రుతుపవనాల కదలిక

తెలంగాణలో వర్షాలు ప్రారంభం

పలు జిల్లాలకు ఎల్లోఅలర్ట్ జారీ

హైదరాబాద్,జూన్6: గురువారం సాయంత్రి నుంచి హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల ఉరుములు మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం పడుతోంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, మియాపూర్, శేరిలింగంపల్లి, రాయదుర్గం, కుత్బుల్లాపూర్, జీడిమెట్ల, బాలానగర్, సికింద్రాబాద్, హబ్సీగూడ, ఉప్పల్, ఎల్బీనగర్, హయత్‌నగర్‌లో వాన పడింది. దీంతో ప్రధాన రహదారులపై వర్షపు నీరు నిలిచిపోయింది. పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈదురుగాలుల కారణంగా పలుచోట్ల చెట్లు విరిగిపడ్డాయి. తెలంగాణలో నైరుతి రుతుపవనాలు విస్తరించడంతో హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఇవాళ రాత్రి, రేపు కూడా హైదరాబాద్‌లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

మిగతా 2లో..

తెలంగాణ వ్యాప్తంగా బడిబాట ప్రారంభం

హైదరాబాద్,జూన్6: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గురువారం నుంచి బడిబాట ప్రారంభమైంది. జూన్ 19వరకు కొనసాగనున్న బడిబాటలో భాగంగా.. ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే వచ్చే విద్యా, అవకాశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించనున్నారు. బడిబాట ప్రోగ్రాంలో భాగంగా జూన్ 12న సీఎం రేవంత్ రెడ్డి స్కూళ్లను పున:ప్రారంభించనున్నారు. పాఠశాలల రీ ఓపెన్ సందర్భంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించనున్నారు సీఎం, మంత్రులు. రాష్ట్రవ్యాప్తంగా 26వేల ప్రభుత్వ పాఠశాలల్లో దాదాపు 19లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు.

సంపాదకీయం

అవినీతిపరులను బోను ఎక్కించాల్సిందే !

కేంద్రంలో ఎన్‌డిఎ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పడబోతోంది. ఎపిలో కూడా చంద్రబాబు నాయుడు మరోమారు అధికార పగ్గాలు చేపట్టబోతున్నారు. ఈ క్రమంలో ఎన్‌డిఎ ప్రభుత్వం గతం కన్నా మిన్నగా పనితీరు ప్రదర్శించాల్సి ఉంది. ప్రజల సమస్యలపై తక్షణం స్పందించాలి. దేశాభివృద్ధికి రూట్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలి. రాష్ట్రాలను అభివృద్ధి చేసే క్రమంలో పార్టీలకు అతీతంగా నడుచుకోవాలి. అలాగే అధికారం అడ్డం పెట్టుకుని అవినీతి, అక్రమాలకు పాల్పడి, రాష్ట్రాలను దివాళా తీయించిన నిరంకుశ నేతలను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టి చర్యలు తీసుకోవాల్సిందే. ఈ క్రమంలో ఎపిలో జగన్, తెలంగాణలో కెసిఆర్ అవినీతి అక్రమాస్తుల కేసులు మళ్లీ ముందుకు రానున్నాయి. జగన్ ఇప్పటికే బెయిల్‌పై ఉంటూ రాజ్య మేలారు. అలాగే అనేక అవినీతి కేసుల్లో పీకల్లోతు వరకు మునిగారు. వీటిని తవ్వి తీయడానికి అధికారంలోకి వచ్చే తెలుగుదేశం తప్పకుండా ప్రయత్నం చేస్తుంది. ఇక్కడ తెలంగాణలో కూడా కెసిఆర్ ఫోన్‌ట్యాపింగ్ ప్రకంపనలు సృష్టిస్తోంది. మరోవైపు ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు గెలవకపోవడంతో బిఆర్‌ఎస్ ప్రభ పూర్తిగా దెబ్బతిన్నది. దీంతో బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కూడా ఉంటారో..జారుకుంటారో తెలియని పరిస్థితి ఉంది. ఈ క్రమంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఓటమి పాలయిన మాజీ ముఖ్యమంత్రులకు కేసులను ఎదుర్కోక తప్పని పరిస్థితి రాబోతున్నది. మొన్నటి వరకు ఎన్నికల కోడ్ కారణంగా కొంత స్తబ్దత ఏర్పడింది. జగన్ కూడా అధికారంలో ఉండగా విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. చంద్రబాబును, ఆయన అనుచరులను వేటాడి వెంటాడారు. ఇవన్నీ చూస్తూ ఊరుకునే కేసులు కావు. ప్రధానంగా ఇసుక, మట్టి మాఫియాలు దోచుకున్నాయి. అలాగే మద్యపాన నిషేధం చేయకపోగా లోకల్ బ్రాండ్లతో వేలకోట్లు దొచారు. వీటన్నటిపైనా టిడిపి శ్రేణులు గత ఐదేళ్లుగా పోరాడుతున్నారు. అనేక కేసులు ఎదుర్కొన్నారు. ఇలాంటి వాటిని చూస్తూ ఊరుకుంటారనడానికి లేదు. అనేక రంగాల్లో అవతవకలు జరిగాయి. భూ ఆక్రమణలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్నింటికి మించి వివేకానందరెడ్డి మర్డర్ కేసును సిబిఐ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసు సక్రమంగా సాగడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. కేంద్రంలో ఇప్పుడు మోడీ ప్రభుత్వం ఏర్పడ్డా ఎన్‌డిఎ భాగస్వాములకు ప్రాధాన్యం పెరిగింది. చంద్రబాబుకు కూడా ప్రాధాన్యం మరింతగా పెరిగినట్లే . ఈక్రమంలో అనేక అవినీతి కేసుల్లో చరంద్రబాబు చూస్తూ ఊరుకుంటారనడానికి లేదు. కేంద్రంపై ఒత్తడి తెచ్చికేసుల దర్యాప్తులో వేగం పెంచే అవకాశం ఉంది. అలాగే ఎన్‌డిఎ ప్రభుత్వంలో చేరితే తెలుగుదేశం పార్టీ కీలకమైన మంత్రి పదవులను పట్టుబట్టి తీసుకునే అవకాశం ఉంటుంది. దీంతో కేంద్రంలో కీలకంగా ఉంటారు. ఇకపోతే తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి ఉంది. బిజెపి ప్రధాన కార్యదర్శి బిఎల్ సంతోష్‌ను ఇరికించే ప్రయత్నం చేశారన్న విషయంలో బిజెపి ఊరుంటుందనడానికి లేదు. ఇప్పుడు బిఆర్‌ఎస్‌తో అంటకాగాల్సిన అవసరం కూడా బిజెపికి లేదు. వందల మంది ఫోన్లను ట్యాప్ చేయించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చివరకు రాజకీయంగా అతఃపాతాళానికి తొక్కివేయబడ్డారు. రాజకీయంగా ఇప్పటికప్పుడు చక్రం తిప్పేది లేదు. మరో ఐదేళ్ల వరకు రాజకీయాలు ఎలా ఉంటాయో తెలియదు. అప్పటి వరకు బిఆర్‌ఎస్ నిలదొక్కుకునేది కూడా కష్టమే. ఉన్న ఎమ్మెల్యేలు కూడా అంటిపెట్టుకుని ఉంటారని కూడా లేదు. ఈ క్రమంలో కేసుల్లో ఇరుక్కోకుండా ఉండేందుకు సాయం చేసేవారు కూడా లేదు. సొంత మనుషులను పరాయివాళ్లలా అనుమానించి దూరం చేసుకున్నారు. ఉద్యమం నాడు వెన్నంటి నడిచిన వారెవరూ ఆయన వెంటలేరు. ఇప్పుడు ఆయనే ఒంటరి అయ్యారు. పార్లమెంట్ ఎన్నికలతో పార్టీ మొత్తంగా దెబ్బతింది. ఒక్కటంటే ఒక్క ఎంపి సీటు గెలవకపోవడం, డిపాజిట్లు కూడా దక్కకపోవడంతో ప్రజల్లో ఉన్న ఆదరణ కూడా పోయింది. అధికారమంటే బాధ్యత అనే విషయం విస్మరించి, తమకు ప్రత్యర్థులే ఉండకూడదన్న ధోరణితో వ్యవహరించడం వల్లనే కేసీఆర్‌కు ప్రస్తుత దుస్థితి దాపురించింది. కేసీఆర్ తరహాలో అధికారంతో విర్రవీగిన వారికి ఈ తరహా పతనమే తప్పదని జగన్ కూడా రుజువు చేశారు. కేంద్రంలో మోడీ కూడా ఇదే తరహాలో అధికార ఆధిపత్యం చెలాంచినా..గుడ్డిలో మెల్లలా కూటమితో బయటపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు అహంకారంతో వ్యవహరించరాదని మోడీ, జగన్, కెసిఆర్ ల ఉదాహరణలు చెప్పుకోవాలి. బలమైన నాయకులను పక్కన పెట్టుకోగూడదని కోరుకుంటారు. ప్రాంతీయ పార్టీలలో ఈ ధోరణి అధికంగా ఉంటుంది. కేసీఆర్,జగన్ కూడా ఇదే మార్గంలో పయనించి ఇప్పుడు అధికారం కోల్పోయారు. తెలంగాణ ఉద్యమంతో మమేకమై పార్టీని నమ్ముకొని ఉన్నవాళ్లను కాదని ప్రజాబలం లేని వాళ్లను, తనకు వంత పాడే వాళ్లను కేసీఆర్ తన చుట్టూ నింపుకొన్నారు. ఫలితంగా బలమైన నాయకులు దూరమయ్యారు. ప్రజాబలం లేకపోయినా కేసీఆర్ మనసెరిగి వ్యవహరించడం ద్వారా లాభపడుతూ వచ్చిన వాళ్లు ఇప్పుడు ఒక్కొక్కరుగా ఆయనను విడిచి వెళ్లిపోయారు. ఎన్‌డిఎ పక్షాలకు ఇంకా కొంచె ఎక్కువ సీట్లు వచ్చి, బిజెపికి తక్కువ సీట్లు వచ్చివుంటే మోడీ పరిస్థితి కూడా రివర్స్ అయ్యేది. కానీ అదృష్టంకొద్దీ మోడీ బయట పడ్డారు. మోడీ కూడా తన విధానాలను సమీక్షించుకోవాలి. ప్రజలు మెచ్చే పాలన అందించే ప్రయత్నం చేయాలి. ప్రజలు పడుతున్న బాధలను తెలుసుకుని వాటి పరిష్కరానికి పనిచేయాలి. ఎన్‌డిఎ పక్షాలు ఇప్పుడు కీలక భూమిక పోషించాలి. రాష్ట్రాల్లో విచ్చలవిడిగా వ్యవహరించి, అప్పుల కుప్ప చేసిన రాష్ట్రాలను గాడిలో పెట్టాలి. రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్రాలు కలసి పనిచేయాలి. ప్రజలకు అవసరమైన పనుల విషయాలో రాజకీయాలను పక్కన పెట్టాలి. ఉమ్మడి ఎజెండాకు అనుగుణంగా, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగాలి. అలాగే అవినీతికి పాల్పడ్డ నేతలను బజారులో నిలబెట్టాల్సిందే. అవినీతి, అధికార దుర్వినియోగం చేసిన వారిని ఉపేక్షించరాదు. కెసిఆర్ లేదా, జగన్‌లు ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకొని లేచి నిలబడే ప్రయత్నం చేస్తే భవిష్యత్తు ఉండవచ్చు. కానీ వారి వ్యవహార శైలి మార్చుకోకపోతే ప్రయోజనం ఉండదు. ప్రాంతీయ వాదంతో కేసీఆర్ ఇంత కాలం రాజకీయాల్లో రాణించారు. కానీ సెంటిమెంట్‌తో ఇక రాజకీయాలు చేయడం సాధ్యం కాదు. అధికారంలో ఉన్నప్పుడు మీడియాను భయపెట్టి లొంగదీసుకున్నారు. మీడియాను కూడా దూరం చేసుకోవడంతో వారు కూడా కెసిఆర్‌కు దూరం అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పీఎస్సార్ ఆంజనేయులు, రఘురామి రెడ్డి, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి వంటి వాళ్లు అన్ని రకాల పరిధులను అతిక్రమించి వ్యవహరించినట్టు వార్తలు వస్తున్నాయి. హద్దులు దాటి ప్రవర్తించే అధికారులు ఎప్పటికైనా మూల్యం చెల్లించుకోవలసిందే!

దేశ రాజధాని ఢిల్లీలో రాజకీయ హడావిడి

మొదటిపేజీ తరువాయి..

మరోమారు అధికారం చేపట్టేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో కూటమిలో భాగస్వామ్య పార్టీలైన టిడిపి, జెడియు కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు కీలకంగా మారాయి. ఈ పార్టీలు తమ ప్రధాన డిమాండ్లను మోడీ ముందుంచినట్లు తెలుస్తోంది. అధికారికంగా బయటకు వెల్లడించనప్పటికీ బుధవారం జరిగిన ఎన్‌డిఎ సమావేశంలో మిత్రపక్ష పార్టీలు పదవుల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, కీలక శాఖలను తమకు కేటాయించాలని డిమాండ్ చేసినట్టు తెలుస్తోంది. కాగా, ఎన్‌డిఎ కూటమిలో 16 ఎంపీ సీట్లు గెలిచి కీలకంగా మారిన టిడిపి.. కొత్త ప్రభుత్వంలో ఐదు మంత్రి పదవులను ఆశిస్తున్నట్లు సమాచారం. లోక్‌సభ స్పీకర్, ఆర్థికశాఖ సహాయమంత్రి పదవులతో సహా ఐదు మంత్రిపదవులను డిమాండ్ చేసినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అలాగే రోడ్లు, పంచాయతీరాజ్, ఆరోగ్యం, విద్య వంటి కీలకమైన శాఖలపై టిడిపి దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఈ శాఖల్లో కూడా టిడిపి మంత్రి పదవులను కోరే అవకాశముందని వార్తలొస్తున్నాయి. బీహార్‌లో 12 సీట్లు గెలుచుకున్న జెడియు కొత్త ప్రభుత్వంలో రైల్వే మంత్రి పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక కర్ణాటకలో జెడిఎస్ పార్టీ రెండు ఎంపి సీట్లే గెలిచింది. ఈ పార్టీ వ్యవసాయ శాఖపై దృష్టిపెట్టినట్లు వార్తలొస్తున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో సరైన మెజార్టీ బీజేపీకి రాలేదు.. దీంతో కూటమి పార్టీలైన టీడీపీ, జేడీయూ మద్దతు చాలా కీలకం.. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు సహకరిస్తే మాకేంటి అని ప్రాంతీయ పార్టీలు తమ డిమాండ్లను ముందుంచే అవకాశాలు వినిపిస్తున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు పార్లమెంట్‌లో ఎన్డీయే ఎంపీల సమావేశం ఏర్పాటు చేశారు. బీజేపీ ఎంపీలంతా ఢిల్లీకి రానున్నారు. ఈ రాత్రికి బీజేపీ సీఎంలు, డిప్యూటీ సీఎంలు అందరూ ఢిల్లీకి రానున్నారు. అయితే గురువారం జనతాదళ్ ముఖ్య నేత కేసీ త్యాగి మీడియాతో మాట్లాడుతూ.. ఆ పార్టీ డిమాండ్స్ గురించి ప్రస్తావించాడు. జేడీయూ పూర్తి సపోర్ట్ బీజేపీకి ఉంది.. స్పెషల్ షరతులు ఏం లేవు, కానీ అగ్నిపథ్ పథకంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉంది.. ఆ స్కీంపై కేంద్ర ప్రభుత్వం, రక్షణశాఖ ఒకసారి సమీక్షించాలని కోరారు. అలాగే బీహార్ కు స్పెషల్ స్టేటల్ అనేది ఎప్పటి నుంచో ఉన్న డిమాండ్, అది జేడీయూ నాయకుల మనసులో ఉన్న కోరికని ఆయన చెప్పుకొచ్చాడు. అటు టీడీపీ పార్టీ వర్గాలు కూడా బీజేపీకి మద్దతు ఇస్తే వచ్చే ప్రతిఫలం గురించి చర్చిస్తున్నారు. ఐటీ, విద్యాశాఖ లాంటి నాలుగు కీలక కేంద్ర మంత్రి పదవులను టీడీపీ పార్టీ డిమాండ్ చేస్తోందని సమాచారం.. ఇరు పార్టీలు ఈ కింద డిమాండ్లను బీజేపీ ముందు ఉంచుతాయని ఆయా పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఇదిలావుంటే హస్తినకు బీజేపీ నేతలు వెళుతున్నారు. ఎంపీలుగా విజయం సాధించిన తెలంగాణ ఎంపిలు బండి సంజయ్, డీకే అరుణ, రఘునందనరావు తదితరులు ఢిల్లీకి వెళుతున్న వారిలో ఉన్నారు. నేడు ఢిల్లీలో ఎన్డీఏ ఎంపీల సమావేశం జరగనుంది. బీజేపీ ఎంపీలు సమావేశానికి హాజరుకానుంది. ఇప్పటికే ఢిల్లీలో కిషన్ రెడ్డి, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు. ప్రస్తుతం మోదీ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం ఎంపీలుగా గెలుపొందిన పార్టీ నేతలతో ప్రధాని మోదీ సమావేశం కానున్నారు. అనంతరం తర్వాత మిత్రపక్షాల నేతలు వేరుగా భేటీ అవుతారు. మంత్రివర్గంలో ఎవరెవరు ఉండాలి.. ఏ పార్టీకి ఎన్ని పదవులివ్వాలో చర్చిస్తారు. రాజకీయ అనిశ్చితికి ఆస్కారం లేకుండా త్వరగా ఈ పక్రియ ముగించాలని చంద్రబాబు, నితీశ్ గట్టిగా సూచించినట్లు ఎన్డీయే వర్గాలు తెలిపాయి. కాగా ప్రస్తుతం మోదీ కేబినెట్‌లో ఉన్న పలువురు మంత్రులకు ఉద్వాసన తప్పదని, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు ఈసారి హోంశాఖ కాకుండా వేరే శాఖను కేటాయించవచ్చన్న ప్రచారం జరుగుతోంది. టీడీపీ, జేడీయూ ఎంపీలకు కీలక మంత్రిపదవులు దక్కే అవకాశాలున్నాయని ఎన్డీయే వర్గాలు పేర్కొన్నాయి. కాగా.. మోదీ కేబినెట్‌లో చేరాలని తమ పార్టీ నిర్ణయించినట్లు చంద్రబాబు వెల్లడించారు.

రిజర్వేషన్ల రద్దు పేరుతో దుష్ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

బీఆర్ఎస్ పార్టీ అయిపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాదు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ఆరు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అక్రమంగా డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను ఇంకా నెరవేర్చడం లేదని గుర్తు చేశారు. ఫ్రీ ఆర్టీసీ బస్సు హామీ తప్ప ఏదీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ పోటీ చేసి బీజేపీని ఓడించాలని చూసిందని కిషన్ రెడ్డిఅన్నారు. కానీ వారు అనుకున్నది జరగలేదని వెల్లడించారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా బీజేపీ అత్యధికంగా ఎనిమిది స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లకు బలమైన ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించింది. ÷రాష్ట్రంలో బీజేపీ తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయ్యి సమస్యల గురించి నిలదీస్తామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు ఇటీవల ఏపీలో చంద్రబాబు నాయుడు, పురందేశ్వరి, పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి బ్రహ్మాండమైన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఏపీ ప్రజలకు మంచి రోజులు రానున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతున్నాయి. ఈనెల 3న రాష్ట్రంలోని ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు..ప్రస్తుతం తెలంగాణ లోని నారాయణపేట, ఆంధ్రప్రదేశ్‌లోని నర్సాపూర్ గుండా రుతుపవనాలు కదులుతున్నట్లు చెప్పింది. 3 రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు రుతుపవనాలు విస్తరిస్తాయని, కదలికలు ఇదే తరహాలో ఉంటే వారం రోజుల్లో రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాలకు వ్యాపిస్తాయని అంచనా వేస్తోంది. దీని కారణంగా పలుజిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల మీదుగా రుతుపవనాలు వ్యాపిస్తున్నాయి. కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అలర్ట్? జారీ చేసింది, తెలంగాణలో మరో నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ తెలంగాణాలో అత్యధికంగా వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణశాఖ ప్రకటించింది. హైదరాబాద్‌లో భారీ వర్షాలు పడతాయని ఐఎండీ తెలిపింది. రుతుపవనాల రాకతో రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. పగటి పూట కొంతసేపు గరిష్ట ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నప్ప టికీ.. ఆశాశం మేఘావృతం కావడంతో క్రమంగా ఉష్ణోగ్రతల తీవ్రత తగ్గుతూ వస్తోంది. సాయంత్రానికి పూర్తిగా చల్లని వాతావరణం ఏర్పడుతోంది. రెండు రోజులు రాష్ట్రంలో ఉష్ణో గ్రతలు సాధారణం, అంతకంటే తక్కువగా నమోదు కావొచ్చని ఆ శాఖ అంచనా వేసింది. నిజామాబాద్‌లో గరిష్ట ఉష్ణోగ్రత: దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరం వద్ద పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం నైరుతి బంగాళాఖాతం ప్రాంతాలలో కేంద్రీకృతమై ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది దక్షిణ ఆంధ్రప్రదేశ్, దాని పరిసర ప్రాంతాలలో సముద్ర మట్టం నుంచి సగటున 3.1 కిలోమీటర్ల నుంచి 4.5 కిలోమీటర్ల ఎత్తులో కేంద్రీకృతమై ఉన్నట్లు వివరించింది. దీని ప్రభావంతో తెలంగాణలోని తూర్పు, ఉత్తర ప్రాంతాల్లోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు నమోదు కావొచ్చని పేర్కొంది. రాష్ట్రంలోని ప్రధాన నగరాలను పరిశీలిస్తే నిజామాబాద్‌లో 40.1 డిగ్రీ సెల్సియస్ గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. ఇక కనిష్ట ఉష్ణోగ్రత మెదక్‌లో 22.5 డిగ్రీ సెల్సియస్‌గా నమోదైంది.

కొనసాగుతున్న పట్టభద్ర ఎమ్మెల్సీ కౌంటంగ్

మొదటిపేజీ తరువాయి..

11,018 ఓట్లు వచ్చాయి. నల్గొండలోని దుప్పలపల్లి గిడ్డంగుల సంస్థ గోదాముల్లో బుధవారం ఉదయం 8 గంటలకు లెక్కింపు పక్రియ ప్రారంభం అయింది. మొత్తం 605 పోలింగ్ కేంద్రాల్లో పోలైన 3.36 లక్షల బ్యాలెట్ పత్రాలను 25 చొప్పున తొలుత కట్టలు కట్టారు. ఒక్కో హాల్లో 24 టేబుళ్ల చొప్పున మొత్తం నాలుగు గదుల్లో 96 టేబుళ్లను ఏర్పాటు చేశారు. ఈ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి 2021 మార్చిలో జరిగిన ఎన్నికలో భారాస అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో ఈ స్థానానికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నిక జరిగింది.

కంగనా చెంప వాయించిన మహిళా పోలీస్

ఫిర్యాదుతో అదుపులోకి తీసుకున్న అధికారులు

చండీగఢ్,జూన్6: బాలీవుడ్ నటి, లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన కంగనా రనౌత్ కు చేదు అనుభవం ఎదురైంది. చండీగఢ్ విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కుల్విందర్ కౌర్ ఆమెను చెంపదెబ్బ కొట్టారు. ఈ షాకింగ్ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. గురువారం మధ్యాహ్నం దిల్లీకి బయల్దేరిన కంగన.. విమానం ఎక్కేందుకు చండీగఢ్ విమానాశ్రయంలో బోర్డింగ్ పాయింట్‌కు వెళ్తుండగా ఈ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. గతంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సాగు చట్టాల్ని నిరసిస్తూ దిల్లీ సరిహద్దుల్లో ఆందోళన చేపట్టిన రైతుల్ని అగౌరవ పరిచేలా నటి చేసిన వ్యాఖ్యలే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని తెలుస్తోంది. కంగన ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని మండి సీటు నుంచి భాజపా అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కంగన స్పందించారు. తాను బాగానే ఉన్నట్లు పేర్కొంటూ ఓ వీడియోను విడుదల చేశారు. సెక్యూరిటీ చెకింగ్ వద్ద ఈ ఘటన జరిగినట్లు చెప్పారు. సెక్యూరిటీ చెకింగ్ పూర్తయి పాస్ కోసం వేచి చూస్తుండగా.. సెక్యూరిటీ మహిళా ఆఫీసర్ తన వైపు వచ్చి కొట్టడంతో పాటు తనను దూషించారన్నారు. ఇందుకిలా చేశావని అడగ్గా.. రైతులకు మద్దతుదారు అని ఆమె చెప్పినట్లు కంగన తెలిపారు. తాను క్షేమంగానే ఉన్నానని.. కాకపోతే పంజాబ్‌లో ఉగ్రవాదం, హింసను ఎలా ఎదర్కోవాలనే అంశంపైనే ఆందోళనగా ఉందన్నారు. మరోవైపు, దిల్లీ చేరుకున్న అనంతరం కంగన సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్, ఇతర సీనియర్ అధికారుల్ని కలిసి ఈ ఘటన గురించి వివరించారు. దీంతో దీనిపై దర్యాప్తు చేసేందుకు బృందాన్ని ఏర్పాటు చేసిన అధికారులు.. కుల్విందర్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నించేందుకు సీఐఎస్ఎఫ్ కమాండెంట్ కార్యాలయానికి తరలించారు.

ఢిల్లీలో తీవ్రమైన నీటి సమస్య

మొదటిపేజీ తరువాయి..

గురువారం ఆదేశించింది. ఢిల్లీకి అదనపు నీటిని అందించాలని హర్యానా, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఢిల్లీకి హిమాచల్ ప్రదేశ్ ఇస్తున్న నీటి వివరాలను కోర్టుకు ఇవ్వాలని ఎగువ యమునా నదిబోర్డును ఆదేశించింది. మరోవైపు నీరు వృధా కాకుండా చేరసుకోవాలని ఢిల్లీ ప్రభుత్వాన్ని కోరింది. ఢిల్లీలో నీటి సమస్య మరింత తీవ్రమైంది. తాగు నీటి కోసం మూడు, నాలుగు నెలలుగా ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంజయ్ క్యాంప్ సహా చాలా కాలనీలు, బస్తీల్లో నీటి కరువు నెలకొంది. తాగునీటి కోసం వాటర్ ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తోంది. ట్యాంకర్లు రాగానే దాని వెంట ఉరుకులు, పరుగులు పెడుతున్నారు ప్రజలు. ఎండాకాలం ప్రారంభం నుంచి ఇదే పరిస్థితి ఉ

ంది. భూగర్భ జలాలు అడుగంటడం కూడా నీటి కరువుకు ప్రధాన కారణమైంది. ట్యాంకర్లు వచ్చినా...అవి సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు. తాగు నీటి కోసం తాము, తమ పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని కోరుతున్నారు. తక్షణమే తమకు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. జూన్ 7వ తేదీన 137 క్యూసెక్కుల యమునా మిగులు నీటిని హర్యానాలోని హథినికుండ్ బ్యారేజికి విడుదల చేయాలని సుప్రీం ఆదేశించింది. హథినీకుండ్ బ్యారేజికి విడుదలైన నీటిని నేరుగా ఢిల్లీలోని వజీరాబాద్‌కు విడుదల చేయాలని జస్టిస్ పికె మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం హర్యానా ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ విషయంలో ఢిల్లీ, హర్యానా, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాలు సోమవారం లోగా సమ్మతి అఫడవిట్‌లను దాఖలు చేయాలని సుప్రీం కోరింది. కాగా, నీటి కొరతను తీర్చేందుకు గాను యమునా నది మిగులు జలాలను విడుదల చేసే విధంగా హర్యానా, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాలను ఆదేశించాలని ఇటీవల ఢిల్లీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను జస్టిస్ పి.కె మిశ్రా బెంచ్ విచారించింది. ఈమేరకు హర్యానా, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వాలను సుప్రీం ఆదేశించింది.

మేడిగడ్డలో కొనసాగుతున్న గ్రౌటింగ్ పనులు

మొదటిపేజీ తరువాయి..

85 గేట్లకు గాను గతంలో 78 గేట్లు ఎత్తివేయగా, దెబ్బతిన్న పియర్ల వద్ద ఉన్న 20, 21 గేట్లు ఎత్తేందుకు వీలుకాకపోవడంతో ఆర్క్ గ్రౌగింగ్ పరికరంతో కట్ చేసే పనులు జరుగుతున్నాయి. ఏడో బ్లాక్‌లో 16వ గేట్ ఎత్తగా, 17 గేటు

ఎత్తేందుకు నీటిపారుదల శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్‌డీఏఎస్ సూచన మేరకు మరమ్మతు పనులు చేపడుతున్నారు. బరాజ్‌లో లోపాలపై అధ్యయనం చేయడానికి బుధవారం వచ్చిన సీఎస్ఎంఆర్ఎస్ బృందం సభ్యుల పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ బృందం మరోవారం రోజులపాటు బరాజ్‌లో లోపాలపై పలు రకాల శాంపిల్స్‌ను సేకరించి క్షేత్ర స్థాయిలో పరిశీలన, పరీక్షలు చేయనున్నట్లు తెలిసింది. బరాజ్ దిగువన నీటి ప్రవాహానికి పియర్ల చుట్టూ ఉన్న ఇసుక కొట్టుకుపోకుండా యంత్రాల సాయంతో షీట్గ్÷ల్స్ అమర్చుతున్నారు. డౌన్, అప్ స్ట్రీమ్‌లో సీసీ బ్లాక్‌లను తీసి అమర్చుతున్నారు.

ప్రక్షాళన దిశగా బిజెపి

మొదటిపేజీ తరువాయి..

మార్పు తథ్యమంటూ చర్చ లేచింది.ఇందులో భాగంగా బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాను తప్పించి ఆ స్థానంలో మరో సీనియర్ నేతకు అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నట్లు ప్రచారం సాగుతోంది. పార్టీకి విధేయంగా ఉన్న సీనియర్ నేతలకు అవకాశం ఇచ్చే సూచనలు ఉన్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి సుదీర్ఘ కాలం సిఎంగా పని చేసిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు పార్టీ పగ్గాలు అప్పగించే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. ఆయన్నే పార్టీ అధ్యక్ష పదవి వరించనన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో మధ్యప్రదేశ్‌లోని అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో బీజేపీ విజయం సాధించింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఘన విజయం సాధించి రాష్ట్రంలో మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీ అధిష్టానం కొన్ని నెలల క్రితం శివరాజ్ సింగ

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలి

ఖమ్మం ప్రతినిధి జూన్ 6 ప్రజా జ్యోతి.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కొనిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా స్వయం సహాయక బృందాలచే పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫామ్స్ కుడుతున్న మహిళలతో ఆయన మాట్లాడారు. ఎన్ని యూనిఫామ్స్ కుట్టడానికి ఇచ్చారు, రోజుకు ఎన్ని కుడుతున్నారు, ఇప్పటివరకు ఎన్ని కుట్టారు, ఎప్పటి వరకు ఇచ్చినవన్ని పూర్తవుతాయి అని అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్స్ దుస్తులను నాణ్యమైన దారంతో బాగా కుట్టాలని సూచించారు. బటన్, కాజా యంత్రాలతో బటన్లు, కాజాలు వేస్తున్న ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించిందని తెలిపారు. ప్రభుత్వం అప్పగించిన యూనిఫామ్ కుట్టే పనే కాక, ప్రయివేటుగా బట్టలు కుట్టే పనిని కొనసాగించాలన్నారు. రెగ్యులర్ గా ప్యాంట్, షర్ట్ లు కుట్టడం చేయాలని, లోకల్ మార్కెట్ లో డిమాండ్ ఉన్న దుస్తుల తయారీకి ప్రభుత్వం నుండి స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ శ్యామ్సన్, కొనిజర్ల ఎంపిడివో రోజారాణి, ఏపీఎం సుశీల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాల లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

మంచిర్యాల జిల్లా ప్రజా జ్యోతి జూన్ 6

మంచిర్యాల లయన్స్ క్లబ్ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. నూతన అధ్యక్షునిగా బాల మోహన్, కార్యదర్శిగా కర్నూరి చంద్రం మోహన్, కోశాధికారిగా కోళ్ల వెంకటేశ్వరరావు తదితరులను ఎన్నుకున్నారు. కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సేవలు ఎంతోమందికి ఉపయోగపడుతున్నాయన్నారు. ప్రజలకు ఉపయోగపడే సేవలలో లైన్స్ క్లబ్ ముందుంటుందన్నారు. లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమం

రామకృష్ణాపూర్, జూన్ 06, ప్రజాజ్యోతి:-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారముగా క్యాతనపల్లి ప్రభుత్వ పాఠశాల నందు ప్రొఫెసర్ జయ శంకర్, బడిబాట కార్యక్రమము క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ ఎన్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం

జరిగింది. ఈ కార్యక్రమములో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించడం వలన కలిగే లాభాలు వసతులపై అవగాహన కల్పిస్తూ రానున్న విద్యా సంవత్సరములో ప్రభుత్వ పాఠశాలలోనే ప్రవేశం చేసే విధంగా విద్యార్థుల తల్లి తండ్రులను ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించడం జరిగింది. బడిబాట కార్యక్రమం 06 జూన్ 2024 నుండి 19 జూన్ 2024 వరకు నిర్వహించడం జరుగుతుందని తేలిపారు. ఈ కార్యక్రమము నందు జాడి.పోచయ్య, ఎంఈఓ, క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలువురు ప్రధానోపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయురాలు, ఏ.శ్రీధర్, టీఎంసీ(మెప్మా), ఏ.శ్రీధర్, టీఎంసీ (మెప్మా), పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు, అంగన్వాడీ సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్స్, ఆర్పీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీ హరి రావు

నిర్మల్ జూన్ 6 (ప్రజా జ్యోతి)

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ దిలవార్ పూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కోశాధికారి నిమ్మ సాయి (గ్రామం:కంజర్)రోడ్డు ప్రమాదంలో

గాయపడటంతో గురువారం దేవేందర్ రెడ్డి ఆసుపత్రిలో వారిని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు కుచాడీ శ్రీ హరి రావు పరామర్శించడం జరిగింది. వారితో ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్ దేవేందర్ రెడ్డి తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. శ్రీ హరి రావు వెంట నాయకులు ఎంబడి రాకేష్, డా. ఈసవేని మనోజ్ యాదవ్, మండల నాయకులు కోడేవిజయ్,కోడె శ్రీనివాస్, ఆర్గుల రమణ ,శ్రీహరి,బొడ్డు సాయి,నిమ్మ గణేష్,పేషంట్ బంధువులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం కృషికి కృతజ్ఞతలు

నిర్మల్ జూన్ 6 (ప్రజా జ్యోతి)

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన ఆత్రం సుగుణక్క కు చేతు గుర్తుకు ఓటు వేసి బలపరిచిన వారందరికీ దీంతో పాటు ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కో ఆర్డినేటర్ సాక్ పెల్లి సురేందర్ కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభిమానులకు, కార్యకర్తలకు, ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

కన్వేయన్స్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియులో చేరిన ఓబీ కన్వేయన్స్ డ్రైవర్లు

ఎస్సికెఎస్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్

రామకృష్ణాపూర్, జూన్ 06, ప్రజాజ్యోతి:-

ఆర్కెపి ఓసిలో పనిచేస్తున్న కన్వేయన్స్ డ్రైవర్ల జనరల్ బాడీ సమావేశం కృష్ణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎస్సికెఎస్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ ముఖ్య అతిదిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓబీ కార్మికులందరికి కన్వియన్స్ డ్రైవర్లకు కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించడం జరిగింది. అనంతరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కన్వేయన్స్ డ్రైవర్లు అనేక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని, వాటిని పరిష్కరించడంలో యాజమాన్యం పూర్తిస్థాయిలో స్పందించడం లేదని అన్నారు. ముఖ్యంగా సీఎం పిఎఫ్ అమలు విషయంలో సిఐటియు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేస్తూ, అధికారులకు, సీఎం పిఎఫ్ కమిషనర్ కు అనేక దఫాలుగా మెమోరండాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఓనర్ల కార్మికులకు సీఎం పిఎఫ్ అమలు చేయవద్దని హైకోర్టు, సుప్రీంకోర్టును సైతం ఆశ్రయించడం జరిగిందని కోర్టులు సైతం కార్మికుల పక్షాన తీర్పునివ్వడం శుభ పరిణామం అన్నారు. సింగరేణి యాజమాన్యం వెంటనే కన్వియన్స్ డ్రైవర్లందరికీ సీఎంపిఎఫ్ అమలయ్యే విధంగా చొరవ తీసుకోవాలని, సంవత్సర కాలం నుండి ఓనర్ల బిల్లు నుండి సీఎంపీఎఫ్ కోసం 15 శాతం కట్ చేసిన డబ్బులను కార్మికులకు సీఎంపిఎఫ్ నెంబర్ ఇచ్చి, సంవత్సర కాలం నుండి కట్ చేసిన డబ్బులను కార్మికుల అకౌంట్లో జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతినెలా ఏడవ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా, డ్రైవర్ల అందరికీ ఆసుపత్రి బుక్స్ అమలు చేసే విధంగా యజమాన్యం స్పందించాలని

సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా కోరడం జరిగింది. ఓనర్స్ తమ డిమాండ్లను పరిష్కరించాలని జూన్ 5 నుండి చేస్తున్న సమ్మెపై యాజమాన్యం స్పందించి వెంటనే పరిష్కార దిశగా కదలాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్వేయన్స్ డ్రైవర్ మందమరి డివిజన్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కే.తిరుపతి, యు.రవి, ఎండి చాంద్ పాషా ,కుమార స్వామి, యం.రమేష్, బి.వెంకటేశ్, యండి.రాజ్ మహ్మద్, యండి.సాజీత్, కె.తిరుపతి, ఎ.రాజు, యం.శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్ జిల్లాలో బడిబాటను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నిర్మల్, జూన్ 6 (ప్రజా జ్యోతి):

నిర్మల్ రూరల్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల అక్కాపూర్ నందు గురువారం ప్రో. జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని జిల్లా

కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ , జిల్లా విద్యా శాఖాధీకారి డా. ఏ.రవీందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. బడి బాట కార్యక్రమంను గురువారం రోజు నుండి అనగా జూన్ 6 నుండి జూన్ 19 వరకు ఇవ్వబడిన షెడ్యూల్ ప్రకారం ప్రతీ రోజు జిల్లా లోని అన్నీ ప్రభుత్వ పాఠశాలలలో ఘనంగా నిర్వహించి, అత్యధిక నమోదును సాధించాలని సూచించారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహిళా సమాఖ్య సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, బడి ఈడుగల పిల్లలందరినీ గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేయాలని సూచించారు. గ్రామంలోని బడి ఈడుగల పిల్లలను, బడి బయట గల పిల్లలను మరియు బాల కార్మికులను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలోనే నమోదు చేస్తామని, హాజరు అయిన సభ్యులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అలాగే అంగన్వాడి కేంద్రం నుండి ముగ్గురు పిల్లలను ఇక్కడి ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతిలో స్వయంగా నమోదు చేయించారు. గ్రామ స్వయం సహాయక సంఘ సభ్యులు కుట్టించి తెచ్చిన ఒక జత ఏకరూప దుస్తులను కలెక్టర్ తన చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి, బడిబాట ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. తర్వాత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న త్రాగునీరు, మరుగుదొడ్లు,విద్యుత్ మరియు చిన్న చిన్న మరమ్మత్తులు వంటి వాటిని పరిశీలించారు. పాఠశాలకు అవసరమైన మరిన్ని పనులను కూడా ఎస్టిమేట్ వేసి, చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గజానన్ రావు , డి పీ ఆర్ ఓ విష్ణు, ఆర్ అండ్ బి ఈఈ అశోక్ కుమార్, డి. ఈ. తుకారాం, ఏ. ఈ. శరీక్ అలీ ఖాన్, మండల విద్యాధికారి కస్తూరి శంకర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎన్. ప్రవీణ్ కుమార్, అకాడమీ మానిటరింగ్ అధికారి నర్సయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, పాఠశాల ఉపాధ్యాయులు, రూమ్ టు రీడ్ సభ్యులు, అంగన్వాడి సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ ఉపాధ్యాయులు, స్వయం సహాయక సంఘ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం బస్ షెల్టర్ ఏర్పాటు

బోథ్.జూన్.6.(ప్రజా జ్యోతి)

నేడు సమాజంలో పుట్టిన రోజు వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటూ హుందాగా బ్రతుకుతున్నాము అనే భ్రమలో జీవిస్తున్నాం. ఈ క్రమంలోబోథ్ మండల కేంద్రానికి చెందిన మాసం అనిల్ అనే

యువకుడు గురువారం తన పుట్టినరోజు సందర్భంగా ఎటువంటి ఆడంబరాలకు వృధా ఖర్చుకుపోకుండ ఏదైనా తన వంతుగా సమాజానికి ఒక మంచి కార్యం కోసం ఖర్చు పెట్టాలనే ఉద్దేశంతో మండల కేంద్రానికి సమీపంలో ఉన్న ఆదర్శ కస్తూర్బా పాఠశాలల విద్యార్థులు ప్రతిరోజూ వివిధ గ్రామాల నుండి ఈ పాఠశాలలకు రావడం జరుగుతున్నది. పాఠశాలల పనివేళల సమయం ముగిసిన తర్వాతతిరిగి తమ తమ గ్రామాలకు ఇంటికెళ్లే క్రమంలో పాఠశాలకు కొద్దిగా దూరంలో ఉన్నటువంటి రోడ్డు ప్రక్కన విద్యార్థుల కోసం ఎటువంటి సౌకర్యాలు లేకపోవడం. దీనితోరాబోవుది వర్షాకాలం కావున విద్యార్థులు వర్షం నుండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని దానితో తన తల్లి అన్నయ్యల జ్ఞాపకార్థం సమాజ సేవకోసం నెలకొల్పిన మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అనే సేవ సంస్థ ద్వారా అక్కడ ఇబ్బందిని అర్థం చేసుకొని తన మిత్రుల సహకారంతో విద్యార్థుల కోసం కూర్చోవడానికి సిమెంటు బెంచీలను ఏర్పాటు చేయటమే కాకుండా వర్షం వల్ల విద్యార్థులు తడవకూడదని ఒకవైపు బస్సులు కూడా అక్కడ ఆగాలని ఉద్దేశంతో ఒక బస్ షెల్టర్ లాంటి నిర్మాణం కూడా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గ కమిటీ అధ్యక్షుడు పాలిక్ రమేష్, విద్యార్థి అధ్యక్షుడు పుంద్రురాకేష్ రెడ్డి, మెరుగుసాయి ,చాట్ల రాము, బిజెపి యువ నాయకుడు వొ టకారి సాయి రోహిత్, ఇతర మిత్రబృందం పాల్గొనడం జరిగింది

ఫోన్ ఇన్ విత్ యువర్ ఎమ్మెల్యే

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శ్రీ కారం

ఫోన్ ఇన్ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి)

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ సరికొత్త కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారు.

ఖానాపూర్ నియోజకవర్గంలో ప్రజలు ఎదురుకుంటున్న సమ స్యలను నేరుగా ప్రజల నుండే తెలుసుకొని, ఆ సమ స్యలను దశల వారీగా పరిష్కరించేందు కు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వినూత్న రీతిలో "ఫోన్ ఇన్ వి త్ యువర్ ఎమ్మెల్యే" అనే కా ర్యక్రమానికి గురువారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్, ఇంద్రవెల్లి, ఖానాపూ ర్, కడం, జన్నారం, పెంబి, దస్తురాబాద్, సిరికొండ మండ లాల వివిధ గ్రామాలకు చెందిన గ్రామస్తులు, ఉద్యోగులు వంద లాది మంది ఫోన్ ద్వారా ఎమ్మె ల్యేతో మాట్లాడి వారు ఎదురు కుంటున్న నీటి, రోడ్డు, డ్రైనేజీ, కరెంటు, మిషన్ భగీరథ, జీవో నంబర్ 3,ఫారెస్ట్,జీవో నంబర్ 317, భూమీకి సంబందించిన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే సా నుకూలంగా స్పందించి, సిఎం, మంత్రుల దృష్టికి తీసుకెళ్లి సమ స్యలను దశల వారీగా పరిష్క రిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానా పూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చే స్తుందన్నారు. పేదింటి బిడ్డయి న తనకు ఎమ్మెల్యేగా గెలిపిం చినందుకు, నిత్యం ప్రజల మ ధ్య ఉంటూ ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చు కుంటాననీ అయ న తెలిపారు. ఈ ఫోన్ ఇన్ కా ర్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

జిల్లా కేంద్రంలో 4 లక్షల రూపా యల నకిలీ గుట్కా పట్టుకున్న పోలీసులు

ఆదిలాబాద్ బ్యూరో జూన్ 6, (ప్రజా జ్యోతి):

ఆదిలాబాద్ పట్టణ 2 టౌన్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో భాగంగా భారీగా గుట్కాను

పట్టుకున్నారు. గురువారం 2 టౌన్ పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ జీవన్ రెడ్డి, 2 టౌన్ సీఐ అశోక్ మీడియా సమావేశం నిర్వ హించి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మహారాష్ట్ర నుండి గుట్కాను కొనుగోలు చేసి పట్టణంలోని తాంసి బస్టాండ్ ఏరియాలో నకిలీ గుట్కాను తయారు చేస్తున్నారన్నారు. తనిఖీల్లో భాగంగా పట్టుబడ్డారన్నారు. దింతో భారీగా గుట్కా డబ్బాలను స్వాధీనం చేసుకోగా వాటి విలువ 4 లక్షలకుపైగా ఉంటుందని వెల్లడించారు. కాగా వారిపై చీటింగ్ కేసునమోదు చేసినట్లు వివరించారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య..

- మండలంలో మొదలైన బడిబాట
- విద్యార్థుల నమోదుకు ఇంటింటికి ఉపాధ్యాయులు

బోథ్, జూన్ 6 (ప్రజాజ్యోతి):

ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని కౌఠ-బి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శశిధర్ రెడ్డి అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాల మేరకు మండలంలోని ఆయా గ్రామాల్లో 'బడిబాట' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ పిల్లల్ని పాఠశాలల్లో నమోదు చేయించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ... బడి ఈడు పిల్లలని పాఠశాలల్లో చేర్పించడం, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి ఏటా బడిబాట

కార్యక్రమం ప్రత్యేక నిర్వహిస్తున్నారని అన్నారు. ఈనెల 6 నుంచి 19 వరకు జరిగే కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రవేశాల కోసం పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు గ్రామాల సమైక్య సంఘాలతో సమావేశాలు నిర్వహించారు. మండలం లోని కౌఠ- బి గ్రామంలోనీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల, ప్రాథమిక పాఠశాలల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధానవీధుల గుండా శశిధర్ రెడ్డిఇంటింటికి ప్రచారం నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో మధ్యలోనేబడి మానేసిన పిల్లలను, బాల కార్మికుల పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు విద్య యొక్క ఆవశ్యకతను తెలియజెప్పారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలో కూడా నాణ్యమైన విద్యనుఅందించడంతోపాటు, పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గంగయ్య, రాజేశ్వర్, నరేష్, నవనీత్, పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్, బి ఎల్ఓ శాంతిశ్రీ, వెండి సోమేశ్వర్ కూడా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా: అల్లూరి మల్లా రెడ్డి

నిర్మల్ జూన్ 6 (ప్రజా జ్యోతి):

నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలములోని పెండల్ ధరి, ఇప్పచెల్మ గ్రామాలలోని ఆదివాసీ, గోండు ప్రజల సమస్యలను తీసుకొంటూ వెంట

వెంటనే సంబధిత అధికారులకు, రాష్ట్ర నాయకులకు తెలిపి సమస్యలను తెలుపగా వారు పరిష్కారం కోసం కృషి చేస్తామని నిర్మల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లూరి మల్లా రెడ్డి కి తెలిపినారు. ఈ కార్యక్రమములో నిర్మల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంబరి గంగాధర్, నిర్మల్ జిల్లా కిసాన్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అట్ల పోత రెడ్డి, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు భీంరావు, కౌట్ల భోజన్న పాల్గొన్నారు. అలాగే ఇప్పచెల్మ గ్రామములో మరణించిన సుదర్శన్ కుటుంబ సభ్యులను పరమార్శించి ఓదార్చారు.

పండుగలా ప్రారంభమైన బడిబాట కార్యక్రమం

నేరడిగొండ, జూన్ 6 (ప్రజా జ్యోతి): మండల వ్యాప్తంగా ఆయా గ్రామ పంచాయతీ పరిధిలో పండుగల బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది, మండలంలోని లక్కంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గురువారం బడిబాట కార్యక్రమాన్ని అంగన్వాడి,బాలికల ఆశ్రమ హైస్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించామని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల, ప్రధాన ఉపాధ్యాయుడు అశోక్, పేర్కొన్నారు. బడిబాట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడమే ముఖ్య ఉద్దేశంగా వివరిస్తూ విద్యార్థులతో ర్యాలీలు నిర్వహిస్తూ చదువు యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పారు. ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలను బడికి పంపిస్తూ నిరక్షరాస్యత నిర్మూలనకు తోడ్పడాలని పేర్కొన్నారు, గ్రామంలోని వీధుల గుండా ర్యాలీలు నిర్వహించి బడిబాట కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను వివరించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, శ్రీలత, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లోపించి.. కూలిపోయిన ప్రహరీ గోడ

- నెలికొండ డిగ్రీ కళాశాలలో ఘటన చోటుచేసుకుంది
- పట్టించుకోని కళాశాల ప్రిన్సిపాల్

నాగర్ కర్నూల్ జిల్లా (ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్ 6: నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నాసిరకంతో గుత్తేదారు నిర్లక్ష్యం వలన గురువారం నాగర్ కర్నూల్ జిల్లా నెలికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ప్రహరీ గోడ కూలిన సంఘటన చోటుచేసుకుంది. పట్టణ ప్రజలు వివరాల మేరకు ఇలా ఉన్నాయి సంవత్సరం కాకముందే నెలికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో నిర్మాణం చేపట్టిన నూతన కాంపౌండ్ వాల్ కూలిపోవడానికి ప్రధాన కారణం నాణ్యతలేని నాసిరకం మెటీరియల్ తో గోడ కూలిపోవడం జరిగిందని పట్టణ ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారు అదే విధంగా పట్టించుకోని కళాశాల ప్రిన్సిపాల్ పై సంబంధిత అధికారులు విచారించి చర్యలు చేపట్టాలని పట్టణ ప్రజలు తదితరులు కోరుతున్నారు.

జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్06: వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయి...ఒకవేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ జూన్ - 08వ తేదీన జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఒక ప్రకటనను విడుదల చేసారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో మార్చ్ 08.06.2024 వ తారీఖు వరకు నారాయణపేట, కోస్గి కోర్టులలో "నేషనల్ లోక్ అదాలత్" సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.మీకు తెలిసిన వాళ్లపై ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేయడం జరుగుతుందని అన్నారు.రాజీ పడదగిన కేసుల్లో ఉన్న వారు చిన్నచిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండేవారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలి అని కాబట్టి రాజీమార్గం రాజా మార్గమని ఎస్పీ గారు తెలిపారు.యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్న చిన్న దొంగతనం కేసులు, కరోనా సమయంలోని కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులలో ఈ నేషనల్ లోక్ అదాలత్లో రాజీ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఎస్పీ గారు అన్నారు.కాబట్టి ఈ అవకాశాన్ని కేసులలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని కోరారు.దీనికోసం ఫిర్యాదు దారుడు మరియు నేరస్తులు అందరూ తమ యొక్క ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత కోర్ట్/ప్రదేశంలో హాజరుకావాలని తెలిపారు.జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా వ్యాప్తంగా బాధితులకు మంచి అవకాశం అని దిని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

-బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిది

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 06 (ప్రజా జ్యోతి): గురువారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన బడిబాట కార్యక్రమంలో మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మఖ్తల్ తాసిల్దార్ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహిస్తూ బడిబాట కార్యక్రమం పై ఎమ్మెల్యే అవగాహన కల్పించారు. ఈ సంధ్భంగా మఖ్తల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంఈఓ,అంగన్వాడీ టీచర్లుకు,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లకు, పంచాయతీ సెక్రెటరీలకు ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని పుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫాం%డ% మధ్యాహ్నం భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తల్లిదండ్రులకు వీటి గురించి వివరించి చెప్పాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ ప్రణాళిక ప్రకారం జూన్ 6వ తేదీ నుండి 19 తేదీ వరకు ప్రతిరోజు ప్రతి గ్రామంలో అధికారులతో పాటు పాఠశాల కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఇంటిని సందర్శించి బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటయ్య,హెచ్ఎం అనిల్ గౌడ్,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లైన్మెన్‌కు విద్యుత్‌షాక్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జూన్06: నారాయణపేట జిల్లా దమరగిద్ద మండల కేంద్రానికి చెందిన విద్యుత్ శాఖ లైన్మెన్ రఘు,మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామ శివారులో కరెంటు స్తంభాల మరమ్మత్తు కోసం స్తంభాన్ని ఎక్కడం జరిగింది.ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో స్తంభం పైనుంచి కింద పడి తీవ్ర గాయాలు కావడం జరిగింది చికిత్స నిమిత్తం హైదరాబాద్ కు తరలించడం జరిగింది ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

ఇంటింటి నల్లా కనెక్షన్ సర్వేను వారం రోజుల్లోపు పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జూన్06: నారాయణపేట జిల్లాలో మిషన్ భగీరథ పథకానికి సంబంధించి ఇంటింటి నల్లా కనెక్షన్ సర్వేను మిషన్ భగీరథ మొబైల్ యాప్ ద్వారా వారం రోజుల్లోపు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మిషన్ భగీరథ ఏంట్రా ఈఈ,జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవోలు ఎంపీలు,మిషన్ భగీరథ ఇంజనీర్ల తో ఏర్పాటుచేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్ని నివాసాలకు మిషన్ భగీరథ కొళాయి కనెక్షన్లు ఉన్నాయో ?ఇంకా ఎవరికైనా కొళాయి కనెక్షన్ ఇవ్వాల్సి ఉందా ? కొత్తగా ఇళ్ళు కట్టుకునే వాళ్లకు ఇవ్వాల్సిన కనెక్షన్లు ఎన్ని ఉన్నాయని వివరాలతో కూడిన పూర్తి సమాచారంపై జిల్లావ్యాప్తంగా సర్వే చేపట్టాలని సూచించారు.ఈ సర్వేను మొక్కుబడిగా చేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి యజమాని,కుటుంబ సభ్యుల తో పాటు అదార్ నెంబర్,కులం,మహిళా,పురుషుల వివరాలు, అలాగే మిషన్ భగీరథ నీటి సరఫరా కి సంబంధించిన ఫోటోలను యాప్ లో పొందుపరచాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని ఇంటింటి సర్వేను వారం రోజుల్లోపు పూర్తిచేసే విధంగా ప్రణాళికను రూపొందించుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ మిషన్ భగీరథ సర్వేకు నలుగురు మాస్టర్ ట్రైనర్లు అందుబాటులో ఉంటారని,మిషన్ భగీరథ ఇంజనీర్లు కూడా సర్వే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్,మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు,ఇంచార్జీ జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి,అన్ని మండలాల ఎంపిడిఓ లు,ఎంపీఓ లు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలి : జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 06 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు,బడి ఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలనే ధృడ సంకల్పంతో బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు.గురువారం గద్వాల లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుండి పాత బస్టాండ్ వరకు విద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడి బాట కార్యక్రమంను జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీ ప్రారంభించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, 2024-25 విద్యా సంవత్సరానికి గాను చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడమే ప్రభుత్వం ఉద్దేశం అని అన్నారు.జూన్ 6 నుండి19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమంను జిల్లా యంత్రాగం సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ,ఇంటింటి ప్రచారం చేయాలని,ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన ప్రగతిని వివరించాలన్నారు.ఉచిత పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులు,నాణ్య మైన మధ్యాహ్నం భోజనంతో పాటు,ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆటపాటలతో విద్యను అందించడం జరుగుతుందని, బడి బయట పిల్లలను గుర్తించి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంను విజయవంతం చేస్తూ,రోజు వారి కార్యక్రమాలలో భాగంగా 7వ, తేదీన బడి ఈడు పిల్లల ఇళ్లను సందర్శించాలి.8 నుండి 10వ తేదీ వరకు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం,అంగన్వాడీ కేంద్రాల సందర్శన,డ్రాప్ ఔట్స్ పిల్లలను గుర్తించి,బడిలో చేర్పించుట (సిడబ్ల్యూఎస్ఎన్) ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి సమీప భవిత కేంద్రాల్లో చేర్పించాలి. 11వ తేదీన సమీక్ష నిర్వహించి 6 నుండి 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలపై గ్రామసభ,సమోదు కానీ బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం 12వ తేదీన పాఠశాల పునః ప్రారంభం అవుతునందున కావున తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ఏ ఏ పీ సి కమిటీలచే చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధుల ద్వారా ప్రారంభిస్తూ పాఠ్య,నోటు పుస్తకాలు,ఏకరూప దుస్తుల పంపిణీ చేయాలన్నారు. తదుపరి కార్యక్రమాలపై ప్రణాళికద్ధంగా చేయాలనీ అన్నారు.13వ తేదీన ఎఫ్ ఎల్ ఎన్ /ఎల్ఐపి నిర్వహించాలి. 14వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం,బాల సభ,15వ తేదీన విలీన విద్యా దినోత్సవం మరియు బాలిక విద్యా దినోత్సవం నిర్వహిస్తామన్నారు.18వ, తేదీన తరగతి గదుల డిజిటలీకరణపై అవగాహన మరియు మొక్కల పెంపకం ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కలిగించాలన్నారు. 19వ తేదీన అన్ని తరగతుల విద్యార్థులకు వివిధ క్రీడలను నిర్వహిస్తూ క్రీడా దినోత్సవం జరపాలని ఆయన తెలియజేశారు.అనంతరం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న వివిధ సమస్యలను ఉపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.వీటిపై కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఈ ఓ ఇందిర,డి వై ఎస్ ఓ ఆనంద్,గద్వాల్ మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్,ఏం ఈ ఓ సురేష్,విద్యాశాఖ అధికారులు,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు అంతా సిద్ధం : జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

గద్వాల (ప్రజాజ్యోతి ప్రతినిధి) జూన్ 06 : గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్/పరీక్షల నోడల్ అధికారి అపూర్వ చౌహాన్ తెలిపారు.గురువారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు,పోలీస్ నోడల్ అధికారులు,రీజినల్ కోఆర్డినేటర్ లు,జాయింట్ కస్టోడియన్ లతో జూన్ 9న నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాల పట్ల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ మాట్లాడుతూ,జిల్లాలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. టిజిపిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.విద్యుత్తు, టాయిలెట్స్,త్రాగునీరు ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.పరీక్షలను పూర్తి పోలీసు బందోబస్తు మధ్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షలకు జిల్లాలో 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.పరీక్షల రీజినల్ కో-ఆర్డినేటర్ గా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ విధులు నిర్వహిస్తున్నారని తెలుపుతూ,జిల్లాలో 5233 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నట్లు తెలియజేశారు. పరీక్షల పర్యవేక్షణకు ముగ్గురు రూట్ అధికారులను,నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్లను14 మంది అబ్జర్వర్లను,14 మంది వివిధ శాఖల అధికారులను,51 మంది ఇతర అధికారులను నియమించి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.కలెక్టర్ కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో టిజిపిఎస్సి రీజనల్ కోఆర్డినేటర్ రామ్మోహన్, డి.ఎస్.పి.నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ నాగరేశ్వరస్వామికి పూజలు

ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన నాగరేశ్వరుడు

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జూన్ 06 (ప్రజా జ్యోతి): అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం శ్రీ నాగరేశ్వరస్వామి వారికి అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలో మారుతి నగర్ లో కొలువైన అతి పురాతనమైన శ్రీ నాగరేశ్వరస్వామి దేవాలయంలో భోళా శంకరుడైన శ్రీ నాగేశ్వరస్వామికి, అదేవిధంగా ఆలయంలో ఉత్తర ద్వారంలో ఉన్న శ్రీ జనార్ధన స్వామివారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు అలంకరణలు చేసి శోభయామానంగా పూజలు నిర్వహించి మహా మంగళహారతి ఇచ్చారు. అమావాస్య సందర్భంగా శ్రీ నాగేశ్వరస్వామి, జనార్ధన స్వామి (మహావిష్ణు)వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిస్తున్నారు. భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుండి ఆలయానికి పోటెత్తారు. ప్రతి అమావాస్యకు దాతల సహకారంతో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో భాగంగా ప్యాట లక్ష్మీ హన్మంతు కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్యాట లక్ష్మీ హన్మంతు కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ నాగేశ్వరస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు స్వామివారిని దర్శనం చేసుకొని అన్నతీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి దాతలు కాదల్చిన వారు ముందుగానే ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందించి వారి పేర్లను నమోదు చేసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. పట్టణంలో అతి పురాతనమైన ఆలయాలను అభివృద్ధిలో ముందుకు తీసుకొచ్చేందుకు తమవంతుగా ఆలయానికి సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, యువకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస గండం

- అచ్చంపేట పట్టణంలో 20 వార్డులు
- బారస ఐదు మంది కౌన్సిలర్లు కాంగ్రెస్లో చేరిక
- మున్సిపల్ చట్టం 2019 ప్రకారమే అవిశ్వాస తీర్మానం
- జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 12న అవిశ్వాస తీర్మానం
- అచ్చంపేట పట్టణ ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది

నాగర్ కర్నూల్ జిల్లా(ప్రజా జ్యోతి ప్రతినిధి) జూన్6: నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం కై కాంగ్రెస్ కౌన్సిలర్లు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్న నేపథ్యంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్ పై అవిశ్వాస గండం నెలకొంది. ఇదిలా ఉండగా అచ్చంపేట పుర పరిధిలోని 20 వార్డులకు గాను బారాస కౌన్సిలర్లు 13 మంది గెలవగా కాంగ్రెస్ కౌన్సిలర్లు 6 మంది గెలవగా బిజెపి పార్టీ నుంచి ఒక కౌన్సిలర్ అభ్యర్థి 2021 జరిగిన ఎన్నికల్లో గెలవడం జరిగింది. అసెంబ్లీ ఎన్నికల ముందు బారాస కౌన్సిలర్ లావణ్య కాంగ్రెస్ పార్టీలో చేరగా అసెంబ్లీ ఎన్నికల తర్వాత మరో బారాస కౌన్సిలర్ శైలజ విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే వంశీకృష్ణ గెలవడం ద్వారా కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులు ఉత్సాహం పెరిగింది. దీంతో ఈనెల మే 7 తో మూడు సంవత్సరాలు కాలా పరిమితి పూర్తి అవ్వడం ద్వారా జిల్లాస్థాయి కాంగ్రెస్ నాయకులు ఐదు మంది భరోసా కౌన్సిలర్లతో బయట నుంచి కాంగ్రెస్ పార్టీలో చేర్పించడంలో సఫలం అవడం ద్వారా అంతకు ముందు ఎనిమిది మంది సభ్యులు ఉండగా ఐదు మంది కౌన్సిలర్లు చేరడం ద్వారా సంఖ్య 14 చేరడం తో అవిశ్వాస తీర్మానంపై సంతకాలతో కూడిన దరఖాస్తును ఈనెల 25వ తేదీన కలెక్టర్ ఉదయ్ కుమార్ కి అందజేశారు. అచ్చంపేట కమిషనర్ కు కౌన్సిల్ సభ్యులు సంతకాలు చేసిన దరఖాస్తులను విచారణ చేయాలని ఆదేశించడం జరిగింది.

:మున్సిపల్ నూతన చట్టం 2019 ప్రకారమే అవిశ్వాస తీర్మానం

మున్సిపల్ నూతన చట్టం 2019 ప్రకారం మూడు సంవత్సరాల పూర్తి కావడం ద్వారా అవిశ్వాస తీర్మానానికి కాంగ్రెస్ కౌన్సిల్ సభ్యులు ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగించి. 14 మంది కౌన్సిల్ సభ్యులతో కూడిన పత్రాన్ని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ కి అందజేశారు. జూన్ మొదటి వారంలో ఎన్నికల ఫలితాలు వస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలతో బలం మరింత పెరగడం ద్వారా అవిశ్వాసం నెగ్గే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బారాస పార్టీ నుంచి ఐదు మంది కౌన్సిలర్లకుకాంగ్రెస్లో చేరిన వారికి విహారయాత్రాలకు తీసుకెళ్లినట్టు విశ్వసనీయమైన సమాచారం

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 12న అవిశ్వాస తీర్మానం:

జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశాల మేరకు 14 మంది కౌన్సిల్ సభ్యులకు సంతకాలు చేసిన దరఖాస్తులను కలెక్టర్కు పంపించడం జరిగిందని. కలెక్టర్ ఆదేశాల మేరకు అచ్చంపేట పట్టణంలో సంతకాలతో కూడిన దరఖాస్తు పై విచారణ జరిపి కలెక్టర్కు పంపించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్ పేర్కొన్నారు. జూన్ 12వ తేదీన అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సభ్యులతో అవిశ్వాస తీర్మానం నిర్వహించడం జరుగుతుందన్నారు. మెజార్టీ సభ్యులతో కూడిన నివేదికను కలెక్టర్కు పంపించడం జరుగుతుందని ఆయన వివరించారు. కలెక్టర్ నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నూతన చైర్మన్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం జరుగుతుందని అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ శ్యామసుందర్ పేర్కొన్నారు.

:అచ్చంపేట పట్టణ ప్రజల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది:

అచ్చంపేట పట్టణంలోని 20 వార్డులో ఉన్న ప్రజల్లో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ పై సౌమ్యుడు.. వివదరహితుడు పైన జూన్ 12వ తేదీన అవిశ్వాస తీర్మానం పై ప్రజల్లో ఆవేదన వ్యేక్త మవుతున్నది.ఈ ఆవిశ్వస తీర్మాణంతో పట్టణ ప్రజల్లో తీవ్రంగా ఉత్కంఠ నెలకొంది. ఇదిలా ఉండగా పట్టణ ప్రజల్లో కొందరు రాజకీయ విశ్లేషకులు కోరం సభ్యులు అవిశ్వాస తీర్మానానికి సహకరిస్తారా..? లేక ఆరోజు విస్మరిస్తారా..? అనే కోణంలో కూడా రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ జూన్ 12 వరకు వేచి చూడాల్సిందే అని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు

చరితార్థుడు సిఆర్..

-సిపిఐ నేత బాగం

ఖమ్మం జూన్ 6 ప్రజా జ్యోతి. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనేత చంద్ర రాజేశ్వరరావు (సిఆర్) చరితార్థుడని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. తుదిశ్వాస వరకు పేదల అభ్యున్నతి కోసం కృషి చేశాడని కమ్యూనిస్టు పార్టీ -విస్తరణలో ప్రముఖ పాత్ర పోషించాడని ఆయన తెలిపారు. చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతిని పురస్కరించుకుని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచిత పాత్ర పోషించిన సిఆర్ ఉద్యమ చీలిక సమయంలో సేపిఐకి దన్నుగా నిలిచారని జాతీయ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం పని చేశారన్నారు. దేశ వ్యాప్తంగా పేద ప్రజలకు భూమి -దక్కాలని చారిత్రాత్మక భూ పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారని హేమంతరావు తెలిపారు. పాలకులు ఎవరైనా ప్రజల పక్షాన పోరాటాలు నడిపిన చరిత్ర చంద్ర రాజేశ్వరరావు ది అన్నారు. నిస్వార్థపరుడిగా ఖ్యాతిగడించారని, అంకిత భావం కలిగిన కమ్యూనిస్టుగా పేరొందారని ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావాలన్నారు. దేశం ఒక సంక్లిష్ట స్థితిని -ఎదుర్కొంటుందని తెలిపిన హేమంతరావు దేశ ప్రజలు మరోసారి మత రాజకీయాలను తిరస్కరించారని ఆయన తెలిపారు.

అయినా మోడీ, అమితా లాంటి విధ్వంస నాయకులకు తగు సమాధానం చెప్పే రీతిలో ప్రజా పోరాటాల నిర్మాణం జరగాలని హేమంతరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రా బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, రావి శివరామకృష్ణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు గాదె లక్ష్మి నారాయణ, తాటి నిర్మల, పగిడిపల్లి ఏసు, ఇటికాల రామకృష్ణ, మేకల రవి తదితరులు పాల్గొన్నారు.

22 ఏళ్లుగా జాతీయ రహదారి మూసివేత

*దేశంలో ఎక్కడా ఇలా జాతీయ రహదారి మూయలేదు
*మావోయిస్టుల సాకుతో జాతీయ రహదారిపై పోలీసుల భారీ కేడ్లు
*పట్టించుకోని జాతీయ రహదారుల శాఖ అధికారులు
*చుట్టూ తిరిగి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న వాహనదారులు అయినా చలించని పోలీస్ శాఖ

ఏటూరు నాగారం జూన్ 6 (ప్రజా జ్యోతి): హైదరాబాదు నుంచి ఛత్తీస్గడ్ లోని భూపాలపట్నం వరకు వేసిన జాతీయ రహదారి 163 పై ఎటునాగారంలోని పోలీస్ స్టేషన్ ముందు దాదాపు 300 మీటర్ల మేర భారికేడ్లు వేసి వాహనాలను అనుమతించడం లేదు. ఇలా జాతీయ రహదారిని దాదాపు 22 ఏళ్లుగా మూసివేసి పోలీస్ శాఖ అవసరాలకు వాడుకుంటున్న పట్టించుకునే వారు లేకుండా పోయారు. దీంతో ఈ రహదారి మీద వెళ్లే వాహనదారులు ఐటిడిఏ క్యాంప్ ఆఫీస్ చుట్టూ నాలుగు మూలలు తిరిగి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్ల తరబడి జాతీయ రహదారిని మూసివేసిన కూడా అ టు కేంద్ర ప్రభుత్వం ఇటు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు.ఇలా ఈ జాతీయ రహదారిపై గతంలో కూడా పస్ర ,ములుగు, తాడ్వాయి తదితర ప్రాంతాల్లో అడ్డంకులు ఉండేవి. మావోయిస్టుల ప్రాబల్యం తగ్గడంతో అక్కడ రహదారుల మీద భారీకేడ్ల ను తొలగించారు కానీ ఎటురు నాగరంలో మాత్రం ఇంకా అలాగే ఉంచారు. 2002లో ఎటురు నాగారం పోలీస్ స్టేషన్ మీద మావోయిస్టులు దాడి చేయడంతో అప్పుడు పలువురు ప్రాణాలు వదిలారు అప్పటి నుంచి ఇలా రహదారిని బ్లాక్ చేసి ఉంచారు. ఇలా జాతీయ రహదారిని బ్లాక్ చేయడం వలన పలుసార్లు ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి మూడు నెలల క్రితం ఇదే బారికేడుకు ఒక వ్యక్తి తగిలి ప్రాణాలు కోల్పోయాడు.ఎటురునాగారం సబ్ డివిజన్ కావడంతో ఇక్కడి నుంచి రవాణా పరంగా వాహనాల సంఖ్య పెరిగింది.ఇటు చత్తీస్గడ్ వాజేడు వెంకటాపురం వైపు నుంచి కూడా ఇటు నగరం మీదుగానే హైదరాబాద్ వరంగల్ వెళుతున్నారు దీంతో వందలాది వాహనాలు రోడ్లమీద నిత్యం కనిపిస్తున్నాయి ఇలా పోలీస్ స్టేషన్ ముందు రహదారి మూసి వేయడంతో తిరిగి వెళ్లడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇది సింగిల్ రోడ్డు కావడంతో ట్రాఫిక్ జామ్ తరచు అవుతోంది ప్రతిరోజు వాహనాలు నిలిచిపోయి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు అయినప్పటికీ జాతీయ రహదారుల శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు.

తెలంగాణలో తగ్గిన మావోయిస్టుల ప్రాబల్యం...

దాదాపు 10 ఏళ్ల నుంచి తెలంగాణలో మావోయిస్టుల ప్రాబల్యం చాలావరకు తగ్గింది చిన్నాచితక ఘటనలు తప్ప మావోయిస్టులు పెద్దగా ఉనికిని చాటుకోలేకపోతున్నారు .పక్కనే ఉన్న చతిస్గడ్ లో మాత్రం వారి హింస కొనసాగుతోంది. మన రాష్ట్ర సరిహద్దులో ఉండడంతో పోలీస్ శాఖ నిత్యం కూంబింగులు చేస్తూ అప్రమత్తంగా వున్నారు. అయినప్పటికీ ఎటురు నాగారంలో మాత్రం పోలీస్ స్టేషన్ ముందు భారీకేడ్లను తొలగించడం లేదు. పాత తుపాకులగూడెం రోడ్డు కూడా మూసి వేశారు. అప్పటి మావోయిస్టు దాడిలో అటవీ శాఖకు చెందిన అధికారి కూడా మృతి చెందాడు.

జాతీయ రహదారి విస్తరణకు అడ్డంకులు

ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి మూసివేయడంతో జాతీయ రహదారిని నాలుగు లైన్లు గా విస్తరించడానికి సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవడం లేదు ఇప్పటికే రవాణా పరంగా వాహనాలు పెరగడంతో ఈరోజు జాతీయ రహదారి విస్తీర్ణం సరిపోవడం లేదు. ఇటు అటవీశాఖ చెక్పోస్ట్ నుంచి వై జంక్షన్ వరకు జాతీయ రహదారిని వెడల్పు చేయాల్సిన అవసరం ఉంది దీనికి అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు కానీ ఈ పోలీస్ స్టేషన్ ముందు జాతీయ రహదారి మూసి వేయడంతో పనులు మొదలు పెట్టడం లేదు. దేశంలో ఇక్కడ కూడా జాతీయ రహదారిని ఇలా మూసివేసిన సందర్భాలు లేవు అలాంటిది ఇక్కడ మాత్రం ఎన్ని సంవత్సరాలు మూసివేసి ఉన్న పట్టించుకోవడం లేదంటే అధికారుల పనితీరు అర్థం అవుతుంది.

పోలీస్ శాఖ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు ఈ సమస్యను పరిష్కరించడానికి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నది ప్రతిరోజు ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో ఇటు పక్కనే ఉన్న ఐటీడీఏ పీవో గాని పోలీస్ శాఖ ఉన్నతాధికారులు గాని సమస్యలను తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు. పోలీసులు తమ భద్రత పేరుతో ఇలా జాతీయ రహదారిని బ్లాక్ చేయడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు ట్రాఫిక్ సమస్యలు కూడా వస్తున్నాయి అందువల్ల ఈ భారీకేడ్ల ను తొలగించి ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు.

ఎటురు నాగారం నుంచి వరంగల్ వెళ్లాలన్న భద్రాచలం సైడ్ వెళ్లా లన్న ఒకటే రహదారి ప్రస్తుతం ఉంది అందరూ ఇదే రహదా రులు రావడం వలన అటు వెళ్లే వాళ్ళు ఇటు వెళ్లే వాళ్ళు ఇ బ్బందులు పడుతున్నారు వరంగల్ వైపు వెళ్లే వాళ్లని పోలీస్ స్టేషన్ ముందుగా గతంలో లాగా పంపించేలా చర్యలు తీసుకో వాలి. ఇటు భద్రాచలం వైపు వెళ్లే వాళ్ళని ఐటిడిఏపీఓ క్యాంప్ ఆఫీసు వైపు వెళ్లేలా ట్రాఫిక్కు క్రమబద్ధీకరించాలి అప్పుడు ఇలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా వెళ్తారు.

మన ఊరు - మనబడి

* ప్రైవేటు పాఠశాలల్లో చదువు కొనకండి, ప్రభుత్వ పాఠశాలల్లో చదివించండి
* మండల నోడల్ ఆఫీసర్ జి లింగారెడ్డి

పర్వతగిరి,జూన్ 06 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ జి లింగారెడ్డి ప్రారంభించారు. మండల కేంద్రంలో గల జడ్.పి.హెచ్.ఎస్, పి. ఎస్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలల ఉపాధ్యాయులు అందరూ కలిసి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు మించిన సదుపాయాలు ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని అన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, సకల సౌకర్యాలు , ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు బుక్కులు, యూనిఫామ్, లభిస్తాయి అన్నారు. కావున ప్రజలు పిల్లల చదువుల పట్ల శ్రద్ధగా ఆలోచించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రధాన ఉపాధ్యాయులు పాక రమేష్ బాబు, నజియా సల్మా, కుబ్రా మేడం, ఎఎపిసి చైర్మన్ బొట్ల గీత, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి వ్యాపారస్తుడు ట్రేడ్ లైసెన్స్ ను విధిగా పొందాలని

- పర్వతగిరి ఎంపీడీఓ శంకర్

పర్వతగిరి,జూన్ 06 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలో గల గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గురువారం ట్రేడ్ లైసెన్సులను వ్యాపారస్తులకు ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపారస్తులు ప్రతి ఏటా ట్రేడ్ లైసెన్స్ తీసుకుని తమ తమ వ్యాపారాలు కొనసాగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, గ్రామ పంచాయతీ సెక్రటరీ రఘు, సిబ్బంది కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఈటెల రాజేందర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి

సంగెం,జూన్06(ప్రజాజ్యోతి): భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు మల్కాజీగిరి నియోజకవర్గ పార్లమెంట్ సభ్యులుగా ఈటెల రాజేందర్ ఎన్నికైన శుభ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుజురాబాద్ నియోజకవర్గ ప్రబారి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తేలియజేసి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రబారి గట్టికోప్పుల రాంబాబు,భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్, కాగితాల సాయికుమార్,బాదవత్ రాజన్,నన్నెబోయిన శ్రీనివాస్,నాతి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి నాయకులను పరామర్శించిన జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవి కుమార్

వరంగల్ జూన్06(ప్రజాజ్యోతి): వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్ బిజెపి సినియర్ నాయకులు చీలువేరు రాజేందర్ సతీమణి శ్రీలత,28వ డివిజన్ బిజెపి నాయకులు జల్లిపల్లీ మురళి తల్లి అంజలీదేవి ఇటీవల అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న గంట గురువారం వారి గృహాలకు వెళ్లి పరామర్శించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారితో పాటు బిజెపి డివిజన్ అధ్యక్షులు ముద్దసాని కృష్ణ, బిజెపి నాయకులు పాల్గొన్నారు

ఘనంగా యంపీ బలరాం నాయక్ జన్మదిన వేడుకలు

కేసముద్రం, జూన్ 06(ప్రజా జ్యోతి): కేసముద్రం పట్టణంలో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ 59వ జన్మదిన వేడుకలను పట్టణ అధ్యక్షులు రావుల మురళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు పాల్గొని బాణసంచా పేల్చి,కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అల్లం నాగేశ్వర్ రావు మాట్లాడుతూ బలరాం నాయక్ భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపి, యంపీ బలరాం నాయక్ భవిష్యత్తు లో మరిన్ని పదవులు చేపట్టి, ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దస్రు నాయక్, సిహెచ్ వసంతరావు, వోలం రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎండీ అయుబ్ ఖాన్, వెలిశాల కమల్,ముజ్జ షేక్, ఎండీ నవాజ్ అహ్మద్, ఎండీ రషీద్ ఖాన్, ఎండీ తజోద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనం పరిసరాల పరిశుభ్రతే సర్వరోగ నివారని...

- అపరిశుభ్రత ఏర్పడితే ఈగలు, దోమలకు నిలయమై పలు రకాల వ్యాధులతో అనారోగ్యం ....
- పల్లెలు ఆకుపచ్చ రంగు పులుముకుని ఉండడానికి గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలి..
- ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలి లేనివారు దరఖాస్తు చేస్తే ప్రభుత్వం ప్రోత్సాహంగా 6000 రూపాయలు....
- పర్వతగిరి మండల ఎంపీడీవో మాలోతు శంకర్

పర్వతగిరి, జూన్ 06 (ప్రజా జ్యోతి): మండలం లోని నారాయణపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పచ్చదనం పరిశుభ్రత వారోత్సవాలలో భాగంగా గురువారం రోజు ఇంకుడు గుంతల ఇంటింటి సర్వే, ప్రజలకు అవగాహన కార్యక్రమంలో పర్వతగిరి మండల ఎంపీడీవో మాలోతు శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలని లేనివారు దరఖాస్తు చేస్తే ప్రభుత్వం ప్రోత్సాహంగా 6000 రూపాయలను ఇంకుడు గుంత నిర్మాణానికి ఇస్తుందన్నారు. ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకుడు గుంతల నిర్మాణాలవల్ల నీటి వృధాను అరికట్టి భూగర్భ జల నీటిమట్టాలు పెరుగుతాయన్నారు. నీరు వృధాగా వెళితే అపరిశుభ్ర పరిస్థితి ఏర్పడి ఈగలు, దోమలకు, నిలయమై పలు రకాల వ్యాధుల బారిన పడి అనారోగ్యంతో ఆసుపత్రులకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడుతుందని సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణం అత్యంత అవసరంగా భావించి నిర్మించుకొని పచ్చదనంతో పరిసరాల స్వచ్ఛ గాలి ని పీలుస్తూ పరిసరాల పరిశుభ్రతే సర్వరోగ నివారనిగా పల్లెలు ఆకుపచ్చ రంగు పులుముకుని ఉండడానికి గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీ పాక శ్రీనివాసులు,పి ఎస్ చిరంజీవి, స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

పర్వతగిరి మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవ రెడ్డి

పర్వతగిరి,జూన్ 06 (ప్రజా జ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో నే నాణ్యమైన విద్య అందుతుందని పర్వతగిరి మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవ రెడ్డి అన్నారు. మండలంలో ప్రారంభించబడిన బడిబాట కార్యక్రమంలో పాల్గొని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా పాఠశాలల్లో నిర్వహించబడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలకు పంపిణీ చేయబడుతున్న ఉచిత పాఠ్యపుస్తకాలను ఏకరూప దుస్తులను (యునిఫార్మ్స్) ను ఆయన చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య ఉచితంగా అందించబడుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. మండల ఎంపీడీవో మాలోత్ శంకర్ మండల నోడల్ ఆఫీసర్ గాయపు లింగారెడ్డి లు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలు ప్రారంభించే నాటికి పాఠ్యపుస్తకాలు, యునిఫార్మ్స్ అన్ని పాఠశాలల్లో అందుబాటులో ఉంటాయని నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్, ఐకెపి ఏ పి ఎం కృష్ణమూర్తి, పర్వతగిరి, కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు పాక రమేష్ బాబు , భిక్షపతి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎమ్మార్సి, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం మున్సిపాలిటీ వద్దు..

* ప్రజలపై పన్నులు భారం తప్ప ప్రయోజనం లేదు
* ఉపాధి పనులు కోల్పోతాం
* డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మున్సిపాలిటీల్లో ఇబ్బందులు పడుతున్న జనం
* తెలంగాణ వాచ్ డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న
* ఉపాధి కూలీల డిమాండ్

కేసముద్రం, జూన్ 06(ప్రజా జ్యోతి): కేసముద్రం మేజర్ గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మార్చవద్దని తెలంగాణ వాచ్ డాగ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న డిమాండ్ చేశారు. కేసముద్రంలో గురువారం ఉపాధి హామీ కూలీలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వాచ్ డాకు వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్యాల వీరన్న మాట్లాడుతూ కేసముద్రాన్ని మున్సిపాలిటీ చేయడం వల్ల వచ్చే ప్రయోజనం ఏమీ లేదని అన్నారు. ప్రజల అభిప్రాయాన్ని సేకరించకుండా కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం కేసముద్రాన్ని మున్సిపాలిటీ చేయాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. మున్సిపాలిటీ చేయడం ద్వారా వందల మంది కూలీలకు ఉపాధి హామీ పథకం దూరమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఇప్పుడున్న ఇంటి పన్నులు పది రెట్లు పెంచి వసూలు చేస్తారని అన్నారు. జిల్లాలో ఇప్పటికే డోర్నకల్, మరిపెడ, తొర్రూరు మున్సిపాలిటీలు నిధులు లేక కొట్టుమిట్టాడుతున్నాయని అన్నారు. ఇప్పటికే ఆయా మున్సిపాలిటీలను కూడా రద్దు చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారనే విషయాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలని కోరారు. మున్సిపాలిటీ చేయడం వల్ల ఇంటి నిర్మాణ అనుమతులకు ఇబ్బందులు ఏర్పడతాయని తెలిపారు. ఈ మేరకు ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి మునిసిపాలిటీపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగం వెంకటేశ్వర్లు, బాణాల రఘు, హరిదాసు వేణుగోపాల్, శ్రీనివాస్, తడువాయి ఐలయ్య, బేతు సుధాకర్, చంద్రమ్మ, ఎల్లమ్మ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజు కేసముద్రంలో సత్తిరెడ్డికి నివాళి

కేసముద్రం, జూన్ 06(ప్రజా జ్యోతి): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేసముద్రంలో స్వర్గీయ వేముల సత్తిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.మహబూబాబాద్ జిల్లా కేసముద్రం విలేజ్ గ్రామానికి చెందిన వేముల శ్రీనివాస్ రెడ్డి ఎంపీ రవిచంద్రకు సన్నిహితులు,ఆయన తండ్రి సత్తిరెడ్డి అనారోగ్యానికి గురై ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు తన పెద్దన్న కిషన్, కుమారుడు నాగరాజు, సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్,వేం రామచంద్రారెడ్డి,వేం యాకూబ్ రెడ్డి,జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులతో కలిసి గురువారం మధ్యాహ్నం కేసముద్రంలోని శ్రీనివాస్ రెడ్డి ఇంటికెళ్లి సత్తిరెడ్డి చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలిఘటించారు. శ్రీనివాస్ రెడ్డి,ఆయన మాతృమూర్తి శకుంతల,అక్క కొప్పుల రమ, మేనమామ సంకు యాకుబ్ రెడ్డి, కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు, ప్రగాఢ సానుభూతి తెలిపారు. సత్తిరెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

నూతన భవనం నిర్మాణం చేపట్టాలి

తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్.

కాళేశ్వరం జూన్06(ప్రజాజ్యోతి): నూతన భవనం నిర్మాణం చేపట్టాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలలు ప్రోగ్రాం లో భాగంగా జిల్లాలో మరమ్మత్తులు చేస్తున్న నేపథ్యంలో ఈరోజు మహాదేవపూర్ మండలంలోని భీరా సాగర్ ప్రాథమిక పాఠశాలను తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం సందర్శించి వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాల కిందట నిర్మాణం చేసినటువంటి ప్రాథమిక పాఠశాల పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, అది ఎప్పుడు కూలిపోతదో తెలివైనటువంటి పరిస్థితుల్లో ఉందని అందులో విద్యాబోధన చేసినట్లయితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని, అట్లాంటి స్కూల్ బిల్డింగులను మొత్తం కూల్చివేసి కొత్త నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా వాటికే మరమ్మత్తులు చేయడం మూలంగా ఉపయోగం లేదని వారన్నారు, ఆ బిల్డింగ్ కు నిర్మాణం చేపట్టినప్పుడు పిల్లర్లు కూడా వేయలేదని, నాసిరకంగా నిర్మించారని వేసినటువంటి స్లాపు పెచ్చులూడి వర్షం నీరు లోపలికి ఊరుస్తుందని వారన్నారు, మరమ్మత్తుల పనులు మొదలుపెట్టకముందే సంబంధిత అధికారులు సందర్శించి పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మేకల రాజు మరియు సంఘం నాయకులు గుంటి లక్ష్మణ్ మహేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుంది

-అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీచైర్మన్ హసీనా

కేసముద్రం, జూన్ 06(ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కా ర్యక్రమాన్ని కేసముద్రం మండలంలోని అర్పణపల్లి ప్రాథమికోన్నత పాఠశాల లో గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఏ.ఏ.పి.సి చైర్మన్ మరియు గ్రామైక్య సంఘాల వి.ఓ.ఏ లు మరియ అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు మరియు ఉపాధ్యాయులు కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఏ.పి.సి.చైర్మన్ మొహమ్మద్ హసీనా మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాల లొనే నాణ్యమైన విద్య అందుతుందని, గ్రామంలో ని తల్లిదండ్రులు అందరూ ప్రభుత్వ పాఠశాల లో నే విద్యార్థులు చేర్పించాలని అన్నారు. స్వయం సహాయక గ్రూప్ ల సభ్యులు అందరూ విద్యార్థులను చేర్పించుటకు కృషి చేయాలని అన్నారు. అనంతరం మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామంలో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎన్. నర్సింహారాజు, పంచాయతీ సెక్రెటరీ ప్రవీణ్, వి.ఓ.ఏ లు లావణ్య, హరిణి మరియు రాజమణి అంగన్వాడీ టీచర్లు రేణుక మరియు ఆశా కార్యకర్తలు ,టీచర్లు వినోద్, నరసింహ స్వామి, శ్రీను ,కరుణ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రక్షణ లేని విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్... పొంచి ఉన్న ప్రమాదం

తుంగతుర్తి జూన్ 6 (ప్రజాజ్యోతి)
రక్షణ కంచలేని ట్రాన్స్ ఫార్మర్ తో ప్రమాదం పొంచి ఉంది. తుంగతుర్తి మండలంలోని వెంపటి గ్రామంలో పెద్ద చెరువు కట్టకింద రావుల పెల్లికి వెళ్లే రహదారిలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ రోడ్డుకు ఆనుకొని తక్కువ ఎత్తులో

ఉండడంతో పశువులకు, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. తుంగతుర్తి నుండి గొట్టిపర్తి, రావులపెల్లి తదితర గ్రామాలకు వెళ్లేందుకు ప్రయాణికులు నిత్యం ప్రయాణిస్తుంటారని ఆకస్మికంగా వాహనాలు అదుపుతప్పితే ట్రాన్స్ ఫార్మర్ ను ఢీకొట్టే అవకాశం ఉంది. కావున విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఎలాంటి ప్రాణ నష్టం జరగక ముందే ట్రాన్స్ ఫార్మర్ కు బలమైన కంచె ఏర్పాటు చేయాలని, గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

ఆశా కార్యకర్తల సమీక్ష సమావేశం

తుంగతుర్తి జూన్ 6 (ప్రజా జ్యోతి)
తుంగతుర్తి మండలం రావులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వెంపటి గ్రామంలో వైద్యుల ఆధ్వర్యంలో గురువారం ఆశా కార్యకర్తల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ

%ూ% ఆశా కార్యకర్తలు వారివారి ఏరియా పరిధిలో ప్రభుత్వ ఆరోగ్య పథకాలు ఆరోగ్య సేవలు గురించి ఆరోగ్యశ్రీ, తదితర వాటి గురించి గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఆశా కార్యకర్తల పరిధిలో క్షయ రోగులు, కుష్టురోగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులున్నవారిని గుర్తించి వైద్యశాలకు తీసుకొనిరావాలని తెలిపారు. గర్భిణీలు నెలవారి టీకాలు వేయించుకుంటున్నారా లేదా మందులు తీసుకుంటున్నారా అని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సురేష్ కుమార్, సబ్ యూనిట్ ఆఫీసర్ నరసయ్య, హెచ్ ఈ ఓ లు సముద్రాల సూరి, రవికుమార్, సైదమ్మ, జానకమ్మ, ఖాజాబీ, యాదగిరి, గాజుల సోమయ్య, చారి, నాగరాజు, నవీన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత కార్పొరేట్ విద్యకు ఎంపికైన నిడమనూరు మోడల్ స్కూల్ విద్యార్థులు

నిడమనూరు,జూన్ 06(ప్రజాజ్యోతి) :నిడమనూరు మండల కేంద్రంలోని

మోడల్ స్కూల్ లో 2023-24 సంవత్సరానికి పదోతరగతి పూర్తి చేసుకున్న నలుగురు విద్యార్థినులు ప్రభుత్వం అందించే కార్పొరేట్ కాలేజ్ లో ఉచిత విద్య పథకానికి ఎంపికైయ్యారు. వీరికి రెండు ఏండ్ల ఇంటర్ విద్య,ఎంసెట్/నీట్ కోచింగ్ తో పాటు ఉచిత హాస్టల్ సౌకర్యం అందించనున్నారు. వీరిలో సపావత్ హారిక , మహ్మద్ సమ్రీన్ లు హైదరాబాద్ లోని శ్రీ చైతన్య కళాశాలకు , ఇంద్రవల్లి శృతి, చిత్రం మానస నల్గొండలోని గీతాంజలి కళాశాలకు ఎంపికైయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్ రంజిత ,అధ్యాపకులు, తదితరులు అభినందించారు.

హైదరాబాద్ ఓయూ కళాశాలలో బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలు

ఆలేరు, జూన్ 6, (ప్రజాజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జన్మదినం పురస్కరించుకొని హైదరాబాద్ ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల ఆవరణలో కురుమ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు కురుమ, కురుమ యువ చైతన్య సమితి అధ్యక్షుడు గొరిగే నరసింహ మాట్లాడుతూ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, కురుమ సామాజిక వర్గానికి చెందిన ఏకైక ఎమ్మెల్యే అయిన బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు కంకాల ఎలేందర్, ఓయూ జేఏసీ నాయకులు, కురుమ యువ చైతన్య సమితి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రూప్ వన్ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ జెండగే

భువనగిరి జూన్ 6(ప్రజాజ్యోతి)
గ్రూప్-1 పరీక్ష నిర్వహణను పక్కాగా నిర్వహించాలి, నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలనిజిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. గురువారం నాడు

కలెక్టరేటు సమావేశ మందిరంలో ఛీఫ్ సూపరిటెండెంట్లు,డిపార్టు మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు,ఐడెంటి ఫికేషన్ ఆఫీసర్స్,బయో మెట్రిక్ ఆఫీసర్లకు గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. %ుత్రూజ% ద్వారా ఈనెల 9 వ తేదీన నిర్వహించ బడుతున్న గ్రూప్ -1పరీక్ష ఏర్పాట్లు పక్కాగా నిర్వహిం చాలని,పరీక్ష వ్రాసే అభ్య ర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలని ఆదేశించారు.ఛీఫ్ సూపరిం టెండెంట్లు,పరీక్ష నిర్వహణను చేపట్టాలని, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు కేంద్రాలలో సీటింగ్ అరేంజ్మెంట్,వసతులు పరిశీ లించాలని,ఆడ మగ అభ్యర్థులకు విడివిడిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలని, ఇతరులను అనుమతించ వద్దని,ఫ్లయింగ్ స్క్వాడ్స్ యాక్షన్ ప్లాన్ కార్యాచరణతో పరీక్షాల కేంద్రాలను పరిశీలిం చాలని,పరీక్ష రోజున ప్రతి సెంటర్ మూడు సార్లు పరిశీలించాలని,ఐడెంటి ఫికేషన్ ఆఫీసర్లు అభ్యర్థుల ఐడి కార్డులతో హాల్ టిక్కెట్లను పరిశీలించాలని,పరీక్షా కేంద్రాలలో ఎవరికీ మొబైల్ ఫోన్లకు,అనుమతి లేదని, ఒక చీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రము ఎమర్జెన్సీ కోసం అనుమతి ఉందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పరీక్ష వ్రాసే అభ్యర్థులు కొన్ని సూచనలు,జాగ్రత్తలు పాటించాలని తెలియచేస్తూ కోరుతూ.ఈ నెల 9 వ తేదిన జరిగే గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఉదయము 10.30 గంటల నుండి మద్యాహ్నం 01.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, సుమారు 3349 అభ్యర్థులు హాజరగుతున్నారని తెలిపారు. లిపరీక్ష కేంద్రాల గురించి, హాల్ టికెట్ డౌన్ లోడ్ గురించి జిల్లా స్థాయి హెల్ప్ లైన్ నెం. 8331997006, 8331997037 సంప్రదించవచ్చునని సూచించారు. హాల్ టికెట్ ను **http://www.tspsc. gov.in** వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని, హాల్ టికెట్ ను %ూ%4 పేపర్ నందు ప్రింట్ తీసుకోవాలని తెలిపారు. హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను గమ్‌తో అతికించాలని,అభ్యర్థులు పరీక్షహాలుకు హాల్ టికెట్ తో పాటుగా ఆధార్ కార్డు,పాస్ పోర్ట్,పాన్ కార్డ్, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి మరియు బ్లూ / బ్లాక్ బాల్ పాయింట్ పెన్ ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని, ఒకవేళ హాల్ టికెట్ లో ఫోటో సరిగా ముద్రణ కాకపోయినా, లేదా కనిపించనట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి/ అభ్యర్థి చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరిం చబడిన మూడు (3) పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను,అండర్ టేకింగ్ ఫామ్ (టి ఎస్ పి ఎస్సి) వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో) తో పాటుగా తీసుకురావాలి.అట్టి ఫోటోలు, అండర్‌టేకింగ్ ఫామ్ ను పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమతిం చబడతారని,లేనట్లయితే అభ్యర్థిని పరీక్ష హాల్ లోకి అనుమతించబడరని తెలిపారు.అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళేందుకు,అనుమతించ బడరని,పరీక్ష హాలును వదలి వెళ్ళే ముందు,అభ్యర్థి ఒ ఏం ఆర్ ఆన్సర్ షీట్ ను ఇన్విజిలేటర్‌కు అందజే యాలని,బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు అనుమతిం చబడరని,అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్ ను ఇవ్వకపోతే వారి ఒ ఎం ఆర్ ఆన్సర్ షీట్ మూల్యాంకనం చేయబడదని తెలిపారు.

చేతులకు మెహంది, టాటూలతో పరీక్షకు వెళ్లకూ డదని,ఒకవేళ ఉంటే బయో మెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపో వచ్చునని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు షూస్,సాక్స్ ధరించరాదని, కేవలం చెప్పులు మాత్రమే ధరించాలని,పరీక్ష కేంద్రము లోనికి ప్రవేశించడానికి ఉదయము 09.00 గంటల నుండి 10.00 గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10.00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైననూ పరీక్ష హాలు లోనికి అనుమతించబడరని, పరీక్ష కేంద్రము మెయిన్ గేట్ ఉ.10.00 గం.లకు మూసివే యబడుతుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థికి ఒకవేళ చేతులు లేకపోతే సహాయకులు కావాలి అని ముందుగానే దరఖాస్తు చేసినవారికి మాత్రమే పరీక్ష కేంద్రము వారు స్క్రైబ్ ను ఇస్తారని,అనుమతి లేకుండా ఎవరూ సహాయకులను తీసుకు రాకూడదని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలని కోరారు.పరీక్ష కేంద్రము లోకి వాటర్ బాటిల్ అనుమతించరనిపరీక్ష కేంద్రం వారే త్రాగు నీటి సౌకర్యము కల్పిస్తారని,పరీక్ష కేంద్రము లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు,మొబైలు,ఫోన్ లు కాలిక్యు లేటర్లు,చేతి గడియా రాలు హాండ్ బ్యాగ్ లు, బ్లూటూత్ డివైస్ లు,పెన్ డ్రైవ్ లు రైటింగ్ ప్యాడ్ లు,తెల్ల కాగితాలు అనుమ తించబడవని,పరీక్ష కేంద్రము వద్ద వస్తువులు భద్రపర చడానికి కమిషన్ ఎలాంటి క్లోక్ రూమ్/స్టోరేజీ సౌకర్యం కల్పించలేదని,కాబట్టి అభ్యర్థులు ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు. పరీక్ష వ్రాసే అభ్యర్థులసౌలభ్యం కోసం,సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబ డుతుందని,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ సూచనలు పాటించాలని కోరారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారా యణ రెడ్డి,రీజనల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ బాలాజీ, వ్యవసాయ శాఖ ఏడి నీలిమ, అధికారులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పంచాయతీ కార్యదర్శి చందా నాగేంద్ర

ప్రజా జ్యోతి పేపర్ లో వచ్చిన వార్తపై స్పందన

"పేద వృద్ధురాలికి సహాయం చేయండి మహాప్రభు" వార్తకు స్పందించిన పంచాయతీ కార్యదర్శి

హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు

చింతపల్లి, జూన్ 06 (ప్రజాజ్యోతి):
తీర్మాలపురం పంచాయతీ కార్యదర్శి చంద.నాగేంద్ర మరోసారి మానవత్వం చాటుకున్నారు.తీర్మాలపురం గ్రామానికి చెందిన చెట్టిపల్లి ముత్తమ్మ అనే వృద్ధురాలి పరిస్థితి చూసి చలించారు. కూడు,గూడు, గుడ్డ లేని వృద్ధురాలిని చూసి ఏదో ఒకటి సహాయం చేయాలని కంకణం కట్టుకున్నారు. దీంతో కార్యదర్శి నాగేంద్ర తన 10 వ తరగతి స్నేహితులకు ఈ సమస్యపై సమాచారం ఇవ్వడంతో తలో చేయివేసి 10 వేల రూపాయలు జమచేశారు. రెండు వేలతో వంట సామగ్రి, 8000 రూపాయలు వృద్ధురాలికి సహాయం అందించారు,దీంతో గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి రిక్కల నాగేంద్రను అభినందించారు.వృద్ధురాలి ఇల్లు కమ్మల గుడిసె పూర్తిగా వర్షానికి దెబ్బతినడంతో ఇంట్లో పడుకునే పరిస్థితి కూడా లేదు.ఉండటానికి చిన్న రూము నిర్మాణానికి దాదాపు 40 వేల నుండి 50 వేలు రూపాయలు ఖర్చు అయ్యే అవకాశం ఉంది. కావున పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన 8000 వేళకు తోడుగా ఇంకెవరైన ప్రజాప్రతినిధులైన ప్రభుత్వం అయిన ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.సమాచారం తెలుసుకున్న ఎంపీడీఓ సి.సుజాత తీర్మాలపురం గ్రామానికి వచ్చి వృద్ధురాలి ముత్తమ్మ సమస్య అడిగి తెలుసుకున్నారు.

పశువుల పేడ, పచ్చి రొట్టె ఎరువుతో పంట దిగుబడి పెరుగుతుంది

సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ సూచన

సంస్థాన్ నారాయణపురం, జూన్ 06, (ప్రజాజ్యోతి) :
పంట పొలాల్లో పశువుల పేడ, పచ్చి రొట్టె ఎరువుల వాడకం వలన పంటల దిగుబడి పెరుగుతుందని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ గొల్లపల్లి రత్నాకర్ అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలోని వావిళ్ళపల్లి వ్యవసాయ క్లస్టర్ లో గురువారం గిరిజన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి భూసార పరీక్ష మినీ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రైతులు

తమ నేల లోని పోషకాలను బట్టి పంటలు వేయాలన్నారు. ఈ పంటలు అధిక దిగుబడి రావాలంటే పశువుల పేడ, పచ్చి రొట్టె ఎరువులు అధికంగా వాడాలని తెలిపారు. జీవ ఎరువులు, పంట మార్పిడి విధానం ,చెరువు మట్టి వాడకం వంటి పద్ధతులు కూడా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సైంటిస్టు అనిల్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఎంపీటీసీ జంగయ్య, ఏ ఈ ఓ లు నవీన్, పరశు రాములు, అరుణ, శివ, శశిబిందు, స్వప్నిక, రైతులు పాల్గొన్నారు.

దుర్గాదేవి వార్షికోత్సవ పత్రిక ఆవిష్కరణ.

ఆలేరు, జూన్ 6, (ప్రజాజ్యోతి):
ఆలేరు పట్టణంలో వెలసిన కనకదుర్గాదేవి తొమ్మిదవ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం ఆలయ ట్రస్టు సభ్యులు ఆధ్వర్యంలో వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి

శంకరయ్య ఆవిష్కరించారు. ఈనెల 15న గణపతి పూజ, పుణ్యవచనంతో మొదలైన ఉత్సవాలు 16న అమ్మవారికి ప్రత్యేక పూజలు, 17న గ్రామ ప్రజలు అమ్మవారికి బోనాలు సమర్పించుట, 18న వనభోజనాలతో ఉత్సవాలు ముగియనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ కొలుపుల హరినాథ్ తెలిపారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆలయ పూజారి రంగన్న, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్, కౌన్సిలర్ భేతి రాములు, సంగు భూపతి, బిజెపి జిల్లా నాయకుడు తునికి దశరథ, బింగి నరసింహులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కుంభం

భువనగిరి,జూన్ 6(ప్రజాజ్యోతి):
బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ,విప్ బీర్ల ఐలయ్య జన్మదినం సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి,భువనగిరి ఎంపీ చామల కిరన్ కుమార్ రెడ్డి నల్లగొండ గద్దర్ తో కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి, నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలబడే బీర్ల ఐలయ్య ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో సదా వర్ధిల్లాలని ఇటువంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు మంచి సేవలు అందించాలని కొనియాడారు.

ఈ కార్యక్రమం లో మహిళా జిల్లా అధ్యక్షు రాలు నీలం పద్మ, భువనగిరి మహిళా అధ్యక్షురాలు కాళ్ళ స్వాతి బెండ శ్రీకాంత్,ఆలేరు పట్టణ అధ్యక్షులు,ఏజాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు వాలీబాలు బహుకరణ

ఉచిత శిక్షణ శిబిరాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

కోదాడ టౌన్ జూన్ 6 (ప్రజా జ్యోతి):
కోదాడలో ఉచితంగా జిల్లా బాలురు ఉన్నత పాఠశాలలో ఉచిత వాలీబాల్ శిక్షణ శిబిరానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి షేక్ ఆదాం రెండు వాలీబాల్ ల్లు బహూకరించారు. విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని,

క్రీడాకారులు ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విశిక్షణ శిబిరం ప్రోహదపడుతుందని ప్రతి ఒక్కరు ఈ క్రీడా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా తప్పనిసరిగా తన వంతు కృషి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ అసిస్టెంట్ మేనేజర్ చెరుకు అశోక్,మంద శ్రీనివాసరావు, రామిశెట్టి రంగారావు,న్యాయవాది ఈదుల కృష్ణయ్య, అలెక్స్, పాముల భాస్కర్, నాయుడు, , చీముల వెంకటేశ్వర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

ఆలేరు, జూన్ 6, (ప్రజాజ్యోతి):
ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుట్టినరోజు పురస్కరించుకొని గురువారం ఆలేరు పట్టణంలో కాంగ్రెస్

పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందిరా కాంగ్రెస్ భవనంలో కేక్ కట్ చేసిన పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ ప్రభుత్వ ఆసుపత్రిలో, బుడగ జంగాల కాలనీ కేక్ కట్ చేసిన అనంతరం కాలనీ వాసులకు పండ్లు పంపిణీ చేశారు.
ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని, ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు అందజేతలో బీర్ల ఐలయ్య అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని, ఆయనకు ప్రజల మద్దతు ఉందని అన్నారు.

జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ సన్మానించిన పార్టీ మండల నాయకులు

కామారెడ్డి జిల్లా దోమకొండ, 6 జూన్ (ప్రజా జ్యోతి) . జహీరాబాద్ ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్ ఇటీవలే విజయం సాధించడంతో గురువారం దోమకొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీని, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ సురేష్ శెట్కార్ కు మండల నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అధిక ఓట్ల మెజార్టీతో ఎంపీ గెలుపుకు కృషిచేసిన కార్యకర్తలు, ఓట్లు వేసిన ఓటర్లకు ఈ సంధర్భముగా మండల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చంద్రయ్య గారి అనంతరెడ్డి, జడ్పీటీసీ తీగల తీర్మల్ గౌడ్, సొసైటీ చైర్మెన్ పన్యాల నాగరాజు రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి, పార్టీ మండల యూత్ అధ్యక్షులు ఆశ బోయిన శ్రీనివాస్ , సొసైటీ చైర్మన్ రైతుబంధు మాజీ అధ్యక్షులు రావులపల్లి నర్సారెడ్డి, డిసిసి జనరల్ సెక్రటరీలు రామస్వామి గౌడ్, తాటిపల్లి శ్రీకాంత్ , నాయకులు తాటిపల్లి శ్రీధర్, పి.రాజు, డాక్టర్ కుమ్మరి రాజు, సంజీవ రెడ్డి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

పాల్వంచ ప్రజాజ్యోతి జూన్ 6. పాల్వంచ మండలం గ్రామ శివారులోని వాగు నుండి గురువారం ఉదయం 06 గంటలకు ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను సీజ్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. పల్వంచ గ్రామ శివారులోని గ్రామ వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తునరన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఇసుక ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మాచారెడ్డి ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఈవో చందర్

గాంధారి మండలం (ప్రజా జ్యోతి) జూన్ 6 మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని జిల్లా సీఈఓ చంద్ర ప్రారంభించారు. ఈ బడి బాట కార్యక్రమం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకు 11వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. 12వ తేదీ నుండి పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం, బాలికల కోసం విద్యా కార్యక్రమం పేరిట ప్రత్యేక కార్యక్రమం, మొక్కల పెంపకం, క్లాస్ రూమ్ డిజిటల్ తరగతి గదిలో పరిచయం మరియు విద్యార్థులకు ఆటల కార్యక్రమం లాంటివి విద్యార్థులకు తెలియపరచడం జరుగుతుందని మండల విద్యాధికారి సేవల తెలిపారు. ఈ బడిబాటలో ప్రతి గ్రామంలోని బడిఈడు పిల్లలు బడిలో నమోదు అయ్యేవిధంగా ఉపాధ్యాయులు క్లస్టర్ రిసోర్స్ సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్ ఏపిఎం గంగరాజు, ఎంపీవో కిరణ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు రంగా వెంకటేశ్వర్ గౌడ్ ఉపాధ్యాయులు చిరంజీవి సిఆర్పిలు రాజు పాల్గొన్నారు.

సబ్సిడీపై జీలుగు విత్తనాల పంపిణీ

– రైతులు సద్వినియోగం చేసుకోవాలి – పిఏసిఎస్ చైర్మెన్ అశోక్

మాక్లూర్,ప్రజాజ్యోతి,జూన్ 06 పొలాలను సారవంతం చేసేందుకు గాను ప్రభుత్వం సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తోందని విండో చైర్మెన్ బురోళ్ళ అశోక్ తెలిపారు. మాక్లూర్ మండల పరిధిలోని కల్లెడ, గుత్ప, మాదాపూర్, రాంచంద్రపల్లి, డికంపల్లి, చిక్లీ, చిన్నాపూర్, మామిడిపల్లి, కేంద్రాలలో గురువారం రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు విండో చైర్మెన్ అశోక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ రసాయన ఎరువులు వేయడం వల్ల భూములు సారాన్ని కోల్పోతున్నాయని పేర్కొన్నారు. అందుకే ప్రభుత్వం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విండో డైరెక్టర్లు, మండల వ్యవసాయ అధికారినీ పద్మ, ఏఈఓ ఉమాదేవి, కాంగ్రెస్ యువ నాయకుడు మహేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కుళాయిల వివరాలను నమోదు చేయాలి

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 06 : గ్రామాలలో ఉన్నటువంటి మిషన్ భగీరథ కుళాయిల వివరాలను యాప్ లో నమోదు చేయాలని మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు మరియు ఐకెపి సిబ్బందితో పంచాయతీ కార్యదర్శి రాజేందర్ రావు సమక్షంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం గ్రామాలలోని ప్రజలకు త్రాగునీటిని అందించాలని ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకంలో భాగంగా నీటి కుళాయిలను ఏర్పాటు చేయడం జరిగిందని వాటి యొక్క వినియోగము మరియు నిరుపయోగంగా ఉన్నటువంటి వివరాలను గ్రామంలోని ఇంటింటికి వెళ్లి వివరాలను యాప్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గౌస్ ఉద్దీన్, అంగన్వాడి కార్యకర్తలు సురేఖ, సుజాత, రజిత, రాజ్యలక్ష్మి, పద్మ, ఐకెపి వివోఏ లు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ విజయం మండల ప్రజలకు అంకితం

– బీజేపీ–బీఆర్ఎస్ కుమ్మకైనా కాంగ్రెస్ విజయాన్ని ఆపలేరు! – సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం
– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్

నాగిరెడ్డిపేట్ జూన్ 06(ప్రజా జ్యోతి) జహీరాబాద్ లోక్‌సభ స్థానంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంతో ఈ విజయం మండల ప్రజానికి అంకితంచేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కుమ్మకై కాంగ్రెస్ పార్టీని ఓడించాలని చూసారని వారికీ ప్రజలు తగిన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని పట్టం కట్టారని ఆయన తెలిపారు జహీరాబాద్ పార్లమెంట్ లో సురేష్ షెట్కార్ ను గెలిపించినందుకు మండలంలో కాంగ్రెస్ పార్టీకి 1100 ఓట్లు మెజారిటీ ఇచ్చిన మండల ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.గతంలో తెలంగాణలో మూడు పార్లమెంటు స్థానాలు ఉన్న కాంగ్రెస్ పార్టీ, 8 స్థానాలకు చేరుకోవడం అభినందనీయమని 10 సంవత్సరాల తర్వాత జహీరాబాద్ గడ్డపైన కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని ఈ విజయం ప్రజలకు అంకితం అని అన్నారు. నాగిరెడ్డిపేట మండలం కాంగ్రెస్ పార్టీ కంచుకోటని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యే మదన్ మోహన్, ఎంపీ సురేష్ కుమార్ షెట్కర్ సహకారంతో అధిక స్థానాలు గెలుస్తామని అయన ధీమా వ్యక్తం చేసారు .కాంగ్రెస్ విజయం అన్ని వర్గాల ప్రజల కృషితోనే సాధ్యమైందని ప్రజా పాలనా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు.జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో సురేష్ షెట్కార్ గెలిచేందుకు నిర్విరామంగా కృషి చేసిన ప్రతి నాయకునికి, కార్యకర్తకి అత్యధిక మెజారిటీతో గెలిపించిన మండల ప్రజలకు ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి, దివిటీ కిష్టయ్య,క్రమశిక్షణ కమిటీ సభ్యులు విఠల్ రెడ్డి,బోయిని విఠల్ ,నర్సింహా రెడ్డి,తాండూర్ సొసైటీ చైర్మన్ అకిడి గంగారెడ్డి,మండల మైనారిటీ ప్రెసిడెంట్ ఇమాం,ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్, నాయకులు కోనేరుగారి కుమార్, షాహిద్ పాషా,బాల్ రెడ్డి,జీవ రత్నం,సుధాకర్,గణేష్,పర్వత్ రావు,శ్రీరామ్ గౌడ్,సాయాగౌడ్,నగేష్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తి

– జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 6 జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వియజవంతంగా పూర్తి చేశామని అదనపు కలెక్టర్ చంద్ర మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గత మార్చి 26 న పాక్స్, ఐకెపి ఆధ్వర్యంలో 350 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా నేటితో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పూర్తయ్యిందని ఆయన తెలిపారు. అకాల వర్షాల వల్ల కొనుగోళ్లలో కాస్త ఇబ్బందులు పడ్డా మిల్లర్లు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో నిత్యం పరిస్థితిని సమీక్షిస్తూ , కేంద్రాల నిర్వాహకులను మానిటరింగ్ చేసుకుంటూ తహశీల్దార్, సహకార శాఖ, ఐకెపి , పౌర సరఫరాల సిబ్బంది, ఇతర అధికారుల సహకారంతో క్రతువు విజయవంతంగా పూర్తి చేశామని చంద్రమోహన్ తెలిపారు. రైతులు కూడా సంయమనం పాటించి జిల్లా యంత్రాంగానికి ఎంతో సహకరించారని అన్నారు. జిల్లాలో 55,222 మంది రైతుల నుండి 698 కోట్ల 75 లక్షల రూపాయల విలువగా 3,17,181 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాలో 674 కోట్లు జమచేశామన్నారు. వందశాతం ట్యాబ్ ఎంట్రీ కూడా పూర్తయ్యిందని, మిగతా రైతులకు రెండు రోజుల్లో జమచేస్తామని ఆయన తెలిపారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షల నివారణకు అన్ని ఏర్పాట్లు

కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 6 గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు అదనపు కలెక్టర్/ పరీక్షల నోడల్ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గురువారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లాల అదనపు కలెక్టర్లు, అదనపు ఎస్పీలు, పోలీస్ నోడల్ అధికారులు, రీజినల్ కోఆర్డినేటర్ లు, జాయింట్ కస్టోడియన్ లతో జూన్ 9న నిర్వహించే గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షలకు సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాల పట్ల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.జిల్లాలో గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. టిజిపిఎస్సి చైర్మన్ సూచనల మేరకు పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, పరీక్షలను పకడ్బందీగా నిర్వహించుటకు గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 4,797 మంది గ్రూప్ – 1 ప్రిలిమ్స్ పరీక్షలు రాయుటకు 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమార్ పరీక్షల రీజినల్ కో–ఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్నారని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు ముగ్గురు రూట్ అధికారులను, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, అబ్జర్వర్లను, వివిధ శాఖల అధికారులను నియమించి కట్టుదిట్టంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి అడిషనల్ ఎస్పీ నరసింహ రెడ్డి, టిజిపిఎస్సి రీజనల్ కోఆర్డినేటర్ విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

దూపల్లిలో బడిబాట కార్యక్రమం

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 06 : మండలంలోని దూపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్ రావు ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. గురువారం గ్రామంలోని పలు కాలనీలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలుస్తూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చేర్పించినట్లయితే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం విద్యార్థుల పలు సంక్షేమం పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు విద్యను బోధించేందుకు ఉన్నతమైన విద్యను అభ్యసించిన ఉపాధ్యాయుల చేత విద్యాబోధన చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు, కార్యదర్శి సోమలింగం గౌడ్, సాయ రెడ్డి, ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిర్వాహకులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఎక్స్పైరు అయిపోయిన మందులను ఆసుపత్రి వెనకాల కాల్చివేత

సిరికొండ జూన్ 6 ప్రజా జ్యోతి శ్రీనివాస్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మే నెలలో ఎక్స్పైరు డేట్ అయిపోయిన మందులను ఆసుపత్రి వెనకాల కాల్చివేశారు ఇట్టి విషయమై స్థానిక మండల వైద్యాధికారి అరవింద్ ను సమాచారం కొరకు ప్రజా జ్యోతి సంప్రదించగా సరియైన సమాధానం ఇవ్వకపోగా ఇలాంటి తప్పిదం మరో మారు జరగకుండా చూసుకుంటామని చెప్పడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది ఈ విషయంలో వైద్యుని వివరణ అడుగుతున్న సమయంలో ఆస్పత్రిలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్ పత్రికా విలేకరులు స్థానిక వైద్యులు మాట్లాడుతున్న విషయాలను చాటుగా రికార్డు చేయడంతో ఇట్టి విషయాన్ని అడుగగా సదరు జూనియర్ అసిస్టెంట్ ప్రకాష్ తాను కూడా మండలానికి బాస్ అని రికార్డు చేసుకోవడం నాకు సరదా అని దుర్భాషలాడుతూ పత్రికా విలేకరులు ఆసుపత్రికి ఎందుకు వచ్చారని నిలదీయడంతో ప్రక్కనే ఉన్న మండల వైద్యాధికారి నోరు మెదపకపోవడంతో ఆసుపత్రిలో అవకతవకలు జరుగు తున్నాయని పలు అను మానాలు వ్యక్తమవుతున్నట్లు మండల ప్రజలు మాట్లాడు కుంటున్నారు సదరు జూనియర్ అసిస్టెంట్ పైన ఫిర్యాదు చేస్తానని చెప్పి మండల వైద్యాధికారి తప్పించుకున్నారని ఆసుపత్రికి వచ్చే రోగులకు మందులు అందుబాటులో లేవని చెప్పి తప్పించుకుంటున్నారని చివరకి డేట్ అయిపోయాయని గుట్టుచప్పుడు కాకుండా ఆసుపత్రి వెనకాల వాటిని తగలబెడుతున్నారు కనీసం 100 మీటర్ల దూరంలో వాటిని తగలబెట్టాలని ఈ మధ్యనే ఆసుపత్రి పరిసరాలు ఆసుపత్రి రిపేరు చేయించారని కాల్చివేసిన మందులతో రోగులకు ఇబ్బందులు ఎదురవుతాయని ఇట్టి విషయాన్ని గ్రహించి సదరు ఉద్యోగుల పైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

రెంజల్ సొసైటీ ఎరువులు సీజ్, కేసు నమోదు

రెంజల్ ప్రజా జ్యోతి జూన్ 06 : రెంజల్ ప్రాథమిక సహకార సంఘము ఎరువుల ఫర్టిలైజర్ ను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. వివరాలకు వెళ్తే మండల కేంద్రంలోని ఎరువులను విక్రయించే ఫర్టిలైజర్ లో ఎరువులను వ్యాపారం చేస్తున్న దానిలో ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్(ఎఫ్ సి ఓ)1985 మరియు నిత్యవసర వస్తువుల చట్టం(ఈసీ–యాక్టివ్)1955 ప్రకారం సీజ్ చేసి, కేసు నమోదు చేసి, లైసెన్స్ సస్పెన్షన్ కొరకు జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరిగిందని అధికారి తెలిపారు. సీజ్ చేయడానికి కారణాలు ఈవో పాస్ ద్వారా ఎరువుల విక్రయం చేయడం లేదని మరియు ఈవో పాస్ మిషన్ నిలువకు , గ్రౌండ్ నిల్వకు కి మరియు రికార్డులో నిల్వకు కి సంబంధం లేకుండా చాలా వ్యత్యాసం ఉన్నట్లు తెలిపారు. సీజ్ చేయడానికి కారణాలు ఈవో పాస్ ద్వారా ఎరువుల విక్రయం చేయడం లేదని మరియు ఈవో పాస్ మిషన్ నిలువకు , గ్రౌండ్ నిల్వకు కి మరియు రికార్డులో నిల్వకు కి సంబంధం లేకుండా చాలా వ్యత్యాసం ఉన్నట్లు తెలిపారు. క్యాష్ మరియు క్రెడిట్ బిల్లును రైతులకు ఇవ్వకుండా వ్యాపారం కొనసాగిస్తున్నారని అధికారి తెలిపారు. గత సంవత్సరాల నుండి సొసైటీ చైర్మన్ కు మరియు కార్యదర్శి పలుమార్లు హెచ్చరించిన అప్పటికి తీరు మారకపోవడంతోనే రైతులకు ఇటు అధికారులకు, మోసాలకు గురిచేస్తున్నారని ఉద్దేశంతో దాడి చేసి సీజ్ ,కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

అందుబాటులో జీలగ విత్తనాలు

సిరికొండ జూన్ 6 ప్రజా జ్యోతి శ్రీనివాస్ రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు మండలంలోని గడ్కొల్ సొసైటీ లో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగు విత్తనాలు కావలసిన రైతులు తమ యొక్క పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్ లను తీసుకొని వెళ్ళగలరని, 60 శాతం సబ్సిడీపై 30 కిలోల జీలుగు బస్తా 1116 రూపాయలకి అందజేయడం జరుగుతుందన్నారు. పట్టాదారు పాస్ పుస్తకంలో రెండున్నర ఎకరాల పంట పొలం ఉంటే ఒక బ్యాగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

బడిబాట ప్రారంభం

--డీఈవో రాధా కిషన్,
--ఎంఈఓ బుచ్చా నాయక్

శివ్వంపేట ప్రజాజ్యోతి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న ప్రో.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శివంపేట మండలం చిన్నగొట్టిముక్ల గ్రామం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలొ డి ఈ ఓ రాధా కిషన్,ఎంఈఓ బుచ్చా నాయక్ ఆధ్వర్యంలో ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 5 సంవత్సరాలు నిండిన బాలబాలికలను పాఠశాలలో చేర్పించడమే ముఖ్య ఉద్దేశంగా.. ఇంటింటికి తిరుగుతూ విద్య యొక్క ప్రాముఖ్యతను పిల్లలకు వారి తల్లిదండ్రులకు వివరిస్తూ,,, పిల్లల్ని పాఠశాల చేర్చుకుని గొప్ప కార్యక్రమం అని అన్నారు, కార్యక్రమంలో ఏఎమ్ఓ సుదర్శన్ మూర్తి,చిన్నగొట్టిముక్ల ఇంచార్జి హెచ్ఎం ఇందుమతి,హై స్కూల్ పాఠశాల సిబ్బంది మరియు సీజీఎం,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం మాస్రూర్, టిక్య తాండ హెచ్ఎం కవిత,దేవమ్మగూడ తాండ హెచ్ఎం రాజు,పంచాయితీ సెక్రటరీ శ్రీకాంత్, ఏ ఏ పి సి కమిటీ సభ్యులు సి ఆర్పి దాసు,మొదలగు వారు పాల్గొన్నారు.

ఆహ్లాదకరమైన విద్యాబోధన జరగాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రజాజ్యోతి : సర్కారు బడుల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు మరమ్మతులు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. గురువారం హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి గ్రామ పాఠశాలను కలెక్టర్ రాహుల్ రాజ్ క్షేత్రస్థాయిలో అధికారులతో కలసి పాఠశాలల్లో జరు గుతున్న మరమ్మతు పనుల పురోగతిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఆహ్లాదకరమైన విద్యాబోధన జరగాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులు ఆధునికతను సంతరించుకొని విద్యార్థులకు ఆహ్లాదకరంగా తయారు చేయడంతో పాటు నాణ్యమైన విద్యాబోధన చేసేందుకు అనుకూలంగా మారుతున్నాయని ఆయన పేర్కొన్నారు. పనులు చేపట్టిన గ్రామ సమాఖ్యలతో మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. పాఠశాలలు పున: ప్రారంభానికి ముందు పూర్తిస్థాయిలో చేపట్టిన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని వివోలను ఆదేశించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు పనుల్లో వేగం పెంచి నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి అయ్యేలా చొరవ చూపాలన్నారు. పనుల్లో ఆలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.బడి మానివేసిన పిల్లలందరినీ ప్రభుత్వ బడులలో నమోదు చేయించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు ఆధునికతను సంతరించుకొని ఆహ్లాదకరంగా తయారు చేసేందుకు చేపట్టిన మరమ్మత్తు పనులను సకాలంలో పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు.పెండింగులో ఉన్న పనులను వేగవంతం చేసి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ తహసిల్దార్ నారాయణ, అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దిగ్వాల్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభోత్సవం

జహీరాబాద్, జూన్ 06(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ కోహిర్ మండలం లోని దిగ్వాల్ ఉన్నత పాఠశాలలో మండల నోడల్ అధికారి, ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఘనంగా ప్రారంభించడం జరిగింది. విద్యా ప్రాముఖ్యతను తెలియజేసే నినాదాలు చేస్తూ విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో బడిబాటకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయడం జరిగింది. మండల నోడల్ అధికారి, ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు అయినా జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ బడి ఈడు కలిగిన పిల్లలందరూ తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం ఎన్నో సౌకర్యాలను కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత మైన విద్యార్హతలు, మంచి అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, సౌకర్యవంత మైన తరగతి గదులు మంచి ఫర్నిచర్, డిజిటల్ క్లాసులు, ఉచిత పాఠ్య పుస్తకాలు ఉచిత యూనిఫామ్స్, నోట్ బుక్స్, పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం ,నాణ్యమైన విద్యను అందించే అంకిత భావంతో పనిచేసే ఉపాధ్యాయులు ఇలా అనేక సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని కాబట్టి విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో ప్రవేశం పొందే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి స్రవంతి, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, స్వయం సహాయక బృందాలు, వివిధ పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చైర్మన్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలు తెరిచేలోపు ఏకరూప దుస్తుల్ని అందించాలి

జిల్లా కలెక్టర్
రాహుల్ రాజ్

మెదక్ ప్రజాజ్యోతి : పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులందరికీ ఏకరూప దుస్తులు అందించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక హవేలీ ఘనపూర్ మండలంలోని ఫరీద్ పూర్ గ్రామంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకరూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏకరూప దుస్తుల కుట్టు పనిని మహిళా సంఘాలకు అప్పగించే ఉద్దేశం మహిళ సాధికారత అన్నారు. మహిళా సాధికారతతోనే సమానత్వం సాధ్యమైతుందన్నారు.జిల్లాలో పాఠశాలల్లో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు పాఠశాల ప్రారంభించే లోపు అనగా జూన్ 12వ తేదీలోపు అందించాలని, ఏకరూప దుస్తుల కుట్టు పనిలో నాణ్యత ప్రమాణాల పాటించాలని, తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ పార్లమెంట్ ప్రజల తీర్పును గౌరవిస్తున్న

* మాజీ ఎంపీ,బిజెపి అభ్యర్థి బీబీ పాటిల్

జహీరాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి న్యూస్) సార్వత్రిక ఎన్నికలలో నా పై నమ్మకంతో నాకు ఓటేసిన జహీరాబాద్ పార్లమెంట్ ఓటరు మహాశయులు అందరికీ కృతజ్ఞతలు.. జహీరాబాద్ పార్లమెంట్ ప్రజలు నా పై ఎంతో నమ్మకంతో రెండు దఫాలుగా మీ ప్రతినిధిగా గెలిపించి పార్లమెంట్ కి పంపించారు,నేను గెలిచినా నాటి నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికై ఎంతో కృషీ చేశాను,పార్లమెంట్ లోని పరిధిలోని నియోజకవర్గాల అభివృద్దికై శక్తివంచన లేకుండా పని చేసాను...రెండు పర్యాయలు ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన పార్లమెంట్ ప్రజలకు హృదయ పూర్వక ధన్యవాదాలు పార్లమెంట్ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ...ఓటమికి కృంగిపోకుండా ప్రజల్లో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను, పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఎల్లప్పుడూ మీలో ఒక్కడిగా అందుబాటులో ఉంటాను,నాకు ఓటు వేసిన పార్లమెంట్ ప్రజలకు కృతజ్ఞతలు మరియు నా విజయం కోసం గత రెండు నెలలుగా శక్తివంచన లేకుండా పనిచేసిన బీజేపీ పార్టీనాయకులు, కార్యకర్తలకు,అభిమానులకు, మిత్రులకు ,శ్రేయోభిలాషులకు అందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలతో పాటు నూతన పార్లమెంట్ సభ్యులు గా ఎన్నికైన సురేష్ కుమార్ శెట్కార్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. జైపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి,బిజెపి అసెంబ్లీ ఇంచార్జి నౌబాద్ జగన్నాథ్,బిజెపి సీనియర్ నాయకులు ఢిల్లీ వసంత్,పట్లోళ్ల విజయ మోహన్ రెడ్డి, ఎం. పాండు రంగారెడ్డి, దేశెట్టి పాటిల్ (గుంజెట్టి ఎంపిటిసి), వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు దుర్గయ్య యాదవ్, శ్రీకాంత్, ఓంకార్ యాదవ్, వైద్యనాథ్,మఠం విశ్వనాథ్ స్వామి, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి

కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్ 6 బైక్ పై నుండి పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో గురువారం రోజున చోటుచేసుకుంది వివరాల్లోకెళ్తే ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం బూరుగడ్డ గ్రామానికి చెందిన తాటి శంకర్ 42 కుటుంబ సభ్యులతో గత కొన్ని సంవత్సరాల నుండి మియాపూర్ లో జీవనాన్ని కొన సాగిస్తున్నాడు 15 రోజుల క్రితం స్వగ్రామానికి కుటుంబ సభ్యులతో వచ్చాడు గురువారం రోజున ఉదయం తాటి శంకర్ కౌడిపల్లికి వెళ్ళొస్తానని చెప్పి బయలుదేరి కౌడిపల్లిలో పని ముగించుకొని తిరుగు ప్రయాణంలో ధర్మాసాగర్ చెరువు తూము వద్ద ప్రమాదవశాత్తు బైక్ పై నుండి క్రింద పడిపోయాడు కొన ఊపిరితో ఉన్న శంకర్ను 108 సహాయంతో నరసాపూర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు మృతుని కుమారుడు తాటి ప్రణీత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపారు.

తెలుగుదేశం పార్టీ అభిమానుల సంబరాలు

శివ్వంపేట ప్రజాజ్యోతి; తెలుగుదేశం పార్టీ ఆంధ్రాలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు నాలుగోసారి ముఖ్యమంత్రి అవుతున్న సందర్భంగా శివ్వంపేట మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ అభిమానులు గురువారం గ్రామంలోని ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి ,,, ఒకరికొకరు స్వీట్లు పెంచుకుంటూ విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు, చంద్రబాబు నాయుడు క్రియాశీలక రాజకీయవేత్తని మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేసిన అనుభవం ఉంది అని నాలుగోసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపడుతున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలుపుతున్నాం అన్నారు,వారి హాయంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో రాజిపేట రాములు,బిజిలిపురం కృష్ణ,ప్రవీణ్,తదితరులు ఉన్నారు.

దత్త గిరిలో బిబి పాటిల్ పూజలు

- శనీశ్వర స్వామికి తైలాభిషేకం

జహీరాబాద్, జూన్ 06(ప్రజా జ్యోతి న్యూస్) జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న ఝరా సంగం మండలంలోని బర్దిపూర్ దత్తగిరి మహరాజ్ ఆశ్రమంలో జహీరాబాద్ తాజా మాజీ ఎంపీ బీబీ పాటిల్ సందర్శించారు. ఆశ్రమంలో నిర్వహిస్తున్న శని జయంతి ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. శనీశ్వర స్వామి వారి దర్శించుకుని తైలాభిషేకం నిర్వహించారు. వారి వెంట భాజపా నాయకులు మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ, ఉమాకాంత్ పాటిల్, గొల్ల భాస్కర్, విజయేందర్ రెడ్డి, పూల సంతోష్, బసవరాజ్ పాటిల్, కృష్ణ, స్థానిక నాయకులు ఉన్నారు.

మాజీమంత్రి, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్‌కు ఘన స్వాగతం

* న్యాల్కల్ మండల యూత్ అధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్

జహీరాబాద్, జూన్ 06(ప్రజా జ్యోతి న్యూస్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, రాజీవ్ గాంధీ మొదలు కుని, గాంధీ కుటుంబానికి అత్యంత దగ్గరి సంబంధాలు, భారత రాజకీయాలలో తన కంటూ ప్రత్యక స్థానం సంపాదించుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు,ప్రస్తుత టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీమంత్రి, జె.గీతా రెడ్డి, వయస్సు ఆరోగ్య సమస్యలతో నియోజక వర్గానికి దూరంగా ఉంటున్నారు,గురువారం నియోజకవర్గం పరిధిలోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శనిశ్వర జయంతిని పురస్కరించుకొని వెళ్తున్న మాజీ మంత్రిని పట్టణ సమీపంలోని మహీంద్రా ప్యారడైస్ వద్ద న్యాల్కల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కిరణ్ కుమార్ గౌడ్, ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో నాగిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఇండ్ల స్థలాలకు మోక్షమేప్పుడో

జహీరాబాద్, జూన్ 06(ప్రజా జ్యోతి న్యూస్) న్యాల్కల్ మండల కేంద్రంలో 10 సంవత్సరాల క్రితం పేదలకు ఇండ్ల స్థలాలను గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నాటి పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ న్యాల్కల్ గ్రామ వాసుల కొరకు దాదాపు 250 నిరుపేద కుటుంబాలకు ఇండ్ల పట్టాలను ఇచ్చిన నేటి వరకు ఇండ్ల స్థలాలను మాత్రం కేటాయించలేదు. రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 242, 247 లలో గల భూమి విస్తీర్ణం 7ఎకరాలు కేటాయించారు. కాని 10 సంవత్సరాలు గడిచిన ప్రభుత్వాలు మారిన నిరుపేదలకు ఇండ్ల జగలను మాత్రం చూపించకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పది సంవత్సరాలనుండి ఇప్పటి వరకు స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు నిరుపేదల పక్షాన అది చేస్తాం అని చెప్పడమే కాని మాకు అందచేసిన ఇండ్ల జగలను ఇప్పటికైనా మోక్షం లభిస్తుందో లేదో వేచి చూడాల్సిన పరిస్థితి... 2024 సార్వత్రిక ఎన్నికల్లో భారీ విజయం సాధించిన కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శెట్కార్ ఇప్పటికైనా దృష్టి సాధించి తమకు న్యాయం చేయాలని నిరుపేదల గ్రామస్తుల ఆవేదన.

శ్రీ శనైశ్చర మహా జయంతి కార్యక్రమంలో

* రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

ఝరాసంగం, జూన్ 06(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గ మండలం బర్దిపూర్ శ్రీ దత్తగిరి ఆశ్రమంలో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన శ్రీ శనైశ్చర మహా జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనీశ్వరుని వేద పండితులతో మాత్రోచ్ఛ రణల మధ్య ఆశ్రమ పీఠాధిపతి 108 అవధూత గిరి మహారాజ నేతృత్వంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి టిపిసిసి కార్యనిర్వాక అధ్యక్షులు డాక్టర్ గీతారెడ్డి వారితో కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్ డిసి మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ ఝరాసంగం మండల అధ్యక్షులు హన్మంతు రావు పాటిల్ మంకాల సుభాష్ శ్రీనివాస్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి బిజీ సందీప్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి

* వారికి పర్మినెంట్ చేయాలి ఏఐటియుసి జిల్లా నాయకులు ఆనంద్ చిరంజీవి

సిర్గాపూర్ జూన్ 06(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని ఏఐటియుసి కార్యాలయంలో జిల్లా నాయకులు ఆనంద్ చిరంజీవి మాట్లాడుతూ..మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలి వారికి పర్మినెంట్ చేయాలి జీవ ప్రకారం ప్రతి కార్మికుడికి అమలు చేయాలన్నారు. ఏఐటియుసి మున్సిపల్ కార్మికులకు వేతనాలు పెంచాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు రోజువారిగా పట్టణంలో ఉండే ప్రజలు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఇబ్బంది పడొద్దు అన్నారు. రోడ్లు మురికి కాలువలు శుభ్రం చేస్తున్న ప్రభుత్వం వారికి కనీస వేతనాలు అమలు చేసే పరిస్థితి లేదు, కనీస వేతనాలు 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, పేర్మనెంట్ చేయాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐపిఎఫ్ లేని కార్మికులందరూ కూడా ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు జీవో ఉన్న వాటిని అమలు చేయడం లేదన్నారు. వెంటనే అమలు చేయాలని ఏజీ అయిపోయిన వారికి వారి కుటుంబంలోనే పోస్టింగ్ ఇవ్వాలన్నారు, వారికి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఈఎస్ఐపిఎఫ్ ఇతర కాస్మోటిక్ ప్రతినెల ఇవ్వాలని మున్సిపల్ లో పనిచేసే కార్మికులందరినీ జీవో అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు అశోక్ ప్రేమ్ కుమార్ సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

అమావాస్య సందర్భంగా శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు

శివ్వంపేట ప్రజాజ్యోతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా భక్తుల అవరోధాలను తొలగిస్తూ,,,,,, రోజురోజుకు భక్తులు తాకిడి పెరుగుతున్న శక్తిపీఠం,శివంపేట మండల కేంద్రంలో శ్రీ భగలాముఖి అమ్మవారి శక్తిపీఠం కు పెరుగుతున్న భక్తులు తాకిడి,,,,,, గురువారం అమావాస్య సందర్భంగా శ్రీ భగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక హోమం,పూజ కార్యక్రమాలు జరిగాయి,దేవాలయం పరిస రాల ప్రాంతాలు అమ్మవారి నామస్మరణతో మారముగాయి,అనంతరం స్థానిక జెడ్పిటిసి మహేష్ గుప్త ఆధ్వర్యంలో అన్నదాన వితరణ జరిగింది,ఈ కార్యక్రమంలో పబ్బా రమేష్ అన్న గుప్తా,మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,సుదర్శన్ గౌడ్,పొచ్చగౌడ్,కల్లూరి వెంకటేశం,సూర్యం గౌడ్,వెంకటేశం, కొండల్,నర్సింలు, బగలముకి భక్తులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు వ్యవసాయ కూలి మృత్తి

జహీరాబాద్, జూన్ 06(ప్రజా జ్యోతి న్యూస్) నియోజకవర్గం కోహిర్ మండలం, పిచరగడ్ గ్రామంలోగురువారం సా యంత్రం గోపాల్ (40) వ్యవసాయ పనులు ముగించుకుని పొలంలో నుండి బయటకు వచ్చాడు.తన టిఫిన్ బాక్స్ మరచి పోయాడని తీసుకురావడానికి మళ్లీ పొలంలోకి వెళ్ళాడు. అదే సమయంలో వర్షం కురవడంతో, వేప చెట్టు కిందికి చేరుకున్నాడు. వర్షం కురవడంతో అదే సమయంలో తన తలపైన పిడుగు పడటంతో అక్కడికక్కడే మరణించడం జరిగిందని స్థానికులు తెలిపారు. ఆయన స్వగ్రామం సిరమ్ పురమని స్థానికులు తెలిపారు. బతుకుదెరువు కోసం పిచరగడి గ్రామంలో, సజ్జపుర్కు చెందిన వెను పటేల్ వద్ద జీతం ఉన్నాడని స్థానికులు తెలిపారు.

ఘనంగా కరణం ప్రహ్లాద్ రావు జన్మదిన వేడుకలు..

–పాల్గొన్న మారుతి కిరణ్ భూనేటి, జిల్లా నాయకులు..

పరిగి, జూన్ 06 : (ప్రజా జ్యోతి)

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు జన్మదిన వేడుకలను గురువారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలోని వివేకానంద కళాశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, పరిగి నియోజకవర్గం కంటెస్టెడ్ బిజెపి అభ్యర్థి మారుతి కిరణ్ భూనేటి, జిల్లా నాయకులతో పాటు వికారాబాద్, పరిగి నియోజకవర్గాలకు చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ

సందర్భంగా కరణం ప్రహ్లాద్ రావును శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో బిజెపి సీనియర్ నాయకులు ఘణపురం వెంకటయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు, మోత్కూరు మాజీ సర్పంచ్ కేశవులు, కుల్కచర్ల మాజీ సర్పంచులు జానకిరాం చౌహాన్, సౌమ్య వెంకట్రామిరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కాటన్ పల్లి అంజిలయ్య, పాండు గౌడ్, సురేందర్ గౌడ్, చంద్ర లింగం, సంగెం శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్, ఆంజనేయులు, జాజుల అనిల్, కుల్కచర్ల మండల అధ్యక్షుడు జెమిని సురేష్, అనంతయ్య, కురువ కృష్ణ, బందయ్య, పరిగి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మృతి కుటుంబానికి కేవీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

–బిజెపి నాయకుడు సాయి రెడ్డి

తాండూర్ జూన్ 6 ప్రజా జ్యోతి :– తాండూర్ పట్టణం గుమాస్తా నగర్ కు చెందిన రాకేష్ అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రోజు మృతి చెందాడని బిజెపి నాయకుడు, గౌతాపూర్ ఎంపిటిసి సాయి రెడ్డి గుర్తు చేశారు.ఇట్టి విషయాన్ని చేవెళ్ళ

పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన కెవిఆర్ ఫౌండేషన్ ద్వారా మృతుడి కుటుంబానికి రూ 10 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారని చెప్పారు . ఈ సందర్భంగా సాయిరెడ్డి మాట్లాడుతూ దుఃఖ సమయంలో ఆ కుటుంబానికి అండగా నిలవడం ఓదార్చడం కె.వి.ఆర్ ఫౌండేషన్ ముఖ్య లక్ష్యం అని చెప్పారు. చేవెళ్ళ పార్లమెంటు సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని ఎంతోమంది పేద ప్రజలకు ఆర్థిక సహాయం చేయడంలో ముందుంటారని గుర్తు చేశారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమంలో చదువుకు దూరమైనపిల్లలనుబడిలో చేర్పించాలి

ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి

బషీరాబాద్ జూన్ 06 ప్రజా జ్యోతి

బషీరాబాద్ మండలం బద్లాపూర్ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహరెడ్డి ఆధ్వర్యంలో గురువారం రోజు

"ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమాన్ని నిర్వహించారు.దీంట్లో భాగంగా ఈరోజు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులతో వివరాలను చర్చించి గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించి గ్రామంలో ఉన్నటువంటి బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునే విధంగా అలాగే ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యను అందిస్తారని వారికి ప్రభుత్వ పరంగా లభించే సౌకర్యాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వెంకటమ్మ, ఉపాధ్యాయులు శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్లలో ఎమర్జెన్సీ నెంబర్లు స్విచ్ ఆఫ్!

–ప్రజల నుండి తీవ్ర స్థాయిలో వ్యతిరేకత
–విద్యుత్ సమస్యలపై స్పందించని వైనం

తాండూర్ జూన్ 6 ప్రజా జ్యోతి: తాండూర్ విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలో వివిధ గ్రామాలకు విద్యుత్తు అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు గాను పలు ప్రధాన గ్రామాలలో విద్యుత్ ఉప కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో తాండూర్ మండల పరిధిలోని గౌతాపూర్, కోటబాప్పల్లి, మల్కాపూర్, కరణ్ కోట్ తో పాటు తాండూర్ పట్టణంలో విద్యుత్తు ఉప కేంద్రాలు కొనసాగుతున్నాయి, అలాగే పెద్దేముల్ మండల కేంద్రంతో పాటు, మంబాపూర్,తట్టెపల్లి, ఇందూర్, గాజీపూర్, గ్రామాలలో విద్యుత్తు ఉప కేంద్రాలు కొనసాగుతుండగా యాలాల మండల కేంద్రంతో పాటు లక్ష్మినారాయణ పూర్, రాఘవ పూర్, గ్రామాలలో విద్యుత్తు ఉప కేంద్రాలు కొనసాగుతున్నాయి. అందులో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సిబ్బంది 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ విద్యుత్ అంతరాయంపై ఎలాంటి సమస్యలు తలెత్తిన ఎమర్జెన్సీ ఫోన్ కాల్స్ ను రిషివ్డ్ చేసుకో వలసి ఉండగా అక్కడ ఏర్పాటుచేసిన సెల్ఫోన్లు అన్ని కూడ స్విచ్ ఆఫ్ గా వస్తున్నాయని పలువురు వినియోగదారులు ఆరోపిస్తున్నారు. గాలివానకు విద్యుత్ సమస్యలు ఏర్పడిన అనుకోని సమస్యలు తలెత్తిన ఎమర్జెన్సీ నెంబర్ పనిచేయకపోవడంతో ఎవరికి చెప్పుకోవలో కూడా అర్థం కావడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎమర్జెన్సీ నంబర్ పని చేయక పోవడానికి ప్రధాన కారణం సెల్ సెల్ఫోన్ కంపెనీల నెట్వర్కు లేకపోవడమా ? లేక కావాలని ఆఫ్ చేస్తున్నారా! అనే దానిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గౌతాపూర్ సబ్ స్టేషన్ లో పనిచేసి ఎమర్జెన్సీ నెంబర్ మినహా అన్ని ఉప కేంద్రాలలో పని చేస్తున్నా ఎమర్జెన్సీ నంబర్లు ఏది కూడా పనిచేయడం లేదని అయాగ్రామల పరిధిలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఎమర్జెన్సీ నెంబర్లను మార్చడమా పరిశీలించడమా అనే దానిపై స్పందించాలని కోరుతున్నారు.

పూలపల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమం

–సర్కారు బడిలోనే చదివించండి పిల్లల భవిష్యత్తులో వెలుగు నింపండి.

నవాబుపేట్ జూన్ 6 (ప్రజా జ్యోతి)

మండల పరిధిలోని పూలపల్లి గ్రామంలో గురువారం ఉదయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలరాజ్ మహేశ్వరి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల్లో ఉండే ఉపాధ్యాయులకు ప్రభుత్వ పాఠశాలలో ఉండే ఉపాధ్యాయులకు మీరే వ్యత్యాసాన్ని గమనించాలని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ప్రభుత్వం నిర్వహించే ప్రతి పరీక్షలో ఫలితాలు సాధిస్తూ నాణ్యమైన ఉపాధ్యాయులను నియమిస్తుంది కాబట్టి ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించినట్లైతే వాళ్ళ భవిష్యత్తులో విద్య వినయం విజ్ఞానం వారి జీవితాలలో పొందే అవకాశం ఉంటుందన్నారు. పేదవారు వారి యొక్క పిల్లల చదువుల కోసం అప్పులు చేసి మరి ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తున్న వారికోసం ప్రభుత్వం వారికి ధీటుగా ఇప్పుడు ఇంగ్లీష్ మీడియం కూడా ఒకటవ తరగతి నుండి 5వ తరగతి వరకు మన గ్రామంలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. కాబట్టి ప్రతి విద్యార్థి ఒక నాణ్యమైన విద్యను నేర్చుకునే అవకాశాన్ని తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని మనవి చేశారు. ప్రైవేటు పాఠశాలల్లో లేనటువంటి సౌకర్యాలను ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన నోట్ బుక్స్ ను పాఠ్యపుస్తకాలను రెండు జతల బట్టలను ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. అలాగే సన్న బియ్యం అన్నం వారానికి మూడుసార్లు గుడ్డు ప్రతి విద్యార్థికి అందే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులకు నైతిక విలువలు నేర్పడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నేర్పించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ప్రైవేటు పాఠశాలల్లో వేలకు వేలు ఫీజులు చెల్లించి చదివిస్తూ ఉంటే ప్రభుత్వం మాత్రం ఉచితముగా విద్యను అందించడం జరుగుతుందని అన్నారు.

కాబట్టి మీ పిల్లలను ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అనుభవం అంకిత భావము కలిగిన విద్యను బోధించడానికి సామర్థ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారు కాబట్టి వారిచే విద్యను అభ్యసించిన ప్రతి విద్యార్థి వారి జీవితంలో వాళ్లకి కావలసిన జ్ఞానమును వాళ్లే పెంపొందించుకునే అవకాశం ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు కూడా ఒక్కసారి ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మహేశ్వరి గ్రామపంచాయతీ కార్యదర్శి భానుప్రియ అంగన్వాడి ఉపాధ్యాయురాలు అనంతమ్మ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో మహిళా సమాఖ్య వార్షికోత్సవాలు

మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలి

మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉజ్వల సృజన

చేవెళ్ల జూన్ 06(ప్రజా జ్యోతి):

మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలని మహిళ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉజ్వల సృజన అన్నారు.చేవెళ్ల మండల కేంద్రంలోని భూ పోరాట కేంద్రం సిపిఐ

కాలనీ పేస్ 2 లో గురువారం భారత జాతీయ మహిళా సమాఖ్య 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పడ్ల మంజుల అధ్యక్షతన జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షురాలు ఉజ్వల సృజన పాల్గొని మహిళా సమాఖ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాల అవుతున్న మహిళలకి పూర్తి హక్కులు కూడు గుడ్డ స్వేచ్ఛ రక్షణను ప్రభుత్వాలు ఇంకా కల్పించలేకపోతున్నాయని వీటి కోసం భవిష్యత్తులో మహిళలు చైతన్యవంతులు అయ్యి పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారత జాతీయ మహిళా సమైక్య రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం కావాలని ప్రభుత్వ పథకాల అమలు కోసం పోరాటం చేసి సాధించుకోవాలన్నారు. ప్రభుత్వాలు ఎన్ని వచ్చిన మహిళల కోసం ఎన్ని చట్టాలు తెచ్చినా మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు కోచబోని నీలమ్మ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎండి ఫైమీద మాట్లాడుతూ.. రంగారెడ్డి జిల్లాలో మహిళా సమైక్య బలోపేతానికి కృషి చేయాలన్నారు. మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన మన

సంఘం ముందుంటుందని అనేక పోరాటాలలో నాటి నుండి నేటి వరకు 70 సంవత్సరాల పూర్తి సందర్భంగా అనేక విజయాలు సాధించారన్నారు. భవిష్యత్తులో ఇంకా అనేకమైన సమస్యలపై మహిళలు పోరాటాలు చేయాలన్నారు. సిపిఐ పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామస్వామి మాట్లాడుతూ.. మహిళలు లేనిదే ఏ పోరాటం లేదని ఏ పోరాటం తీసుకున్న అందులో మహిళల పాత్ర కీలకమన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న పోరాటంలో కూడా మహిళలు ముందంజలో ఉండి పోరాటాన్ని కొనసాగిస్తున్నారని మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన సహించేది లేదని వారికి ధైర్యాన్ని చేకూర్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సబ్ కమిటీ సభ్యురాలు కమల, చేవెళ్ల ప్రజానాట్యమండలి కామ్రేడ్ యాదగిరి, విజయ, రమాదేవి, వెంకటమ్మ, సువర్ణ, అంజమ్మ, రేణుక, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కార్పొరేటర్, బీజేపీ నాయకులు

మౌలాలి, జూన్ 6, (ప్రజాజ్యోతి):

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ను గురువారం ఆయన నివాసంలో మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత చంద్ర శేఖర్ యాదవ్ ఆధ్వర్యం లో బీజేపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే, శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ.. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి అఖండ మెజార్టీతో ఈటల రాజేందర్ అన్న విజయం సాధించడం సంతోషంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్టింగ్ స్థానమైన మల్కాజిగిరి లో బీజేపీ అభ్యర్థి గా పోటీ చేసి 3,91,655 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపిం చిన ప్రజలకు ఆమె ధన్య వాదాలు తెలిపారు.

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలకు మంచి రోజులు వచ్చాయ న్నారు. ముఖ్యంగా రైల్వే చక్రబంధనంలో మల్కాజి గిరి ప్రజలు ఏళ్ళ తరబడి ఇబ్బందులు ఎదుర్కొంటా న్నారని, బీజేపీ గెలుపు తో ఆ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పవనా లు బలంగా వీస్తున్నాయ న్నారు. గతంలో కంటే రెట్టింపు ఎంపీ స్థానాలను గెలుచుకున్నామని,భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. మల్కాజి గిరి సమగ్రాభి వృద్ధిలో మీ అడుగు జాడ ల్లో తామంతా నడుస్తామ స్పష్టం చేశారు. భవిష్యత్ లో మీరు మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్య క్షుడు అనిపెద్ది సాయిబా బు, జిల్లా కార్య వర్గ

సభ్యులు సింగం లింగారా వు, సీనియర్ నాయకులు పూలపల్లి జగదీష్ యాద వ్, ఒగ్గు మురళీకృష్ణ, కార్యదర్శి శివగౌడ్, వెంక టేష్, మహేష్, బీజేవైఎం నాయకులు అఖిల్ భర ద్వాజ్, వంశీ, అనిల్, యాదగిరి, మల్లేష్, బుజ్జి, కిరణ్ యాదవ్, జహంగీర్, రమణ, మధుసూదన్, డివిజన్ మహిళా అధ్యక్షు రాలు రాధాబాయి, అలి వేలు, సుజాత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లోకి వెళ్లి కంటోన్మెంట్ రాజకీయాల్లో చక్రం తిప్పాం

కాంగ్రెస్ కంటోన్మెంట్ బై ఎలక్షన్స్ ఇంచార్జ్ రఘునాథ్ యాదవ్

హైదరాబాద్, జూన్ 06 (ప్రజా జ్యోతి) :

సికింద్రాబాద్ కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గణేష్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లు తెర ముందు కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ బై ఎలక్షన్స్ ఇంచార్జ్ రఘునాథ్ యాదవ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెర వెనుకాల సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ

శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల కృషి, పట్టుదల పూర్తిస్థాయిలో ఎంతో ఉందని పేర్కొన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా పట్టుదలతో కష్టపడితే రాజకీయాలలో చక్రం తిప్పవచ్చని ఈ బై ఎలక్షన్ నిరూపించామన్నారు. ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో ఆమె సోదరికి విపరీతమైన సానుభూతి కంటోన్మెంట్ కలిగినప్పటికీ ఎన్నికలకు 15 రోజుల ముందు కంటోన్మెంట్ ఇంచార్జ్ గా వచ్చిన తాను, మొదటి రోజు నుంచే కంటోన్మెంట్ లోని కిందిస్థాయి కార్యకర్తల నుండి రాష్ట్ర నాయకుల వరకు అందరిని కలుపుకుపోతూ కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచానని చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు నుంచి ఎన్ని అడ్డంకులు వచ్చినా, ఎన్ని అవమానాలు ఎదురైనా అన్నిటిని ఎదుర్కొని ధైర్యంగా కంటోన్మెంట్ ప్రజలతో కులాలకి, మతాలకి, వర్గాలకి అతీతంగా దగ్గరయ్యామన్నారు. గణేష్ గెలుపుకు గ్రేటర్ పరిధిలోని సీనియర్ నాయకులు ఎవరూ ముందుకు రాకపోయినప్పటికీ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వారి సలహాలు, సూచనలు తీసుకొని దాదాపు 15 రోజులు తన అనుచరులతో తీవ్రంగా కష్టపడి, కార్యకర్తలకు అవసరమున్నప్పుడల్లా పక్కనే ఉంటూ, వారికి ధైర్యాన్ని నింపామని రఘునాథ్ యాదవ్ అన్నారు. ఎన్నికలకు వారం రోజుల ముందు నుంచే ప్రణాళికలు, గెలుపుకు కావలసిన వ్యూహాలు సిద్ధం చేసుకుని కంటోన్మెంట్ రాజకీయ చరిత్రనే చక్రం తిప్పామన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఒక్క అసెంబ్లీ స్థానం కూడా కైవసం చేసుకోలేకపోయిందన్న విమర్శకుల నోళ్లు మూతపడ్డాయాని అన్నారు.

ఇండియన్ ఆర్మీగా ఎంపికైన ఆటో డ్రైవర్ కుమారుడు

- హర్షం వ్యక్తం చేసిన అంతారం గ్రామ ప్రజలు

తాండూర్ జూన్ 6 ప్రజా జ్యోతి :– వికారాబాద్ జిల్లా తాండూరు మండలం అంతారం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుర్వ లింగం కుమారుడు కురువ హరీష్ ఎంపికయ్యాడు . దీంతో ఆ కుటుంబంతో పాటు గ్రామంలోని ప్రజలు విద్యావంతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాండూర్ మండలం అంతారం గ్రామానికి చెందిన కురువ లింగం, స్వరూప దంపతుల మొదటి కుమారుడు కురువ హరీష్ ప్రాథమిక విద్యను గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పూర్తి చేశాడు. తదుపరి తాండూరు పట్టణంలోని

జూనియర్ కళాశాలలో పదవ తరగతి వరకు చదువుకొని ఇంటర్ విద్యను పట్టణంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో పూర్తి చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ పోషణ కోసం ఉద్యోగం చేయాలనే తపనతో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొచ్చిన ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ ఉద్యోగానికి ఎంపిక అయ్యాడు. అంతరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కుమారుడు తొలి సారిగా ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ ఉద్యోగానికి ఎంపిక కావడంతో గ్రామంలో వర్షాతిరేకలు వ్యక్తం అయ్యాయి. తొలిసారిగా అంతారం గ్రామానికి చెందిన ఓ యువకుడు ఇండియన్ ఆర్మీలోకి అడుగు పెడుతున్నాడని గ్రామంలోని యువకులు సంతోషం వ్యక్తపరిచారు. అగ్ని వీర్ ఉద్యోగానికి ఎంపికైన యువకుడు కురువ హరీష్ హైదరాబాదులోని గోల్కొండ వద్ద గల ఇండియన్ ఆర్మీ శిక్షణ కేంద్రంలో ఏడు నెలల పాటు శిక్షణ పొందిన తదుపరి స్వగ్రామానికి రావడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. త్వరలోనే ఇండియన్ ఆర్మీ అగ్ని వీర్ ఉద్యోగ బాధ్యతలు స్వీకరించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆటో డ్రైవర్ గా కొనసాగుతున్న లింగం తన ఇద్దరు కుమారులను కూడ చదివిస్తూ వారిని ఉన్నత స్థాయికి తీర్చిదిద్దాలన్నదే లక్ష్యమని గుర్తు చేశారు.

సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ కి న్యాయం చేసిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్...

కూకట్ పల్లి, జూన్ 06 (ప్రజా జ్యోతి) :

మియాపూర్ ఎక్స్ రోడ్ పరిధిలోని "పల్కో సెక్యూరిటీస్ ఆఫీస్ " ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ గత కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్నా సెక్యూరిటీ కార్మికుడు ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కొన్ని అనువార్య కారణాలవల్ల డ్యూటీ మానేశాడు. సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ కు రావలసిన గత మార్చ్, ఏప్రిల్ గత రెండు నెలల వేతనం ఇవ్వాల్సి ఉండగా పల్కో సెక్యూరిటీ ఆఫీస్, వేతనం ఇవ్వకుండా

దుర్భాషలాడి ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్ ను బెదిరించి పంపిస్తున్నారు. ఆ సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి మిత్రులు ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ కార్యాలయం వద్దకు వెళ్లి సెక్యూరిటీ ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కి జరిగిన అన్యాయం గురించి వివరించారు. ఆ తర్వాత వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవిసింగ్ హుటాహుటిన సెక్యూరిటీ పాల్కో సెక్యూరిటీస్ ఆఫీస్ దగ్గరికి వెళ్లి సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ కు మార్చ్, ఏప్రిల్, రెండు నెలల వేత్తనం రావాల్సి ఉండగా వెంటనే మాట్లాడి, సెక్యూరిటీ ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ కు రావాల్సిన వ్లేతనాన్ని ఇప్పించారు. ప్రతాప్ ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవిసింగ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటా...

కూకట్ పల్లి, జూన్ 06 (ప్రజా జ్యోతి) :

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటానని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల

వెంకటేష్ గౌడ్ అన్నారు. డివిజన్ పరిధిలోని ఛత్రపతి శివాజీ నగర్లో రోడ్డు నెంబర్ 1, 4 లో సీసీ రోడ్ల కొరకు గతంలో పదిహేను లక్షల రూపయులు నిధులు మంజూరై, ఇప్పుడు నిర్మాణ పనులు పూర్తయిన, నిర్మాణ దశలో ఉన్న రెండు గల్లీలలోని సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే నిర్మాణ పనులు పూర్తయిన సీసీ రోడ్డును మంచిగా క్యూరింగ్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. నూతన సీసీ రోడ్లు నిర్మించినందుకు కాలనీ వాసులందరు హర్షం వ్యక్తం చేసి కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, అంజయ్య యాదవ్, బాలరాజు, కె.రమేష్, పోశెట్టిగౌడ్, రాజేందర్, పదయ్య, పోచయ్య, ఎల్.రాజు, తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ స్థాయిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రవర్తన

- ఎమోషనల్ బ్లాక్మెయిల్ తో ఎమ్మెల్యే గా గెలుపు
- రాముని పేరు తో బిజెపి రాజకీయం
- బాధితుల సంఘం ఉన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- బాధితులు లేని నిక్కసైన నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్
- కేసీఆర్,కేటీఆర్, పుణ్యాన ఆ మాత్రం ఓట్లు
- టిపిసిసి మెంబర్ పత్తి కృష్ణారెడ్డి

జమ్మికుంట,జూన్6(ప్రజా జ్యోతి): హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సర్పంచ్ వలె వ్యవహరిస్తున్నాడని టిపీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం హుజరాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్వగ్రామం వీణవంకలో బిఆర్ఎస్ ఎక్కువ ఓట్లు వచ్చాయని,హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి తన స్వగ్రామం అయిన సింగపూర్ లో బీజేపీ కి ఎక్కువ ఓట్లు వచ్చి కాంగ్రెస్ కి తక్కువ ఓట్లు వచ్చాయని సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులు సిగ్గుచేటు అన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యేగా గెలిచినప్పుడు వచ్చిన ఓట్లు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి రాకపోవడం చూస్తేనే హుజురాబాద్ ఎమ్మెల్యే మీద ప్రజలకు నమ్మకం, విశ్వాసం పోయిన విషయం అందరికీ అర్థమవు తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేసి ఓటర్ల ని తప్పుదోవ పట్టించి గెలిచారే తప్ప వేరేది కాదన్నారు. దేశంలో నరేంద్ర మోడీ కూడా రాముని పేరును అడ్డం పెట్టుకొని ఓట్లు రాబట్టుకునే ప్రయత్నం చేశారని అన్నారు. రాముడు గుడి కట్టిన రాష్ట్రంలోనే బిజెపికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. 400కు పైగా సీట్లు వస్తాయని చెప్పుకున్న బిజెపి పార్టీ అధికారం కోసం ప్రస్తుతం ప్రాంతీయ పార్టీల సహకారం కోరుతుందన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతో దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం వచ్చిందని, గతంతో పోలిస్తే కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో బలపడిందన్నారు. కరీంనగర్ పార్లమెంటులో కూడా బండి సంజయ్ ని చూసి ఎవరు ఓటు వేయలేదని నరేంద్ర మోడీ రాజకీయంతోనే సంజయ్ గెలిచారన్నారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని అన్నారు. ప్రణవ్ ఎంత సౌమ్యుడు అనే విషయం హుజురాబాద్ ప్రజలందరికీ తెలుసు అన్నారు.హుజురాబాద్ నియోజకవర్గంలో కౌశిక్ రెడ్డి ద్వారా మోసపోయిన బాధితులున్నారని, తప్ప ప్రణవ్ బాధితులు ఎవరూ లేరన్నారు. హుజురాబాద్ లో బిజెపి, బీఆర్ఎస్ కంటే కాంగ్రెస్ పార్టీ ఇక్కడ ఎక్కువ పట్టు ఉందని, కాంగ్రెస్ పార్టీ తర్వాతే ఈ రెండు పార్టీలు ఉంటాయన్నారు..హుజురాబాద్ నియోజకవర్గ లో మొత్తం బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు ఎక్కువగా ఉన్నప్పటికీ 47 వేల ఓట్లు సాధించడం గొప్పేమి కాదన్నారు. వీణవంకలో 500 ఓట్లు వచ్చింది కూడా కౌశిక్ రెడ్డి ని చూసి కాదని మాజీ సీఎం కేసీఆర్ ,కేటీఆర్, వీణవంకలో బస చేసి మీటింగ్ పెట్టడం వల్లే సాధ్యమైంది అన్నారు...ఇప్పటికైనా చిల్లర పనులు మానుకొని ఓటమికి గల కారణాలను వెతుక్కుంటే మంచిదని హితువు పలికారు.ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు ,కొల్లూరి కిరణ్ కుమార్,వేముల పుష్పలత, సుశీల, ఎర్ర రమేష్,మహేశ్వరి,అఫ్సర్ రామరావు, సుంకరి రమేష్,కుర్ర శ్రీనివాస్,వినోద్,నరసింగం,సూర్య, అనిల్, దిక్షిత్.సతీష్ రెడ్డి, లింగారావు,సదానందం,తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు...

ఉచిత వైద్య శిబిరంకు విశేష స్పందన

సుల్తానాబాద్, జూన్ 6 (ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి సేవ సంఘం అడాక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గురువారం స్థానిక శ్రీవాణి జూనియర్ పీజీ కళాశాలలో కరీంనగర్ మేడి కవర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి దాదాపు 150 మందికి డాక్టర్ల బృందం , ఎం డి ఎమర్జెన్సీ ఫిజీషియన్ వేముల సత్యనారాయణ, గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రతిష్టారావు చికిత్సలు నిర్వహించారు రక్త మూత్ర పరీక్షలతో పాటు ఈసీజీ టు డికో పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ మాజీ జెడ్పిటిసి ఐల రమేష్ జిల్లా హడాక్ కమిటీ చైర్మన్ వల్సా నీలయ్య ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన క్యాంపులో మాట్లాడుతూ పద్మశాలి జిల్లా అడాక్ కమిటీ ఆధ్వర్యంలో నిరుపేదలకు మధ్యతరగతి ప్రజలకు మహిళలకు వైద్య సేవ అందించాలనే సంకల్పంతో క్యాంపు నిర్వహిస్తున్నామని కార్పొరేట్ స్థాయిలో అందించే వైద్యాన్ని గ్రామస్థాయికి తీసుకువచ్చి అన్ని వర్గాల ప్రజలకు అందించాలనే సంకల్పంతోనే క్యాంపును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడెపు సుధాకర్, బత్తుల రమేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బూర్ల లక్ష్మీనారాయణ, అడాప్ కమిటీ జిల్లా సభ్యులు పెగడ చందు, డి వి ఎస్ మూర్తి, పద్మశాలి సంఘం సభ్యులు కొండ సత్యనారాయణ, ఆడెపు అంబదాస్, పెగడ పరుశరాములు, దేవసాని లక్ష్మీపతి, గాదాసు రవీందర్, సామల రాజేంద్రప్రసాద్, ఎల్లె రాజు, సుంక మహేష్, సుంక శ్రీధర్, లతోపాటు వైద్య సిబ్బంది ప్రజలు పలువురు పాల్గొన్నారు.

నిరుపేద విద్యార్థికి అండగా యూప్ టివి అధినేత

- డాక్టర్ చదువుకి ప్రతి ఏటా 25వేలు ప్రోత్సాహకం
- రైతు బంధు డబ్బులు పేద విద్యార్థులకు అందజేత
- ప్రజా సేవలో పాడి ఉదయ్ నందన్ రెడ్డి

జమ్మికుంట, జూన్6(ప్రజా జ్యోతి): నిరుపేద విద్యార్థుల చదివే లక్ష్యంగా తనకు వచ్చే రైతుబంధు డబ్బుల నుండి విద్యార్థుల చదువులకు ప్రోత్సాహాన్ని అందిస్తూ వీణవంక కు చెందిన యూప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి విద్యా కుసుమాలకు అండగా నిలుస్తున్నారు..గురువారం వీణవంక మండల కేంద్రంలోని తన నివాసంలో పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట గ్రామానికి చెందిన తడిగొప్పుల ఆశ్రిత కి తన అనుచరులతో 25వేల నగదు అందజేశారు.. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ విద్యార్థిని తడిగొప్పుల ఆశ్రిత మాట్లాడుతూ చిన్నతనంలోనే నాన్న కి పోలియో వచ్చి ఎడమ చేయి పడిపోయిందని,తల్లి సుజాత రోజు వారి కూలీ చేస్తూ తన చెల్లి ఇందు తో పాటు తనను ప్రభుత్వ విద్యాలయాల్లోనే చదివించారని తెలిపింది..ఇంటర్మీడియట్ చదువుతున్న క్రమంలో కుటుంబ ఆర్థిక పరిస్థితులను చూసి ఎలాగైనా డాక్టర్ కావాలని కష్టపడి చదివి 2022వ సంవత్సరంలో నీట్ లో మంచి ర్యాంక్ సాధించి మంచిర్యాల ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించనని తెలిపింది.. తన డాక్టర్ చదువు ఎలాగైనా కొనసాగించాలనే ఉద్దేశంతో యూప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి ని తన బంధువుల ద్వారా కలిసి తన తండ్రి పరిస్థితిని, కుటుంబ నేపథ్యం వివరించిన వెంటనే పాడి ఉదయ్ నందన్ రెడ్డి వెంటనే స్పందించి డాక్టర్ చదువు పూర్తయ్యే వరకు 5 సంవత్సరాలు తనవంతు గా ప్రతి సంవత్సరం 25వేలు అందిస్తానని హామీ ఇచ్చారని, అందులో భాగంగా ఎంబిబిఎస్ రెండవ సంవత్సరానికి గాను గురువారం 25 వేల రూపాయల నగదు వారి అనుచరులు అందించారని వారికి రుణపడి ఉంటానని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. పాడి ఉదయ్ నందన్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని డాక్టర్ చదువు పూర్తయిన తర్వాత నిరుపేద విద్యార్థులకు తన వంతుగా సహాయం చేస్తూ నిరుపేద రోగులకు ఉచిత వైద్యం అందిస్తానని ఈ సందర్భంగా తెలిపారు... ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు పాడి ఉదయ్ నందన్ రెడ్డి అనుచరులు పాల్గొన్నారు..

అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

– 10 లక్షల రూపాయల సొత్తు రికవరీ – బంగారం బైకు నగదు స్వాధీనం – వివరాలను వెల్లడించిన ఏసిపి గజ్జి కృష్ణ

సుల్తానాబాద్, జూన్ 6 (ప్రజా జ్యోతి): దొంగ తనాలను వృత్తిగా ఎంచుకొని నిత్యం చోరీలకు పాల్పడుతూ జైలుకు వెళ్లి తిరిగి వచ్చి మళ్లీ దొంగ తనాలు చేస్తూ అడ్డంగా దొరికిపోయిన అంతర్రాష్ట్ర దొంగల ముఠా వివరాలను పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ వివరించారు. గురువారం సుల్తానాబాద్ సర్కిల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎసిపి మాట్లాడుతూ రాత్రి వేళల్లో తాళం వేసి ఉన్న ఇండ్లను గమనిస్తూ తాళాలు తలుపులు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో భద్రంగా దాచి ఉంచిన బంగారం నగదు ను దొంగ లిస్తూ జల్సాలకు అలవాటు పడిన దొంగలు గుర్రం కోటేశ్వరరావు (29) సంవత్సరాలు ఖమ్మం పోలీస్ కాలనీ రోటరీ నగర్ కు చెందిన వ్యక్తి కాగా మరొకరు షేక్ కాజా గరీబ్ (22) సంవత్సరాలు బాపట్ల జిల్లా కర్లపాలెం కు చెందిన వ్యక్తి మరో దొంగ సాకిని వాసు (33) సంవత్సరాలు ఆటో డ్రైవర్ అగ్రహారం ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తి ముగ్గురు గ్యాంగ్ గా ఏర్పడి పోత్కపల్లి, సుల్తానాబాద్, జూలపల్లి, కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి, ఖమ్మం, లక్షట్ పెట్ ,ధర్మపురి, గంగాధర, ధర్మారం, గ్రామాలలో చోరీలకు పాల్పడ్డారని గతంలో కోటేశ్వరరావు పై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదై జైలు శిక్ష సైతం అనుభవించి వచ్చాడని వివరించారు అలాగే షేక్ కాజా గతంలో గంజాయి కేసులో జైలుకు వెళ్లి శిక్ష అనుభవించారని షాకిని వాసు సైతం గతంలో దొంగతనాలకు పాల్పడి జైలు శిక్ష అనుభ వించారని ముగ్గురు కాల్వ శ్రీరాంపూర్, పొత్కపల్లి, లలో దొంగతనాలకు పాల్పడడంతో సీసీ ఫుటేజీల ఆధారంగా రామగుండం సిపి శ్రీనివాసులు ఆదేశాల మేరకు పోలీసు లు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలింపు ముమ్మరంగా చేపట్టామని నిందితులను ముగ్గురిని అదుపులోకి తీసుకొని 10 లక్షల రూపాయల బంగారం నగదు పల్సర్ ద్విచక్ర వాహనాన్ని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ఇవే కాకుండా నిందితులు తెలంగాణ తోపాటు ఆంధ్రాలో రకరకాల ల జిల్లాలలో దొంగతనాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఏసిపి పేర్కొన్నారు నిందితులను పట్టుకునేందుకు కృషి చేసిన సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి పెద్దపల్లి సిఐ కృష్ణ సర్కిల్ పరిధిలోని ఎస్సైలు శ్రీధర్ ఓంకార్ యాదవ్ అశోక్ రెడ్డి లక్ష్మణ్ రావు సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్ లను అభినందించారు. అనంతరం ఏఎస్ఐ తిరుపతి రత్నాకర్ హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ లఘు రివార్డు లను అందించి అభినందించారు ఈ కార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్ ల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ఘాతానికి గురై మరణించిన

కనకయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్ జూన్ 6 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండలం, కనుకుల గ్రామంలోని మారుతీనగర్ కి చెందిన ఆవుల కాపరి నూనె కనుకయ్య బుధవారం రోజున ఈదురు గాలులతో కరెంట్ వైర్లు తెగిపోవడంతో కనకయ్య ప్రమాదవశాత్తు ఆ వైర్లను తాకడంతో కనుకయ్య తో పాటు తన నాలుగు గేదెలు మరణించడంతో గురువారం సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పోస్టు మార్టం పనులు తొందరగా చేయాలని ఆదేశించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమర్శించి బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ కార్యక్రమంలో మీనుపాల ప్రకాష్ రావు, చిలుక సతీష్, మిస సత్యనారాయణ, అంజయ్య, శ్రీనివాస్, రాంరెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కనుకుల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు

– ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు ఆవునూరి సతీష్

సుల్తానాబాద్, 06(ప్రజా జ్యోతి): ఈ పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి మంద రమేష్ కు ఓట్లు వేసిన పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జిల్లా ధర్మ సమాజ పార్టీ నాయకులు ఆవునూరి సతీష్ పేర్కొన్నారు. గురువారం ఆవు నూరి సతీష్ మాట్లాడుతూ రానున్న రోజులలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ల అందరి మద్దతుతో తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ తోపాటు పార్లమెంటును కైవసం చేసుకునేందుకు ఇప్పటినుండే పార్టీ ప్రణాళికలను ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు విశారదన్ మహారాజ్ సిద్ధం చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం అధికారంలో ఉంటే తప్ప అట్టడుగు వర్గాలకు న్యాయం జరగదని సూచించారు. అగ్రవర్ణాల పార్టీలు అట్టడుగు వర్గాలను కేవలం ఎన్నికల వరకే ఓట్ల రూపంలో వాడుకొని ధనార్జనే ధ్యేయంగా తమ ఆస్తులను పెంచుకుంటున్నారని ఆవునూరు సతీష్ ఆరోపించారు. ప్రజల డబ్బులతో జీతాలు తీసుకుంటూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సమస్యలపై పరిష్కార మార్గాలు చూపడం లేదని స్వార్థ రాజకీయాలను అడ్డం పెట్టుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలు నాయకులకే అభివృద్ధి ఫలాలు అందజేస్తూ, అట్టడుగు వర్గాల ప్రజల ను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవునూరు సతీష్ విమర్శించారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో అట్టడుగు వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలు ఏకమై అగ్రవర్ణ పార్టీలకు బుద్ధి చెబుతారని, ఇప్పుడిప్పుడే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలందరూ చైతన్యవంతం అవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు వివిధ పార్టీల పనితీరును గమనిస్తున్నారని, ధర్మ సమాజ్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

హోటల్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లను తనిఖీ చేసిన మున్సిపల్ సిబ్బంది

సుల్తానాబాద్ జూన్ 6 (ప్రజా జ్యోతి) పెద్దపల్లి జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పలు హోటల్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు రెస్టారెంట్లను మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ తో కలిసి సిబ్బంది తనిఖీ నిర్వహించారు. గురువారం మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న హోటలలో తనకి నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ రానున్న వర్షికాలం దృష్ట్యా ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు హోటళ్లు టిఫిన్ సెంటర్లు రెస్టారెంట్లు పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమలు ఈగలు, కుళ్ళిన పదార్థాలు నిలువ ఉంచకూడదని అలాగే వ్యర్థ పదార్థాలను నిల్వ ఉంచవద్దని స్వచ్ఛమైన మంచినీరును ప్రజలకు అందించాలని ఎప్పటికప్పుడు చెత్త చెదారని తొలగించాలని మున్సిపల్ వాహనానికి అందించి సహకరించాలని వర్షాకాలంలో రుగ్మతలు ఏర్పడే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్క హోటల్ యజమానులు పరిశుభ్రత పాటించాలని ముందు జాగ్రత్తగా తనిఖీలు నిర్వహించి హెచ్చరిస్తున్నామని హెచ్చరికలను పెడచెవిన పెడితే జరిమానాలతో పాటు హోటలను సీట్ చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు రాజకుమార్ మున్సిపల్ సిబ్బందితోపాటు పలువురు పాల్గొన్నారు.

పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా..

- మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ..
- జమ్మికుంటలో వెలిసిన జనసేన ప్లెక్సీలు

జమ్మికుంట, జూన్6(ప్రజా జ్యోతి): ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలలో పిఠాపురం నియోజకవర్గం నుండి 70 వేల పైచిలుకు ఓట్లతో సినీ హీరో జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్ భారీ మెజార్టీతో గెలిపొందడంతో జమ్మికుంట పట్టణంలో పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అంటూ ప్లెక్సీలు వెలిశాయి...పిఠాపురం నుంచి మొదలైన ఎమ్మెల్యే తాలూకా ట్రెండ్ ఇప్పుడు జమ్మికుంట కు వ్యాపించింది. ఆంధ్రప్రదేశ్ లో 21 స్థానాల్లో జనసేన పార్టీ తరుపున పోటీ చేసిన అభ్యర్థులు పనవ్ కళ్యాణ్ చారిష్మా తో 21స్థానాలు గెలిచి దేశ ప్రజల చూపు పవన్ వైపు మల్లెల భారీ మెజార్టీతో ఎమ్మెల్యేలు గెలిచారు... దీంతో పవన్ కళ్యాణ్ అభిమానులు పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అంటూ బైకులపై స్టిక్కర్స్ తో హల్ చల్ చేస్తుంటే అదే ట్రెండ్ హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో ముఖ్యమైన సెంటర్స్ లో ప్లెక్సీలు కట్టి తమ అభిమానాన్ని చాటుకుంటున్నారు.....ఇదే స్థాయిలో ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే లకు,ఎంపీలకు ఈ అభిమానాన్ని వ్యక్త పరుచకపోవడం గమనార్హం..

దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

7 లక్షల 60వేలు విలువగల బంగారు ఆభరణాలు రికవరీ
చాకచక్యంగా కేసును చేదించిన టూ టౌన్ పోలీసులు

కొత్తగూడెం, జూన్ 6, ప్రజాజ్యోతి

గత 15 నెలల క్రితం అనగా ఫిబ్రవరి నెల 2023లో కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సిబి నగర్ నందు నివాసముండే మనోహర్ బాబు అనే వ్యక్తి తన ఇద్దరు పిల్లలు ఒకరు అమెరికాలో మరియు ఒకరు బెంగళూరులో ఉండడంతో వృద్ధ దంపతులు ఇంటి వద్దనే ఉన్నారు. వారి ఇంటి పై భాగంలోని పోర్షన్లో మహావీర్ అనే వ్యక్తి కుటుంబముతో సహా గత నాలుగు సంవత్సరాలుగా అద్దెకు వుంటున్నారు. వీరు అట్టి వృద్ధ దంపతులతో స్నేహంగా, సన్నిహితంగా

ఉంటూ వారి ఇంటికి వేసే రెండవ తాళం యొక్క తాళపు చెవిని దొంగిలించి అదనుచూసి వారు ప్రతి రోజు గుడికి పూజకు వెళ్తారని భావించి రాత్రి పూట వారు టెంపుల్ కి వెళ్ళిన సమయంలో వారికి అనుమానం రాకుండా సదరు మహావీర్ ఆ ఇంటి యొక్క తాళం తీసి వారి ఇంటిలోని బీరువాలో ఉన్న సుమారుగా 117 గ్రాముల బంగారు ఆభరణాలైన నక్లెస్, చైను, నాలుగు గాజులు దొంగిలించి వాటిని తన ఇంట్లో దాచిపెట్టుకున్నాడు. అయితే మనోహర్ బాబు అత్యవసరంగా పని నిమిత్తం తను తన భార్య తెల్లవారుజామునే అమెరికా వెళుతూ వారి ఇంట్లోని నగలు లేకపోవడంతో దొంగతనం జరిగిందని భావించి హడావిడిలో వాళ్ళు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయకుండా వెళ్లిపోవడం జరిగింది. వాళ్లు అమెరికా వెళ్లిపోయిన తర్వాత వాళ్ళ యొక్క మిత్రుడుకి ఫోన్ చేసి పోలీస్ స్టేషన్లో పిటిషన్ ఇవ్వమని చెప్పగా వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి విషయంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా సదరు మనోహర్ బాబు అమెరికా నుంచి రాగా వారి నుంచి పూర్తి సమాచారం తెలుసుకొని దర్యాప్తు ముమ్మరం చేయగా వారి ఇంటి పైన ఉంటున్న మహావీర్ అనే వ్యక్తి ఆ ఇంటిలో దొంగతనం చేశారని అట్టి వస్తులను తను గురువారం అమ్మడానికి వెళుతున్న క్రమంలో పోలీసులు చాకచక్యంగా గోధుమ వాగు బ్రిడ్జి వద్ద పట్టుకొని అతన్ని విచారించగా దొంగతనం చేసింది తానే అని ఒప్పుకోగా అతని వద్ద నుంచి ఒక బంగారు ఆభరణాలను రికవరీ చేసి అతని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం జైలుకు పంపించడం జరిగింది. ఇట్టి సొమ్ము విలువ 7,60,000/-రూపాయలు ఉంటుందని సిఐ రమేష్ వివరాలను వెల్లడించారు.

బోటి తండాలో రహదారిపై మరుగునీరు

కారేపల్లి, జూన్6, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపురం పంచాయతీ బోటి తండా గ్రామంలో రోడ్డుపైనే మరుగునీరు దర్శనమిస్తుంది. బోటితండ గ్రామంలోని భూక్యా సోములు, భూక్యా జీవన్ ఇంటి నుండి వచ్చే నీరు సైడ్ కాలవలోకి

వెళ్లకుండా పక్క ఇంటి వ్యక్తి రోడ్డుపైన అడ్డంగా మట్టి పోశారు. ఈ విషయమై జీవన్, తరుణ్ లు పంచాయతీ కార్యదర్శి రోజాకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. ఈ క్రమంలో గురువారం బాధితులు విషయాన్ని మీడియా దృష్టికి తీసుకుని వచ్చారు వెంటనే ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి రోజా దృష్టికి తీసుకొని వెళ్లగా, ఇప్పటికే ఆ విషయం తమ దృష్టికి వచ్చిందని ఆ ఇంటి పక్కన ఉన్న శ్రీను అనే వ్యక్తికి మట్టి తీయమని చెప్పామని రోడ్డుపైన పోసిన మట్టి తీశాడు కానీ కాలువ మట్టి తీయలేదని ఈరోజు పంచాయతీ సిబ్బందితో మట్టి తొలగిస్తామని పేర్కొన్నారు. సాయంత్రం పంచాయతీ సిబ్బంది సహాయంతో హుటాహుటిన మట్టిని తొలగించి సైడ్ కాలువలోకి నీరుని పంపించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలి

ఖమ్మం ప్రతినిధి జూన్ 6 ప్రజా జ్యోతి

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికగా ఉండేలా యూనిఫామ్స్ కుట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కొనిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా స్వయం సహాయక బృందాలచే పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా యూనిఫామ్స్ కుడుతున్న

మహిళలతో ఆయన మాట్లాడారు. ఎన్ని యూనిఫామ్స్ కుట్టడానికి ఇచ్చారు, రోజుకు ఎన్ని కుడుతున్నారు, ఇప్పటివరకు ఎన్ని కుట్టారు, ఎప్పటి వరకు ఇచ్చినవన్ని పూర్తవుతాయి అని అడిగి తెలుసుకున్నారు. యూనిఫామ్స్ దుస్తులను నాణ్యమైన దారంతో బాగా కుట్టాలని సూచించారు. బటన్, కాజా యంత్రాలతో బటన్లు, కాజాలు వేస్తున్న ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల ఆర్థికాభివృద్ధి కోసం పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అందించిందని తెలిపారు. ప్రభుత్వం అప్పగించిన యూనిఫామ్ కుట్టే పనే కాక, ప్రయివేటుగా బట్టలు కుట్టే పనిని కొనసాగించాలన్నారు. రెగ్యులర్ గా ప్యాంట్, షర్ట్ లు కుట్టడం చేయాలని, లోకల్ మార్కెట్ లో డిమాండ్ ఉన్న దుస్తుల తయారీకి ప్రభుత్వం నుండి స్వయం సహాయక సంఘాల మహిళలకు శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఓ సోమశేఖరశర్మ, ఎంఇఓ శ్యామ్సన్, కొనిజర్ల ఎంపిడివో రోజారాణి, ఏపీఎం సుశీల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలు పాఠశాలలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి

జూన్ 12లోపు విద్యార్థులకు ఏకరూప దుస్తులు పుస్తకాలు పంపిణీ చేయాలి

రైతులందరికీ సరిపడా విత్తనాలను అందుబాటులో ఉంచాలి

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

మండల ప్రత్యేక అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 6, ప్రజాజ్యోతి

జిల్లాలో చేపడుతున్న బడిబాట, పుస్తకాల పంపిణీ, ఏకరూప దుస్తులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీపనులు, పారిశుధ్యం, విత్తనాలు, సీజనల్ వ్యాధులు, త్రాగునీరు తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులతో గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 6 నుండి 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా బడి వయసు పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించే విధంగా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో కల్పించు సదుపాయాల గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటి కి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సదుపాయాలు మౌలిక వసతులు గురించి వివరించాలని అవగాహన కల్పించాలని తెలిపారు. లేబర్ ఆఫీసర్లు బాల కార్మికులను గుర్తించి పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరూ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించు విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

మండల ప్రత్యేక అధికారులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనుల పురోగతి

జిల్లాలో 642 పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన మరమ్మత్తులు అన్ని పూర్తి చేయలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని పాఠశాలను ప్రత్యక్షంగా తనిఖీ చేసి పాఠశాల మరమ్మతులకు మంజూరైన నిధులు చేపట్టిన పనుల వివరాల నివేదికలను అందజేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాల తనిఖీ సమయంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండాలి అని పాఠశాలల్లో చేపట్టిన మరమ్మత్తులు వేరే వివరాలు ఆమె తెలిపారు. జిల్లాలో 80 శాతం పనులు పూర్తి అయినవని మిగిలిన 20 శాతం పనులు జూన్ 12 నాటికి పూర్తి అవ్వాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తకాల పంపిణీ

జిల్లాలో 85% పుస్తకాలు అన్ని మండల కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. సోమవారం నాటికి అన్ని పాఠశాలలకు పంపిణీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ప్రతి పాఠశాలను తనిఖీ

చేసి ఎన్ని పుస్తకాలు వచ్చాయి, ఎన్ని పుస్తకాలు విద్యార్థులకు పంపిణీ జరిగాయి అన్న వివరాలు పాఠశాల ప్రధానోపాధ్యాయుల నుండి అడిగి తెలుసుకొని పర్యవేక్షణ జరపాలని ఆదేశించారు. జూన్ 12వ తారీఖున విద్యార్థులు పాఠశాల కు వచ్చేనాటికి ప్రతి విద్యార్థికి పుస్తకాలు పంపిణీ పూర్తి అవ్వాలని ఆదేశించారు.

ఏకరూప దుస్తుల పంపిణీ

జిల్లాలో 1299 పాఠశాలలకు గాను అవసరమైన 63, 399 ఏకరూప దుస్తులకు గాను 50,300 ఏకరూప దుస్తులు తయారీ పూర్తి అయినవ ని మిగిలిన 13,099 ఏకరూప దుస్తుల తయారీ రానున్న రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తయారీ అయిన ఏకరూప దుస్తులు అన్ని పాఠశాలలకు పంపిణీ పూర్తి 10 వ తారీకు లోపల పూర్తిచేయాలని ఆదేశించారు. 12వ తేదీన విద్యార్థులు పాఠశాలలకు ఏకరూప దుస్తులు ధరించి వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు ఏకరూప దుస్తుల తయారీ కేంద్రం ను సందర్శించి వారికి నిర్దేశించిన ఏకరూప దు స్తుల వివరాలు, పూర్తి చేసిన వివరాలను పర్యవేక్షించాలని 8వ తారీకు లోపు దుస్తుల తయారీ పూర్తి చేయాలని, 10 మరియు 11 తేదీలలో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

పారిశుద్ధ్యం

రానున్న వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. జూన్ 12న పాఠశాలల ప్రారంభం నాటికి ప్రతి పాఠశాల పరిసరాలు, తరగతి గదులు,మరుగుదొడ్లు, మరియు తాగునీరు తదితర అన్ని సదుపాయాలు కల్పించాలని ఆమె తెలిపారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి కాలువలను శుభ్రం చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తీసివేయాలని ఆదేశించారు. రహదారుల పైకి వచ్చిన చెట్ల కొమ్మలను తొలగించాలని,పాత భవనాలు, ప్రహరీ గోడలు ఎక్కడ ఉన్నాయో గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. శిధిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి ప్రజలకు అవగాహన కల్పించి ఖాళీ చేయు విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. క్లీన్ అండ్ గ్రీన్ అని కార్యక్రమం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్ ప్రాంతాలు, వైకుంఠధామాలు మరియు పల్లె ప్రకృతి వనాలు లో పారిశుధ్య పనులు చేపట్టాలని, పిచ్చి మొక్కలను తీసివేయాలని, మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోఏదైనా అపరిశుభ్రం కనపడినా,ఏదైనా సమస్య తలెత్తినా సంబంధిత అధికారుల ద్వారా సమస్యను వెంటనే పరిష్కరించాలని లేనిచో తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు

జిల్లాలో రానున్న వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించాల్సిన జాగ్రత్తలు, తీసుకోవలసిన చర్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే నిర్వహించాలని,నీటి కుంటలు, పాత గృహాలు మరియు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి బ్లీచింగ్ చేయాలని, డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె తెలిపారు. జిల్లాలో ఎక్కువ వ్యాధులు నమోదయ్యే ప్రాంతాలను గుర్తించి, వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని, సురక్షితమైన తాగునీరు అందించాలని ఆమె అధికారులను ఆదేశించారు, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కొరకు జిల్లా కేంద్రంలో హెల్ప్ లైన్ 8688180344 ఇమాన్యుల్ నెంబర్ను ఏర్పాటు చేయటం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

రైతులకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉంచాలి

జిల్లాలో వర్షాకాలం సాగుకు సరిపడా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో రెండు లక్షల ఇరవై వేల ఎకరాల్లో పత్తి సాగుకు 541000 ప్యాకెట్ల పత్తి విత్తనాలు అవసరమని, జిల్లాలో 4,94,000 ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని,564 దుకాణాల ద్వారా రైతులకు ఇబ్బందులు లేకుండా అమ్మకాలు చేపడుతున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 1,05,000 ప్యాకెట్ల పత్తి విత్తనాల అమ్మకం జరిగిందని తెలిపారు. జిల్లాలో నకిలీ విత్తనాల అరికట్టేందుకు గాను జిల్లాలో రెండు టాస్క్ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ప్రతి దుకాణాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు. దుకాణాన్ని తనిఖీ చేయు సందర్భంలో స్టాక్ రిజిస్టర్, విత్తనాలు ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయి, రసీదు పుస్తకం మరియు ప్రతిరోజు రైతు అమ్మకం రిజిస్టర్ తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డీలర్లు నిర్ణీత ధర కంటే ఎక్కువ ధరకు విత్తనాలను అమ్మిన,నకిలీ విత్తనాలను అమ్మిన లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ప్రతి దుకాణంలో విత్తనాల స్టాక్ బోర్డ్ లో నమోదు చేయాలని తెలిపారు.రైతులు కొనుగోలు సమయంలో తప్పకుండా రసీదులు తీసుకోవాలని, కొనవద్దని కలెక్టర్ కోరారు.

త్రాగునీరు..

జిల్లాలో వేసవి కాలంలో తాగునీటి ఎద్దటి కలకకుండా అధికారులు తీసుకున్న చర్యలు అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. ఈ గ్రామపంచాయతీలో రిజిస్టర్ ను తప్పనిసరిగా నమోదు చేయాలనిఅధికారులను ఆదేశించారు. రిజిస్టర్లో క్లోరినేషన్ వివరాలు నీటి సరఫరా వివరాలు కచ్చితంగా నమోదు చేయాలని, మండల ప్రత్యేక అధికారులు రిజిస్టర్ను తనిఖీ చేయాలని ఆదేశించారు. త్రాగునీటి ట్యాంకుల మూతలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల అనుసారం మిషన్ భగీరథ నూతన యాప్ అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటి వరకు మిషన్ భగీరథ కింద 2, 30000 మంచినీటి కనెక్షన్లు ఉన్నాయని, ,సరైన సమాచారం అందుబాటులో ఉంచటం కోసం ఈ యాప్ ద్వారా సోమవారం నుండి జిల్లాలో సర్వే నిర్వహించడం జరుగుతుందనిఆమె తెలిపారు. ప్రతి గృహానికి కులాయి తప్పనిసరిగా ఉండాలి అనే ఉద్దేశంతో ఈ సర్వే నిర్వహించడం జరుగుతుందని,సర్వేలో నిర్దేశిత యాప్ ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న కులాయి, వాటికి నీటి వచ్చే నీటి సరఫరా తదితర వివరాలను పొందుపరచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు,రానున్న రెండు రోజుల్లో ఈ యాప్ వినియోగంపై అంగన్వాడీ కార్యకర్తలు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మండల ప్రత్యేక అధికారి తమ తనిఖీలు మరియు పరిశీలనలు తగు ఫోటోలతో నివేదికలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులుతదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరగాలి

బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి కలెక్టర్ ప్రియాంక అల

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 6, ప్రజాజ్యోతి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో

భాగంగా గురువారం పాల్వంచ మండలంలోని పీయం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రారంభోత్సవ ర్యాలీలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అల పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగామొదటగా కలెక్టర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ప్రైవేటు బడి వద్దు, ప్రభుత్వ బడి ముద్దు, అమ్మ ఒడి- ప్రభుత్వ బడి అనే నినాదాలతో తో శాస్త్రి రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. శాస్త్రి రోడ్లో మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేసి, ప్రభుత్వ బడుల్లో కల్పించే సదుపాయాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. 6నుండి 19 వరకు జరిగే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా, ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల వివరాలను, వాళ్ళు చదువుతున్న పాఠశాలల వివరాలను తెలుసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సదుపాయాల గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేశామని, నూతన హంగులతో విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలుకుతామని

కలెక్టర్ తెలిపారు. 12న విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి ముందే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని దానికి తల్లిదండ్రులలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అంగన్వాడి టీచర్లు, ఆయాలు తమ కేంద్రంలోని పిల్లల తల్లిదండ్రులు కు ప్రభుత్వ పాఠశాలలో కల్పించే సదుపాయాలపై అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలలో చేరే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన, జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.వెంకటేశ్వర చారి, జిల్లా సంక్షేమ అధికారి విజేత, జిల్లా విద్యా శాఖ కోఆర్డినేటర్, పాల్వంచ ఎంపీడీవో, ఎంఎన్ఓ మున్సిపల్ కమీషనర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా మారిన డొంక రహదారి

కారేపల్లి, జూన్ 6, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామపంచాయతీ చిమ్మా తండ గ్రామ సమీపంలో రైతుల చేలకు వెళ్లే డొంక రహదారి మార్గం వివాదాస్పదంగా మారింది. గతంలో ఈ రహదారి మార్గం ద్వారా చేలకు వెళ్లాలంటే రైతులు నానా ఇబ్బందులు పడేవారు. సమస్యను గుర్తించిన మాజీ సర్పంచ్ గుగులోతు పద్మ మంగ్య నాయక్ చొరవతో డొంకదారిని రహదారి మార్గంగా మార్చారు, అయితే రహదారి పక్కన గతంలో వరద నీరు క్రిందకు వెళ్ళిపోయేది అయితే పలువురు రైతులు తమ చేలగట్లకు మట్టి వేయడంతో వరద నీరు క్రిందికి పోయే మార్గం లేదు ఈ క్రమంలో రహదారి ప్రక్కనే ఉన్న గుగులోత్

వస్య ఇటీవల రహదారి మార్గం పైకి మట్టి పోశాడు దీంతో వరద నీరు రహదారిపైనే నిలిచిపోయే అవకాశాలు ఏర్పడ్డాయి. ఈ విషయమై పలువురు రైతులు వరద నీరు పోయే మార్గం లేదని ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. అయితే గురువారం ఉదయం పలువురు రైతులు గుగులోతు మంగ్య నాయక్ వివాదాస్పద రహదారి మార్గం వద్ద రైతులతో మాట్లాడిన ఎటువంటి పరిష్కారం లభించలేదు, ప్రధానంగా దిగువ భాగంలో ఉన్న రైతులు సమన్వయంతో ఆలోచిస్తేనే సమస్య పరిష్కారమయ్యే అవకాశాలు ఉన్నాయి, అయితే దిగువ ప్రాంతానికి వెళ్లే రైతులు మల్లాది వెంకట్రావు, చెరుకుమళ్ళ శ్రీను, కొత్త సత్యనారాయణ, వీరు నాయక్, తోటకూర వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారుల జోక్యంతోనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

దాసరి సేవలు సమాజానికి అవసరం: ఎమ్మెల్యే

బేతుపల్లి చెరువులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్
ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న దాసరి కుటుంబ సభ్యులు

సత్తుపల్లి జూన్ 6 ప్రజా జ్యోతి ఆర్.సి:

నేటి సమాజంలో ఎంతోమంది స్వార్థంతో జీవిస్తుంటారు... సమాజానికి ఏమి సేవ చేయాలి అనుకునేవారు అరుదుగా దొరికే ఆణిముత్యాలు దాసరి కుటుంబం అని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన మండల పరిషత్ ఉప అధ్యక్షుడు దాసరి వెంకట్రామిరెడ్డి (చిట్టి నాయన) రాజకుమారి ల ఏకైక కుమారుడు దాసరి మధుమోహన్ రెడ్డి(మధుబాబు) సేవలు సమాజానికి ఎంతో అవసరమని కొనియాడారు. నేటి సమాజంలో స్వార్థంతో ఉన్నవారు ఎక్కువగా ఉన్నారని ప్రజలకు సేవ చేసే ఉద్దేశం వీరికి కలగటం గంగారం గ్రామ ప్రజలు చేసుకున్న అదృష్టం అన్నారు. గంగారం గ్రామంలో వెలుగు కోసం 150 కరెంట్ స్తంభాలను ఏర్పాటు చేయటం, గణేష్ బతుకమ్మ నిమజ్జనం కోసం భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు చెరువులోకి ర్యాంప్ కోసం పనులు చేపట్టేందుకు గురువారం ఇరిగేషన్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాసరి కుటుంబం ఎన్నో సంవత్సరాల నుంచి ప్రజలకు సేవ చేస్తున్నారని గతంలో నిరుపేదలకు నిత్యవసర సరుకులు, గుడి నిర్మించడం ,పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం విద్యార్థులకు ఉచితం నోట్ బుక్స్ పంపిణీ చేయడం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు నగదు అందజేయడం గంగారం పాకల గూడెం రామ గోవిందపురం వంటి గ్రామపంచాయతీలు ఉచిత మంచి నీటిని అంద చేయడమే కాకుండా, ఆపద లో ఉన్నవారికి నేనున్నానంటూ ధైర్యాన్ని నూరిపోస్తున్న మధు మోహన్ రెడ్డి వారి తల్లిదండ్రులను అభినందించారు. సమాజం కోసం పాటుపడే వారికి నేను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. బేతుపల్లి చెరువు చుట్టూ మట్టి తోలించి టూరిజం స్పాట్ గా ఏర్పాటు చేయటం సొంత ఖర్చులతో

ప్రజల అవసరాల కోసం వీరు ముందుకు రావడం అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. ఆమె వెంట కోలగట్ల చెన్నకేశవరావు, కావేటి అప్పారావు, కరాటే రమేష్, జల్లిపల్లి వాసు, కర్నాటి వెంకట్రావు, యామాల ముత్యాలరావు, చిమట వెంకటేశ్వరరావు, మొగిలిచర్ల మోహనా చారి, పారేపల్లి బాలాజీ, చిన్నివెంకటేశ్వరరావు, కాలసాని నాగేశ్వరరావు, చిన్ని వెంకటేశ్వరరావు, కోటమర్తి జవహర్లాల్, కోటమర్తి రమేష్, నడ్డి రాంబాబు, పలపర్తి మోహన్రావు ,పాకనాటి రాములు, కొండపల్లి పల్గుణుడు, బత్తుల నారాయణ, బండారు మారేష్, బత్తుల కోటయ్య, బండారు చినబాబు, సమయంతులు బ్రదర్స్, బెజవాడ శ్రీనివాసరావు, వాడే మల్లేష్, షేక్ సుభాని, బెజవాడ మనోజ్, వుకే చలమారావు, కంచి శ్రీనివాసరావు, బండారు జగదీష్, యామాల భోగేశ్వరరావు, ముత్తా అబ్బులరావు తదితరులు ఉన్నారు.

పవన్ కళ్యాణ్ గెలుపు అభివృద్ధికి మలుపు

మున్నూరు కాపు మహిళా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు
పవన్ గెలుపుతో మున్నూరు కాపు ల్లో రాజకీయ చైతన్యం
మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకు రాలు నూనె సులోచన

కోదాడ టౌన్ జూన్ 6 (ప్రజా జ్యోతి)
సూర్యాపేట జిల్లా, జూన్ 6:జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి గెలవడం ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి శుభసూచకమని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నాయకురాలు నూనె సులోచన అన్నారు.గురువారం కోదాడ పట్టణం లో మున్నూరు కాపు మహిళా సంఘం రామిశెట్టి కృష్ణవేణి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబు రాలు

నిర్వహించారు. జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని నియోజకవర్గాల్లో ప్రజా ఆదరణతో భారీ మెజార్టీతో విజయం సాధించింది అన్నారు. మున్నూరు కాపు లు రాజ్యాధికారం కోసం ఏకం కావాలన్నారు.పవన్ కళ్యాణ్ గెలుపుతో మున్నూరు కాపు ల్లో రాజకీయ చైతన్యం పెరిగిందన్నారు. మున్నూరు కాపు లు రాజకీయాల్లో రాణించాలన్నారు. పవన్ కళ్యాణ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు ఎంపీపీ బండ్ల ప్రశాంతి, డాక్టర్ గంటా నాగమణి, కనకదుర్గ, గురు లక్ష్మి ,దేవి, ప్రమీల, ప్రియాంక ,రేణుక, శ్రీదేవి ,లక్ష్మీ ప్రసన్న, భారతి, జ్యోతి ,మల్లేశ్వరి, ఉ మా, ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

ఇక సింగరేణిని పరుగులు పెట్టిద్దాం

మొదటిపేజీ తరువాయి..

నిలిచిన సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగులకు అందించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కార్మికుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుతం ప్రైవేటు

రంగంతో పోటీ పడేలా మన సామర్థ్యాలను, ఆలోచనా విధానాలను మార్చుకొని ముందుకు సాగాలని సూచించారు. సింగరేణి వ్యాపార విస్తరణకు మంచి అవకాశాలు ఉన్నాయని.. అందరు అధికారులు, ఉద్యోగులు తమ బాధ్యతలను సమర్థవంతంగాసకాలంలో నిర్వహించగలిగితే సంస్థను దేశంలోనే అత్యున్నత స్థాయిలో నిలబెట్టవచ్చని సీఎండీ ధీమా వ్యక్తం చేశారు. సంస్థ చేపట్టిన ప్రాజెక్టులు, కొత్త కార్యక్రమాలను వేగంగా పూర్తి చేసేందుకు తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈ విషయంలో అన్ని విభాగాలు సమన్వయంతో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి 25కు పైగా శాఖల అధిపతులతో గురువారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు ఉత్పత్తి, రవాణాలపైనే నెలవారీగా సమీక్షలు నిర్వహించడం జరిగిందని.. ఇకపై ఇతర విభాగాల పనితీరుపైనా నెలవారీగా సమీక్ష నిర్వహించడం జరుగుతుందని సీఎండీ బలరాం తెలిపారు. ఆయా విభాగాలకు అప్పగించిన పనుల పురోగతిని నెలవారీగా తెలుసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

ముఖ్యంగా పని గంటల వినియోగంతోపాటు మానవ వనరులను సద్వినియోగం చేసుకోవడం అత్యంత కీలకమని తెలిపారు. విధుల పట్ల అలసత్వం, లక్ష్య సాధన పట్ల నిర్లక్ష్యం చూపే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఆయా విభాగాల పనితీరులో మెరుగుదల కనిపించకపోయినా.. అప్పగించిన పనులను పూర్తి చేయకపోతే కఠిన చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని హెచ్చరించారు. అదే సమయంలో సంస్థ ఉన్నతికి అంకిత భావంతో పనిచేసే వారికి మంచి గుర్తింపు ఇస్తామని తెలిపారు. ఉత్పత్తితోపాటు సంక్షేమం, రక్షణకు యాజమాన్యం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, రక్షణ విషయంలో అత్యాధునిక సాంకేతికత వినియోగానికి ఖర్చుకు వెనకాడకుండా చర్యలు తీసుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా సీఎండీ గుర్తు చేశారు. కంపెనీ అభివృద్ధికి ఇచ్చే మంచి సూచనలను స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.

లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా

రాహుల్ ?

మొదటిపేజీ తరువాయి..

రాహుల్ గాంధీకీ ఆ అవకాశం దక్కవచ్చని కొందరు అంచనా వేస్తున్నారు. బీజేపీ తరవాత ఎక్కువ సీట్లు వచ్చింది కాంగ్రెస్‌కే. అంటే ప్రతిపక్ష హోదా ఈ పార్టీకి వచ్చేసింది. అందుకే ఈ పార్టీకి చెందిన రాహుల్ గాంధీనే ప్రతిపక్ష నేతగా ఉంటారన్న చర్చ మొదలైంది. ప్రతిపక్షనేత గట్టిగా ఉంటేనే లోక్‌సభలో వాణి

వినిపించడానికి అవకాశం ఉంటుంది. ప్రతిపక్ష నేతలకు ప్రాధాన్యం ఉంటుంది. కేబినేట్ మోదా కూడా వస్తుంది. ఈ క్రమంలో నాయకుడిగా ఎదుగేందుకు అవకాశం కూడా ఉంటుంది. రాహుల్ గాంధీయే విపక్ష నేతగా ఉండాలని కాంగ్రెస్ శ్రేణులు కూడా కోరుకుంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ సీనియర్ నేతలు ఈ ప్రతిపాదన తీసుకొచ్చారు. అయితే...కాంగ్రెస్ పార్లమెంటరీ మీటింగ్‌లో దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలున్నాయి. ఇదే సమయంలో కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ రాహుల్ గాంధీయే ప్రతిపక్ష నేతగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. ట్విటర్‌లో ఓ పోస్ట్ పెట్టారు. నేను ప్రజలను ఓట్లు అడిగింది రాహుల్ గాంధీ పేరు చెప్పుకునే. లోక్‌సభలో ఆయనే ప్రతిపక్ష నేతగా ఉండాలి. ఎన్నికైన కాంగ్రెస్ ఎంపీలంతా ఈ ప్రతిపాదనకు మద్దతునిస్తారని అనుకుంటున్నాను. కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఏం నిర్ణయిస్తుందో వేచి చూస్తాం అని ట్వీట్ చేశారు.

సకాలంలో వర్షాలు.. సాగుతున్న ఏరువాక

రైతులు, కూలీలు బిజీబిజీ...

సంస్థాన్ నారాయణపురం, జూన్ 06, (ప్రజాజ్యోతి) :
రాష్ట్రంలో, దేశంలో శాసనసభ పార్లమెంటు ఎన్నికల కోలాహలంలో పాల్గొన్న రైతులు, కూలీలు ఇక ఏరువాక బాట పట్టారు. రైతన్నలు విత్తనాలు నాటడానికి రోహిణి కార్తె సరైన సమయం కావడం, వర్షాలు సైతం సకాలంలోనే కురుస్తుండడంతో రైతులు వ్యవసాయం బాట పట్టారు. రైతన్నలు కూలీలు విత్తనాలు నాటే కార్యక్రమంలో నిమగ్నమైపోయారు. ఇప్పటికే దుక్కులు దున్ని భూములను చదును చేసుకున్న రైతన్నలు వర్షాలు రావడంతో విత్తనాలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గతంలో రైతన్నలు పశువులు, దున్న పోతు లను కట్టి కర్ర నాగళ్ళతో వ్యవసాయం చేస్తూ సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పాటించేవారు. పాత పద్ధతుల వలన శ్రమ ఎక్కువ, సమయం వృధా అయ్యేది. మనుషులు, కూలీలు, పశువులు ఎక్కువ సంఖ్యలో ఉపయోగించేవారు.

ఈ పద్ధతుల్లో సమయం ఎక్కువ శ్రమ ఎక్కువ అయ్యేది. దిగుబడి కూడా తక్కువగా వచ్చేది. నేడు ఆధునిక యంత్రాలను ఉపయోగించి నూతన పద్ధతుల్లో రైతన్నలు వ్యవసాయం చేస్తున్నారు. ట్రాక్టర్ల ద్వారా దుక్కులు దున్నడం వలన తక్కువ సమయంలో ఎక్కువ భూభాగంలో వ్యవసాయం చేస్తున్నారు. నూతన పద్ధతుల్లో దిగుబడి పెరిగినా పెట్టుబడులు కూడా అదే స్థాయిలో పెరిగిపోవడం కొంత ఇబ్బందిగా మారిందనే చెప్పవచ్చు. ఇటీవల కూలీలు, యంత్రాలు, విత్తనాలు, ఎరువుల ధరలు పెరిగిపోవడంతో పెట్టుబడులు అధికమయ్యాయిని రైతులు వాపోతున్నారు.

విత్తనాలు నాటే సమయం తో పాటు సకాలంలో వర్షాలు కురిస్తేనే పత్తి ఇతర వాణిజ్య పంటలు రైతులకు లాభదాయకంగా ఉంటాయి. లేదంటే రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశాలు మెండుగానే ఉంటాయి. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తూ మట్టి పరీక్షలు చేయించి వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుంటూ పంటలు వేస్తే లాభదాయకంగా ఉండే అవకాశాలుంటాయి. కానీ వ్యవసాయ అధికారులు సకాలంలో రైతులకు మట్టి నమూనా పరీక్షలు చేయకపోవడం వలన రైతులంతా మూస పద్ధతిలో పత్తి పంట లేదంటే వరి పంటలు ఎక్కువగా పండిస్తున్నారు. నల్లరేగడి నేలలు పత్తి పంటలకు అనుకూలంగా ఉంటాయి. ఎర్ర నేలలు, దుబ్బ నేలలో పత్తి పంటలు వేస్తే వర్షాలు సకాలంలో కురువకపోతే బెట్టికట్టి పోతుంటాయి. దీనివల్ల రైతులు నష్టపోయే ప్రమాదం పొంచి ఉ

ంటుంది. వ్యవసాయ అధికారులు నేల రకాలను బట్టి పంటలను వేసే విధానాన్ని రైతులకు నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని పలువురు రైతులు వివరిస్తున్నారు. సంస్థాన్ నారాయణపురం మండల వ్యాప్తంగా 11 వేల 127 మంది రైతులు 22 వేల 293 ఎకరాలలో పత్తి పంటను సాగు చేస్తున్నారు. 7 వేల 62 మంది రైతులు 10 వేల 512 ఎకరాలలో వరి, ఇతర పంటలను సాగు చేస్తున్నారు. మండలంలో ఎటువంటి సాగునీరు అందించే ప్రాజెక్టులు లేకపోవడం వల్ల అధిక శాతం భూములలో వర్షాధారం పైనే పత్తి ఇతర వాణిజ్య పంటలను సాగు చేస్తున్నారు. కొందరు బోరు బావులను తవ్వుకొని వరి పంటలను సాగు చేస్తున్నారు. మరికొందరు రైతులు చెరువులు నిండిన ప్రాంతంలోనూ వరి పంటను సాగు చేస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో సరియైన వర్షాలు లేక చెరువుల్లోకి నీరు చేరలేదు. దీనితో బోరు బావులు, చెరువుల కింద సాగు చేసే వరి పంటలు మధ్యలోనే ఎండి పోయి రైతులు నష్టాలను ఎదుర్కొన్నారు. ఈ సంవత్సరమైనా సకాలంలో వర్షాలు కురిసి పంటలు ఆశించిన స్థాయిలో పండాలని రైతులు ఆశిస్తున్నారు.

విత్తన విక్రయ షాపులలో విత్తన నిల్వల వివరాల పట్టిక రైతులకు అర్థమయ్యేలా తెలుగులో ఉంచాలి జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

ఖమ్మం ప్రతినిధి జూన్ 6 ప్రజా జ్యోతి.
విత్తన విక్రయ షాపులు, తమ షాపులో ఉన్న విత్తనాలు, నిల్వ వివరాలు రైతులకు అర్థం అయ్యేలా తెలుగులో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్, స్థానిక గాంధీ చౌక్, బర్మా షెల్ రోడ్ లోని విత్తన, ఎరువుల విక్రయ దుకాణాలను

కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్, షాపులలో స్టాక్ రిజిస్టర్, ఇన్వాయిస్ బుక్, బిల్ బుక్ లను, విత్తన బస్తాలపై లాట్ నంబర్, ఎం.ఆర్.పీ. రేటు, బ్యాచ్ నెంబర్, గడువు తేదీ తదితర వివరాలను పరిశీలించారు. ఎరువులు, విత్తన అమ్మకాలకు తగిన అనుమతులు పొందిన పత్రాలను పరిశీలించి, దుకాణదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు ఏ ఏ ప్రాంతాల నుండి వస్తున్నది, ఏ ఏ రకాలు అడుగుతుంది అడిగి తెలుసుకున్నారు. ఇతర షాపులకు అమ్మినది, రైతులకు నేరుగా అమ్మినది రిజిషర్లు విడి విడిగా నిర్వహించాలన్నారు. షాపుల వద్ద విత్తన కొనుగోలుకు వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడారు.

ఎక్కడి నుండి వచ్చింది, ఏ పంట సాగు చేస్తున్నది, గత సీజన్ లో ఏ పంట సాగు చేసింది, ఏ రకం విత్తనాలు కొంటున్నది, షాపు వారు ఎం.ఆర్.పి. రేటుపై ఇస్తున్నారా, అదనంగా అడుగుతున్నారా అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ లో 240 రకాలు ఉన్నట్లు, ప్రతి రకం ఒకే విత్తనాలని, ఒకే దిగుబడి ఇస్తాయని, పేరును చూసి, అదే రకం విత్తనాలు కావాలని, ఆ రకానికి డిమాండ్ పెంచి, రైతులు ఇబ్బందులు పడొద్దని తెలిపారు. భూమి పరిస్థితి, యాజమాన్య పద్ధతులను బట్టి, దిగుబడి ఉంటుందని, విత్తన రకాన్ని బట్టి కాదని, అన్నిటికీ సమాన దిగుబడి వస్తుందని అన్నారు. రైతులు తమ భూముల్లో ఒకటికి మించి రకాల విత్తనాలను కొనుగోలు చేసి సాగుచేయాలని కలెక్టర్ అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా గల అన్ని ఎరువులు, విత్తన విక్రయ దుకాణాలలో వ్యవసాయ, రెవెన్యూ, పోలీసు అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని అన్నారు. నకిలీ, నాసిరకం విత్తనాలు, ఎరువుల కారణంగా ఎక్కడ కూడా ఏ ఒక్క రైతు నష్టపోకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగించాలని తెలిపారు. పోలీసు, రెవెన్యూ అధికారులను సమన్వయము చేసుకుని అన్ని దుకాణాలలో క్షుణ్ణంగా తనిఖీలు చేయాలన్నారు. నకిలీ ఎరువులు, విత్తన విక్రయాలను ఎంతమాత్రం సహించేది లేదని, రైతులను నష్టపరిచే చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. జిల్లాలో విత్తనాలు ఎలాంటి కొరత లేదని, అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు. రైతులు ప్యాక్ చేసిన విత్తనాలు మాత్రమే కొనాలని, లూజ్ విత్తనాలు, సీల్ తీసిన విత్తనాలు కొనవద్దని ఆయన అన్నారు. విత్తనాలు కొనే ముందు రైతులు హాలోగ్రామ్ చూసి కొనాలని ఆయన తెలిపారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలోను, రైతు వేదికల వద్ద రైతులకు అవగాహన కార్యక్రమాలు విస్తృత పరచాలన్నారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస రావు, ఖమ్మం అర్బన్ మండల వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, అధికారులు, తదితరులు ఉన్నారు.

తెలంగాణపై బిజెపి ప్రత్యేక ఫోకస్

మొదటిపేజీ తరువాయి..

డైరెక్టరేట్ వంటి సంస్థలు ఏ క్షణంలోనైనా రంగంలోకి దిగవచ్చని లీకులు ఇచ్చారు. నీటిపారుదల శాఖకు చెందిన అనుచిత చెల్లింపులకు సంబంధించి నిర్దుష్టమైన ఆధారాలు కేంద్ర ప్రభుత్వ వద్ద ఉన్నాయిన బిజెపి నేతలు బాహాటంగగానే చెబుతున్నారు. జైలుకు పంపుతామని పదేపదే చెబుతూ వచ్చారు. ఆంధ్రప్రదేశ్ విషయం ఎలా ఉన్నప్పటికీ తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ పట్టుదల ఇప్పుడు మరింతగా పెరిగింది. తమ బలం పెరిగిందన్న ధీమాలో ఉ న్నారు. కాంగ్రెస్‌కు తామే ప్రత్యామ్నాయం అని చెబుతున్నారు. ఇకపోతే బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి బీజేపీతోనే సాధ్యమని రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేర్కొన్నారు. సాధారణ కార్యకర్త సైతం అత్యున్నత పదవిని అందుకోవడం బీజేపీలోనే జరుగుతుందని చెప్పారు. తెలంగాణ అభివృద్ధిపై బీజేపీ ప్రత్యేక దృష్టి సారించిందని అంటున్నారు. బీజేపీకి కులం, మత భేదాల్లేవని.. పేదరికమే ప్రాథమికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని వెల్లడించారు. ప్రజాధనాన్ని తన కోసం కేసీఆర్ దుబారా చేయడాన్ని ప్రజలు సహించలేదని, అందుకే ఎన్నికల్లో ఓడించారని అన్నారు.

స్టాక్‌మార్కెట్‌లో భారీస్కామ్

మొదటిపేజీ తరువాయి..

ఈ విషయం ఆయనకు ఎలా తెలుసని ప్రశ్నించారు. ఇది స్టాక్ మార్కెట్లో అత్యంత పెద్ద స్కాం అన్నారు. స్టాక్ మార్కెట్ల విషయంపై మొదటిసారిగా ప్రధాని మోదీ మాట్లాడారన్నారు.

ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా తమ విధులను దుర్వినియోగం చేశారన్నారు. జూన్ 3 పెరిగిన స్టాక్ మార్కెట్లు.. జూన్ 4న పడిపోయాయన్నారు. ఎన్నికల అనంతరం మీడియా తప్పుడు ఎగ్జిట్ పోల్స్ ఇచ్చే విషయంలో మోదీ ప్రమేయం ఉందని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ విరుచుకుపడ్డారు. 20 కోట్ల మంది భారతీయులు స్టాక్ మార్కెట్లపై ఇన్వెస్ట్ చేశారన్న ఆయన... మోసాలపై జెపిసి విచారణ జరగాలని అన్నారు. ఫారెన్ ఇన్వెస్టర్లకు .. ఎగ్జిట్‌పోల్స్‌కు ఏమైనా సంబంధం ఉందా.. ఎగ్జిట్ పోల్స్ చేసిన వారికి బీజేపీతో సంబంధం ఉందా.. స్కాక్ మార్కెట్ల పడిపోవడంతో ఇన్వెస్టర్లు 30 లక్షల కోట్లు నష్టపోయారన్నారు. బీజేపీ ఇంటర్నల్ సర్వేలో 220 సీట్లు వస్తాయని ముందే వారికి తెలుసన్నారు. ఎన్నికల తరువాత షేర్లు పెరుగుతాయని ప్రధానిమోదీ, హోం మంత్రి అమిత్ షా పదే పదే ఎందుకు చెప్పాల్సి వచ్చిందని రాహుల్ ప్రశ్నించారు.

జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన:రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

నారాయణపేట జిల్లా
ప్రతినిది ప్రజాజ్యోతి జూన్06:
జూన్ 9న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను కట్టుదిట్టంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి,తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ,వానాకాలం పంట సీజన్ విత్తనాలు, ఎరువుల లభ్యత, మిషన్ భగీరథ, త్రాగు నీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుంచి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ....అధికారులు ఎటువంటి చిన్న తప్పిదాలు జరుగకుండా, గతంలో నిర్వహించిన పరీక్షల అనుభవంతో జూన్ 9న ఉదయం 10-30 నుండి మధ్యాహ్నం 1-00 వరకు నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్షను ప్రశాంత వాతావరణంలో, సజావుగా జరిగేలా కట్టుదిట్టంగా ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు.ప్రశ్నా పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూములను సన్నద్ధం చేయాలని, రేపు జిల్లాలకు ముఖ్యమైన సామాగ్రి, ప్రశ్నా పత్రాలు చేరుకుంటాయని, వాటిని భద్రపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్ష కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రం సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను పూర్తి స్థాయిలో మూసివేయాలని సీఎస్ సూచించారు.స్ట్రాంగ్ రూం నుండి పరీక్షా కేంద్రానికి ప్రశ్నా పత్రాలు, తిరిగి పరీక్షా కేంద్రం నుండి జవాబు పత్రాలు రిసెప్షన్ సెంటర్ కు తరలించడంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, స్ట్రాంగ్ రూమ్ నుంచి పోలీస్ బందోబస్తుతో తీసుకొని వెళ్ళి పరీక్షా కేంద్రాల్లోని లైజనింగ్ అధికారులకు అందజేయాలని, రిసెప్షన్ సెంటర్ లో టి.జి.ఎస్.పి.ఎస్.సి.అధికారులకు అందజేయాలనిఆదేశించారు.వానాకాలం పంట సీజన్ ప్రారంభమవు తుందని, రైతులకు

అవసరమైన అన్ని రకాల విత్తనాలు, ఎరువుల స్టాక్ మన రాష్ట్రంలో ప్రతి జిల్లాలో సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని,వాటి పంపిణీ లో ఎక్కడా ఇబ్బందులు రాకుండా పట్టిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. రాబోయే 20 నుంచి 25 రోజుల వ్యవధిలో చాలా వరకు రైతులు విత్తనాలను కొనుగోలు చేస్తారని,ఈ సమయంలో క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ నకీలీ విత్తనాలను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ నకీలి విత్తనాలు ఎక్కడా విక్రయించకుండా చూడాలని, నకిలి విత్తనాలు విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.రైతులు ప్రభుత్వం గుర్తించిన లైసెన్స్ విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని,విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు తప్పనిసరిగా బిల్లు రశీదు తీసుకోవాలని,సీల్డ్ ప్యాకెట్లను మాత్రమే రైతులు కొనుగోలు చేయాలని విస్తృతంగా ప్రచారం చేయాలని సీఎస్ సూచించారు.

రైతులకు అవసరమైన విత్తనాలపై రిజిస్టర్ నిర్వహించాలని అన్నారు.వానా కాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమయ్యే పచ్చి రొట్టె విత్తనాలు సైతం అందుబాటులో ఉంచాలని,వరి సన్న రకాల విత్తనాల స్టాక్ లు ఉంచాలని తెలిపారు. పత్తి విత్తనాలను రైతులకు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని,రైతులకు అవసరమైన రకాల విత్తనాలు అందుబాటులో లేని పక్షంలో త్వరితగతిన సదరు విత్తనాల స్టాక్ మార్కెట్ లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,మంచి విత్తనాలు రైతులు వినియోగించాలని అన్నారు.

జిల్లాలో ముందుగా ఎక్కడ వ్యవసాయం ప్రారంభమవుతుందో,ఎక్కడ నాట్లు వేస్తారో ఆ ప్రాంతాలలో ఎరువులు, విత్తనాలు అవసరమైన మేర అందుబాటులో ఉంచాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు.నకిలీ విత్తనాల గురించి సమాచారం అందితే వెంటనే మీడియా ద్వారా రైతులను అప్రమత్తం చేయాలని,నకిలీ విత్తనాలను విక్రయిస్తున్న వారిపై పి.డి. యాక్ట్ క్రింద కేసులను నమోదు చేయాలని, సదరు సమాచారాన్ని సైతం మీడియాకు ఎప్పటికప్పుడు అందించాలని సీఎస్ సూచించారు.వానాకాలం సాగులో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు నిపుణుల ద్వారా అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికల వద్ద ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సిస్టం పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సి.ఎస్ అధికారులకు సూచించారు.వేసవికాలంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా త్రాగునీటిని విజయవంతంగా సరఫరా చేయడంలో అధికారులు సఫలీకృతు లయ్యారని, ఇదే స్ఫూర్తితో రాబోయే 20 రోజులలో సైతం అప్రమత్తంగా ఉంటూ ప్రతి ఇంటికి త్రాగునీరు సరఫరా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

త్రాగునీటి సరఫరాను జిల్లా స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని,ప్రతి ఇంటికి సరిపడా త్రాగునీరు సకాలంలో సరఫరా అయ్యేందుకు అవసరమైన చర్యలు కట్టుదిట్టంగా తీసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై సర్వే నిర్వహించి నివేదికను సమర్పించాలని సిఎస్ సూచించారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటినీ సందర్శించి మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా స్థితి గతులను పరిశీలించి నివేదిక సమర్పించాలని సీఎస్ పేర్కొన్నారు.సింగల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, దీనిని క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని,సింగల్ యూజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయక బట్ట సంచుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సిఎస్ పేర్కొన్నారు.పాఠశాలలు పునః ప్రారంభానికి ముందే ప్రతి విద్యార్థికి రెండు జతల స్కూలు యూనిఫామ్ కుట్టించి అందజేయాలని సీఎస్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాజేశ్వరి, మిషన్ భగీరథ ఈ ఈ రంగారావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967